THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
OFFICIAL REPORT

First day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 16th August, 1969

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

SUB-LEASE TO S. E. RAILWAY LABOUR CONTRACT SOCIETY

1—

* 1027 (2428-Q) : Srrvasri N. Ramulu, S Jagannadham (Narasannapeta) and Dhanenkula Narasimham (Udayagiri) :-Will the hon. Chief Minister be pleased to state:

(a) whether it is a fact that unloading of coal has been sub-leased to an individual Sri Kanithi Latchumayya for one year i. e. October 1967 to October, 1968 by the South Eastern Railway Labour Contract Society, Palasa Railway Station ;

(b) if so, the reasons for such leasing out contrary to the interest of the labourers; and

(c) is there any printed pamphlet circulated and sent to the concerned authorities all ging misuse of powers by the management of the Society for their selfish ends; and

(d) if so, the action taken thereon ?

The Minister for Finance deputised the Chief Minister and answerd the question (Sri K. Vijayabhaskara Reddy):—(a) Yes, Sir,

(b) A statement is placed on the Table of the House.

(c) Yes, Sir.

(d) After a thorough examination of the allegations mentioned in the phamplet, it is found that all allegations made therein except the issue mentioned in clause (a) above are baseless. The enquiry also revealed that some of the members who have left the Society for their own reasons in 1964-65 are responsible for the issue and distribution of the phamplet.

(ఎ) అవునండి.

(బి) దానికి సంబంధించిన ఎస్టిమేట్లు ప్రభుత్వము పరిశీలిస్తున్నది.

(సి) అవునండి.

(డి) ఆ ఫ్యాంప్లెట్లోని విషయములన్నీ ఎంక్వయిరీ చేసిన తరువాత అందులో క్లాజు 'ఏ'లో వున్న ఒక ఫాక్ట్ తప్ప మిగిలినవన్నీ వాస్తవము కాదని తేలింది. ఈ ఫ్యాంప్లెట్ 64-65 లో సొసైటీనుంచి తొలగించబడినవారే పెట్టినట్లు ఎంక్వైరీలో తేలింది.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide Answer to Clause (b) of Legislative Assembly Question No 2423 (Starred) [* 1]

Prior to 1967-68, the society executed the coal unloading contract on its own account and the society had to pay heavy charges under demurages and penalties, because as per the agreement entered into with the Railway authorities in terms of "Time and work", the society was obliged to unload within five hours, a placement of 17 wagons at 2 or 3 points in the Station yard. The Society was required to clear not less than two such placements in a day. Palasa, being a Cashewnut industrial area, with about 20 factories, the society could not command additional labour other than the societies' labour at short notice. Consequently there were delays both under unloading of wagons and coaling of engines, resulting in heavy demurages and penalties. Subsequently owing to dieselisation, the wagons were not received throughout a month and work load decreased, which resulted in want of full work to the labour batches entrusted with unloading. It is said that on an average, at times, there were no placements even for 3 to 10 days. So much so, the society could not maintain permanent labour paying them for the whole month, though the income was comparatively less, for the days the unloading work was actually done. The society was always facing a problem in obtaining the required labour either from within or from outside at short notice. Since it was not a paying proposition, for the trouble and expense incurred, the society authorities considered it desirable to entrust the work on sub-contract, as an experimental measure, to one of the Directors with an understanding that the contractors shall employ, as far as possible, the labour members of the society and take outside labour only when th situation demanded. It was also stipulated that the sub-contractor should receive 80% of the amount paid by the Railway authorities for the unloading work, the balance of 20% being retained by the society.

Accordingly the sub-contract was given to one of the Directors of the society, Sri K. Laksmayya for one year commencing from 1-10-1967. During that year, the society received an amount of Rs. 16,806.57 P. out of which it paid to the sub contractor only Rs. 13,301.09, which resulted in a net profit of Rs. 3,505.48 P. to the Society, due to this sub-contract.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం): — ఇప్పుడు అక్కడ కంట్రాక్టు తీసుకొన్నవాడు లేబర్ తక్కువ అంటున్నాడు. ఎందుకంటే, అక్కడ లేబర్‌ను టెంపరరీగా తీసుకోవడంవలన. అక్కడ లేబర్‌కు పూర్తి పనిలేదు. బయటనుంచి

షార్ట్ నోటీసుతో రామంటున్నారు; అని. సరే, బాగానే ఉన్నది. It was also stipulated that the sub contractor should receive 80% of the amount paid by the railway authorities for the unloading work, the balance of 20% being retained by the society అన్నారు. వర్కర్స్ లేనప్పుడు, ఎమర్జెంట్‌గా, ఈ 20 పర్సెంటు క్రింద తీసుకువచ్చి అన్‌లోడ్ చేయవచ్చు కదా.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—అధ్యక్షా, ఆ లెక్కలు ఆ స్టేట్‌మెంట్‌లో కూడా ఇచ్చాము. ఆ సొసైటీకి దీనివల్ల వచ్చింది 8500. ఇది ఒక పెక్యూలియర్ పరిస్థితి. నోట్‌లో ఉన్న విషయమే అది. కంటిన్యూయస్‌గా లేబర్‌ను మనము పెట్టుకొనడానికి వీలులేదు. రైల్వే వాగన్ వచ్చినప్పుడు, లేబర్ ఎక్కువ వస్తుంది. అందువల్ల, ఆ మధ్యలో పెట్టుకొనడానికి, ఆ ఏరియా క్యాష్యూనట్ ఏరియా గనుక బిజీగా ఉంటుంది లేబర్ సరిగా దొరకదు ఆ 2, 3 సంవత్సరాలు ఆ సొసైటీవారే చేస్తే చాలా నష్టము వచ్చినందువల్ల ఇది చేశామని చెప్పారు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇప్పుడు 20 పర్సెంటు ఇక్కడ పెట్టుకొంటున్నారు. సొసైటీ క్రింద కాంట్రాక్టరు ఏమో షార్ట్ నోటీసుతో తీసుకురాలేమని అంటున్నారు. అట్లాంటప్పుడు, ఈ 20 పర్సెంటు కింద మీరు వారిని తీసుకువచ్చి అన్‌లోడ్ చేయవచ్చు కదండి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : — సొసైటీకి సంబంధించినంతవరకు, సొసైటీలో అందర్నీ ప్రిఫరెన్సు ఇవ్వాలని కండిషన్ ఉన్నది. వారందరు చేస్తున్నారు. సొసైటీవారే చేయడానికి పెద్ద పెట్టుబడి లేదు. ఎప్పుడు కావలెనో అప్పుడు, రైల్వే వాగన్ వచ్చినప్పుడు అప్పుడు తెచ్చుకోవడం. ఈ విధంగా సీజనల్ కండిషన్స్‌తో చాలా నష్టము వచ్చింది కాబట్టి ఈ విధంగా చేశారు; అందరు సొసైటీ మెంబర్సు వర్కర్సు కాబట్టి.

AMERICAN PEACE CORPS

2—

* 94 (1056) Q. Sri C. V. K. Rao (Kakinada) :—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the Government have evaluated the work of American Peace Crops stationed in Andhra Pradesh ;

(b) if so, whether a copy of the report of the same be placed on the Table of the House; and

(c) whether the Government have considered the continuance or otherwise of the American Peace Crops in our State?

The Deputy Chief Minister (Sri J. V. Narasinga Rao) :—(a) & (b) Yes, Sir. There has been no formal evaluation report. An evaluation of the work of the American Peace Crocs Volunteers as well as of the volunteers from other countries working in this State has been undertaken based on the confidential reports on these volunteers, obtained from time to time from their Indian supervisors. The evaluation has shown that in the case of some programmes, particularly the Science Teachers' workshop programme, their services had been useful. while in the case of some other programmes such as Applied nutrition Programme, their contribution has not been significant.

(c) The question of the continuance of the American Peace Crops as well as the other Foreign Volunteer programmes has been considered. A limited number of volunteers are being continued depending upon their suitability for specific programmes and their technical qualifications.

శ్రీ సి. వి. కె. రావు — అమెరికన్ పీస్ కోర్ కంటిన్యూ చేయాలా లేదా అనే విషయంపైన ప్రభుత్వము అది ఆలోచిస్తాము. వారిని ఇక్కడనుంచి పంపించాలి అని ఉద్దేశంతో ఉన్నదని చెప్పుతున్నారు. అసలు పీస్ అనే మాటకు అర్థం శాంతిస్థాపన అనుకొంటాను. బహుశా వారి హెడ్ క్వార్టర్సు కూడా హైదరాబాద్‌లో ఉన్నది. కనుక వీరు శాంతిస్థాపన గురించి, ప్రస్తుతమైన తెలంగాణా ఆందోళనకారులకు నేర్పుతున్నారో లేదో ఎంక్వయిరీ చేశారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ జె. వి. నరసింగరావు :— ఒకప్పుడు 202 నుంచి 40 వరకు తగ్గించాం. దాని తరువాత, సెప్టెంబరు ఆఖరులో ఇంకొక 15 మంది వెళ్ళిపోతున్నారు. ఇంకొక 24 మంది ఉంటారు. వారు చేయవలసిన కార్యక్రమము ఏదో అది చేస్తున్నారు; అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రాం, స్కూల్ టీచింగ్, విలేజ్ డెవలప్‌మెంటు వారు ఏదో రాజకీయాలలో పాల్గొనడానికి రాలేదు.

శ్రీ డి. వెంకటేశం (కొప్పం) :— వారి సంఖ్య 40 వరకు తగ్గించామని అన్నారు. ఈ పరిస్థితులలో వారిని తగ్గించవలసిన అవసరం ఏమి వచ్చింది? వాళ్లు చక్కగా పని చేయడంలేదని తగ్గించారా లేకపోతే అవసరం లేదని తగ్గించారా?

శ్రీ జె. వి. నరసింగరావు :— అది ఎక్కువ అవసరంగా అనుపించలేదు. వారు చేసే కొన్ని కార్యక్రమాలు ఇక్కడ చేసేవారు ఉన్నారు కనుక అంత అవసరం కూడా కనుపించలేదు.

Sri A. Madhava Rao :—Is the Government aware that it is a branch of CIA and is indulging in proletination activities?

Sri J. V. Narasinga Rao :—There is no such information.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— అధ్యక్షా, ఈ మధ్య మన స్టేట్ గవర్నమెంట్ ఆఫీషియల్ అమెరికాకు పోతే, వారు ఒక ప్రశ్న వేశారట — చెన్నారెడ్డి గారి అబ్బాయికి నెల్లూరులో ట్రబుల్ అయిందట. ఇది వాస్తవమేనా. తెలంగాణా ఆంధ్ర తగాదాలు ఎందుకు వచ్చాయి. వారిద్దరి మధ్య స్నేహము ఎందుకు లేదని. ఇంత మైన్యూట్ డిటెయిల్స్ వారికి తెలిసినాయంటె ఇది పీస్ కోర్ వాళ్లు తెలియజేసిందా. మరి ఏవిధంగా తెలిసిందో దాన్నిగురించి రాష్ట్ర ప్రభుత్వము ఎన్‌క్వయిరీ చేయించడం మంచిది. ముందు జాగ్రత్త కోసం మనము ఇప్పటినుంచి అయినా వారిని కొంచెము వాచ్ చేయడం మంచిది

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఈ అమెరికన్ పీస్ కోర్‌లోనే సి.ఐ.ఏ. పని చేస్తుందనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అసలు వీళ్ళ ఎవాల్యుయేషన్‌లో కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సు ఉన్నాయి. వాటి ద్వారా వాళ్ళు మన దేశ

స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి వాటి మనుగడకు పనిచేస్తున్నట్లు రిపోర్ట్సు లేవా? ఆవిధంగా లేకపోయినట్లయితే ప్రభుత్వము దాన్నిగురించి ఏమైనా శాధ్యతగా చెప్పగలుగుతుందా?

శ్రీ జె. వి. నరసింగరావు :— ప్రత్యేకప్రశ్న వేసినట్లైతే చెప్పగలుగుతాను. As far as my information goes, there is nothing on record to show that they have got some link with them.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—ఇది సి. ఐ. ఎ ఏజన్సీనని ఇతర రాష్ట్రాలలో వచ్చింది. వాళ్ళు ఉండకూడదని ఇతర రాష్ట్రాలలో వారు నిర్ధారణ చేశారు. ఎవేల్యుయేషన్ అంటే ఇంకేమిటి మనము చేసేది.

శ్రీ జె. వి. నరసింగరావు :—ఎవేల్యుయేషన్ అంటే వారు ఏ పనిగురించి వచ్చారు, ఆ పని చక్కగా వారు చేయగలుగుతున్నారా. అది ఎంతవరకు లాభదాయకమైంది, అనేదే తప్ప రాజకీయాలలో కాదు. దాన్నిగురించి వేరే ప్రత్యేకంగా కంప్లైయింట్ వస్తే దాన్ని గురించి చూచే అవకాశం ఉన్నది.

శ్రీ ఎ. మాధవరావు :—ఈ కంప్లైయింట్స్ ఈ శాసనసభలోనే వచ్చినాయి. కొంతమంది రెయిజ్ చేశారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :—ఈ విషయం గురించి వెనుక. వీళ్ళ పని అంత శ్రేయస్కరంగా కనిపించడం లేదని, వీళ్ళను పంపించడానికి ప్రయత్నం చేస్తున్నామని వెనుక ఒకసారి ముఖ్యమంత్రిగారు చెప్పారు అటువంటప్పుడు తిరిగి కన్సిడర్ చేస్తాము, కన్సిడర్ చేస్తాము అనేదాంట్లోనే పోతూ వుంటే, ఇంకా ఎన్నాళ్ళు ఈ విధంగా కన్సిడర్ చేస్తారు?

శ్రీ జె. వి. నరసింగరావు :— నేను మనవిచేస్తున్నాను. కన్సిడర్ చేస్తున్నామనే ప్రశ్నకాదు 202 నుంచి చాలా తగ్గిపోయినారు, ఇంకా 24 మంది మాత్రం మిగిలిపోతారు సెప్టెంబరువరకు. వాళ్లు కాస్త ఇంటర్‌నేషనల్ అండర్‌స్టాండింగ్ కోరకు వచ్చారు. మనకేమీ ఖర్చులేకుండా చూస్తున్నాము. ఏదైనా ఇంటర్‌నేషనల్ మిస్అండర్‌స్టాండింగ్ చూచుకోవాలి అనే ఉద్దేశంతో తప్ప కేవలం వాళ్ళు చేసే కార్యక్రమాలు చూస్తే, ఆ కార్యక్రమాల తెలిసినవారు ఇక్కడే వున్నారు. వాటిని మనము సఫలీకృతంగా చేసుకోగలుగుతాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—ఏదో ఇంటర్‌నేషనల్ అండర్‌స్టాండింగ్ అంటున్నారు. ఈ అండర్‌స్టాండింగ్‌లో ఈ పీస్ కార్ వారిని మనము ఇక్కడ ఉంచుకోవాలా వద్దా అనే విషయంలో, ఇదివరకు, ఎవాల్యుయేషన్ క్రింద మీకు వచ్చినందువలన ప్రయోజనం ఏమిటి, దేశానికి లాభమా, నష్టమా అనేదికూడా ఎవేల్యుయేషన్‌లో భాగము. వారు ఏమి చేశారు? ఇందాకా డా. మూర్తిగారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పారు వారిని పిలిపించదలచుకోలేదని. మీరు వారిని పిలిపించదలచుకోనప్పుడు మీనెత్తిమీద పడిన జాబితా ఈ 80 మంది, లేకపోతె మీరు మళ్లీ కోరితే వచ్చారా? అందువల్ల వారిని ఆపిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—వారు మొదటినుంచి ఉన్నారండి. సెప్టెంబరులో వెళ్ళిపోతున్నారు కొందరు. తరువాత ఇంకా వెళ్ళిపోతూ ఉంటారు. కొత్తవారు వచ్చే ప్రశ్న కాదు. నేను ఇదివరకే మనవిచేశాను. ఇదివరకు కొన్ని రంగాలలో వారు సైన్సు టీచర్స్‌గాను, వర్క్‌షాప్స్ ప్రోగ్రామ్సులోను వారు కాస్తా సక్సెస్‌ఫుల్‌గా నడిపారు.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—వెళ్ళిపోయినవారిలో ఏ ఏ డిపార్టుమెంటులో ఏమేమి వర్క్ చేశారు? వారు పోవటానికి కారణాలు ఏమిటి? వారి దేశంనుంచి వారిని పిలిపించుకొన్నారా? లేక ఇక్కడ ఉన్నవారు పని చేస్తే వారు అవసరం లేదని వెళ్ళిపోయారా? లేక కేంద్ర ప్రభుత్వంగాని, మన ప్రభుత్వంగాని, అనుమానాలవల్ల, సరిగా ధృవపరచలేని కారణాలలో పంపారా?

శ్రీ జె. వి. నరసింగరావు :— వారి కాలపరిమితి అయినతరువాత వెళ్ళిపోయినట్లున్నది. వివరాలు కావలిస్తే ప్రత్యేక ప్రశ్న వేస్తే తెప్పించి చెబుతాను.

శ్రీ కె రాజమల్లు (చిన్నూరు) :— International understanding అన్నారు. "International" in what respect? We want to know what you mean by "International understanding."

Mr. Speaker :—What is the nature of that "International understanding," he wants to know.

శ్రీ జె వి. నరసింగరావు : — International understanding అంటే ఒకరిని ఒకరు తెలుసుకొని వారి సంస్కృతి, మన సంస్కృతి....

మిస్టర్ స్పీకర్ :—దాని స్వభావం ఏమిటని అడుగుతున్నారు—

Sri K. Rajamallu :—What is that international understanding. What do you mean by that expression? Is it in order to take some economic help or in order to understand each other or in order to take any political help? What do you mean by it?

శ్రీ జె. వి. నరసింగరావు :—Voluntary గా వచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో సేవ చేయాలని యిక్కడకు వచ్చారు. ఒక్క మన రాష్ట్రంలోనే కాదు, ఇతర రాష్ట్రాలలోకూడ ఎంతోమంది ఉన్నారు. మనరాష్ట్రంలో తక్కువ —మైసూరులో 68, తమిళనాడులో 60, మనవద్ద 39—అందులో 15 మంది పోతున్నారు, 24 మంది ఉంటారు. చీఫ్ మినిస్టరు గారు కూడ స్టేట్‌మెంట్ చేశారు. దాని ప్రకారం వారిసంఖ్య తగ్గుముఖం పట్టింది. వారందరినీ యీ దినమే వెళ్ళిపొండని పంపిస్తే బాగుండదేమోననే ఉద్దేశం తప్ప వేరేలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—వీరికి రాజకీయంతో సంబంధం లేదన్నారు. ఈ సంస్థలో ఎవరైనా అమెరికాకు రిపోర్టులు పంపిస్తున్నారా? అవి ప్రభుత్వం సెన్సార్ చేస్తున్నదా? చేస్తే బయటపడ్డ విషయాలు ఏమైనా ఉన్నవా?

శ్రీ జె. వి నరసింగరావు : —ఆ వివరాలు లేవు. ప్రత్యేక ప్రశ్న వేస్తే తెప్పించి చెబుతాను.

శ్రీ [illegible] :—ఈ పీస్ కోర్ యొక్క confidential reports ప్రాంతీయ [illegible] అన్నారు. అసలు ప్రభుత్వానికి ఏ విధమైన కంట్రోలయినా ఉన్నదా? ప్రభుత్వానికి ఆ Confidential reports copies అలాగే ఉన్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—సూపర్ వైజ్ చేసే ఇక్కడ అధికారులు పంపుతారు. ప్రభుత్వానికి తప్పకుండా అన్ని విషయాలు తెలుస్తాయి.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—మన దేశంలోని P. L. 480 ఫండ్సులో నుంచి వీరికి జీతాలు ఇస్తున్న మాట వాస్తవమా, కాదా? Verify చేసి చెబుతారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—వారి food పీస్ కోర్ వారే భరిస్తారు ఎక్కడనుంచి తెచ్చినా అది వారి డబ్బే. మనం చేయవలసినది వారికి simple housing, hard furnishing, quality bicycle తప్ప ఏమీ లేదు.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :—ఇలా మన దేశంలో ఇతర దేశస్థులు ఎంతమంది పని చేస్తున్నారు? వారిని గురించి ఫిగర్సు మీ వద్ద ఉన్నదా? అమెరికన్ పీస్ కోర్ కాకుండా యితర దేశస్థులకు పర్మిషన్ యిచ్చే అవకాశం ఉన్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇతరులున్నారు. British Volunteers 6, German Volunteers 10, Danish Volunteers 6—మొత్తం 22 మంది.

శ్రీ పి. వెంకట సుబ్బయ్య (మార్కాపురం పేట) :—P. L. 480 క్రింద ఉన్న డబ్బులో ఇక్కడకు వచ్చే పీస్ కోర్ కు ఖర్చు పెట్టుతున్నారు. అందువల్ల మనకు ఇక్కడ ఉండే రాజకీయ, ఆర్థికపరిస్థితులు తారుమారు చేయడానికి వారు ఇక్కడ ఉన్నారనేది మాకు తెలిసినటువంటిది; ముఖ్యమంత్రిగారు దాని విషయం దర్యాప్తు చేసి తెలియజేస్తామన్నారు. మంత్రులు మారుతున్నారు గాని మాకు ఆ సమాచారం రాలేదు. Political, economic ప్రభావం P. L. 480 వల్ల ఈ దేశములో పడుతోందని, యీ దేశాన్ని అమెరికా వైపుకు తీసుకుపోవడానికి వారు ప్రయత్నం చేస్తున్నారని—దాని విషయం అడిగితే మంత్రి గారు evaluation చేసి చెబుతామన్నారు. కాని సమాధానం రాలేదు.

శ్రీ జె వి. నరసింగరావు :—నేను తప్పకుండ సమాధానం తెప్పించి పెడతాను.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :—వాలంటరీగా వచ్చి పీస్ కోర్ సేవ చేయడానికి, మన గవర్నమెంటు అమెరికాకు పర్మిషన్ యిచ్చింది అంటున్నారు. ఈ విధంగా వాలంటరీగా మన దేశం నుంచి యితర దేశాలకు పోయారా? పోకపోతే యికముందు పంపడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఎవరైనా ముందుకువస్తే ప్రభుత్వం దానిని గురించి ఆలోచిస్తుంది.

శ్రీ వి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—పీస్ కోర్ చేసే కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలని Poultry Development అటువంటి వని

చెబుతున్నారు. కాబట్టి ఈ పరస్పర విరుద్ధమైన పరిస్థితిని ప్రభుత్వం గమనించిందా? పేరు ఒక విధంగా పెట్టారు, చేసే కార్యక్రమం ఒకటి వీటి కార్యక్రమాలకు తగినట్లు పేరు మార్చడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించటం లేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :— అన్ని శక్తులకు పుట్టినిల్లు ఆర్థికశక్తి. అందు కొరకు ఆర్థికంగా బాగుపడాలని ప్రయత్నం చేసినప్పుడు దానిలో నిజమైన శాంతికి పునాదులు వేసినట్లు అవుతుంది. కనుక యీ కార్యక్రమం వారు చేత తీసు కొన్నారు.

శ్రీ యమ్. వెంకటనారాయణ (ఏలూరు) : — వారికి మనకు ఉన్న అగ్రి మెంటు ఎన్ని సంవత్సరాలకు? ఆ వివరాలు ఏమిటి? మనం ఎక్కడికైనా యితర దేశాలకు పోతే ఎంత డబ్బు తీసుకు వెళ్ళుతున్నామో అది చెప్పాలి. అదే విధంగా వారు తీసుకువచ్చే డబ్బుకు జమాఖర్చు ఉన్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—వాలంటరీగా వారు కొన్ని రంగాలలో పని చేయడానికి వచ్చారు. మనం కొన్ని సౌకర్యాలు వారికి కలుగ జేస్తున్నాం.

శ్రీ యమ్. వెంకటనారాయణ :—వారి డబ్బు వివరాలు?

శ్రీ జె. వి. నరసింగరావు :— మనం డబ్బు వారికి యివ్వడం లేదు.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— వారు [illegible]గా మనదేశం డెవ లప్ మెంట్ కొరకు పనిచేస్తున్నారు. ఎన్ని సంవత్సరాలుగా వారు ఎక్కడెక్కడ డెవలప్ మెంట్ చేశారు. దానివల్ల మన దేశం ఎంత అభివృద్ధి చెందింది?

శ్రీ జె. వి. నరసింగరావు :— ప్రత్యేకంగా ఏ రంగాలలో చేశారనేది అడి గితే ఆ వివరాలు సేకరించి చెబుతాను.

Sri K. Rajamallu :– What is the nature of that co-operation given to the Peace Corps.

శ్రీ జె. వి. నరసింగరావు :—వారు ఏ రంగంలో పని చేస్తారో ఆ శాఖకు వప్పగించి స్కూల్సులో అక్కడ సౌకర్యాలు కలుగజేసి ఆ కార్యక్రమం చేస్తారు. Poultry farming అయితే Blocks కు యితర ప్రదేశాలకు పంపి తగిన సహా యం చేస్తున్నారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ పీస్ కోర్ — C.I.A. [illegible] అని యీ House లో వచ్చింది. దాని మీద ముఖ్యమంత్రి గారు వారిని పంపి చేస్తా మన్నారు. ఇప్పుడు వారి సంఖ్య 14 కు దించారు. పీస్ కోర్ కు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్సుతో సంబంధం ఉన్నది. C.I.Ds. ను వేసి activities ను కను క్కొనడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—అటువంటి అనుమానాస్పదమైన పరిస్థితు లుంటే ఆలోచించడానికి అవకాశం ఉంటుంది.

Assignment of Land to Mukharram Jah

3—

* 1001 (1527-Z) Q:-Sri Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether any land was assigned in S.No 403 in Shaikpeta. Banjara Hills to Mukharram Jah and the extent of the same and what is actually encroached, if any; and

(b) what was the action taken for the unauthorised encroachment?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—(a) No land was assigned as such to Prince Mukharram Jah. But Government have recognised the claim of the Prince to n extent of 300 acres as against 406 acres and 14 gts. which is his possesssion.

(b) The Prince has subsequently put forth his claim for the remaining 106 acres and 14 gts. and he was informed that he can make out a case before the Board of Revenue representing his claim.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈస్థలం వారి properties మొట్ట మొదట నైజాం యిచ్చినప్పుడు సర్ఫేఖాస్‌లో అది ఉందని యిచ్చారా? లేదని యిచ్చారా? అది యివ్వలేదు. అక్కడ 300 ఎకరాలస్థలంఉంటే. అదితమకు సంబధంలేకపోయినా recognise చేశామంటారేమిటి? అంతకు ముందు రువెన్యూబోర్డులో పెటిషన్స్ ఉన్నవి. పెద్దఆఫీసర్సు అంతా అ కాగితాలన్నీ తీసిపారేశారు మావద్ద ఏమైనా ఉన్నావా? దానిలో occupants ఉన్నారా? ఉంటే వారిని వెళ్ళగొట్ట. ఆయన ఆక్రమించారా? ఈస్థలం మీరు fixup చేశారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—దీనినిగురించి చాల పెద్ద బోగాట్టా జరిగింది. చక్కగామాచి-కలెక్టరు బోర్డుమెంబర్సు అందరూవిచారణచేసి వారిస్వాధీనంలో ఈ 400 ఎకరాల చిల్లర ఉన్నవని దానిలో 300 ఎకరాలు వారికి చెందుతుందని యివ్వబడింది.

శ్రీ కె. గోవిందరావు:—వారిస్వాధీనములో ఉన్నదికాబట్టి యిద్దామంటున్నారు. దానికి criterion basis ఏమిటి? ఏ Act ప్రకారం? ఈ assignment కు?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఇక్కడపూర్వం సాంప్రదాయంఉన్నది. నవాబు గారి ఫర్మానా ప్రకారం యివ్వడంజరిగింది, దానిని base చేసుకొని చాలకాలం నుంచి వారి అక్రమణక్రింద ఉన్నది. ఆక్రమణ అంటే దురాక్రమణకాదు— అది వారిస్వాధీనములో ఉన్నది. దానిని పరిశీలనచేసి 300 ఎకరాలమట్టుకు వారికి చెందుతుందని నిర్ణయం చేయడం జరిగింది.

శ్రీ పి. సుబ్బయ్య:—సర్ఫేకాస్ అంటే private property of Nizam. ఆ private property లో యిది భాగంగా ఉన్నదా? అనేది స్పష్టమైన వ్యవహారం. కాకపోతే యిదేమిటి—జెల్లంపల్లి పంచాయితీ? 800 ఎకరాలు

వారుతీసుకోనడం, 106 ఎకరాలు 14 గుంటలు వదిలివేయడం ఎలా arise అవుతుంది ? Right అనేది whole గా ఉంటుందిగాని right can never be divided. సగం ఇట్లా సగం అట్లా పంచేపద్ధతి ఉండదు. దానిని మీరు ఎలాఆలోచనచేశారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి: — అధ్యక్షా, గౌరవసభ్యులు అక్కడనుండి వచ్చిన సభ్యులకు పూర్తిగా అర్థంకావు. నాకుకూడ యింకా స్పష్టంగా అర్థంకాలేదు. ఇది ఫర్మానా పేరుతో యివ్వడంజరిగింది. ఆఫర్మానా ప్రకారం ఈ 406 ఎకరాలు నాదేఅంటే. అప్పుడు గ్రీన్‌గారిని. అక్కడున్న నవాబును అందరినీ పెట్టి చూడటం జరిగింది. వారంతా విచారణచేసి 300 ఎకరాలుమాత్రము వారికి యిచ్చేదానికి న్యాయంఉన్నదని నిర్ణయంచేశారు.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి): — అధ్యక్షా, వారివారసులను కోఉన్నదని, వారికి ఇచ్చామని అంటున్నారు. వారు అక్కడ ఉన్నారా? వ్యవసాయం? పైరులు వేశారా ? ఏమిపైరులు వేశారు ? ఆభూమి ఎవరి స్వాధీనంలో ఉన్నదా ? బీడుక్రింద ఉన్నదా ? ఆవివరాలు చెబుతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి. — దాని వివరము ప్రభుత్వమునకు రాకమునుపే వారు చెరువు కట్టటం జరిగింది. వారు పేటెస్ కట్టాలని ఉద్దేశ్యము. చనిపోయిన నవాబుగారు పెద్ద నవాబుగాను కొడుకుకు ఇవ్వటము జరిగింది. దానిని తన మనుమడు, ఇపుడుఉన్న నవాబుగారికి ఇవ్వటము జరిగింది.

శ్రీ బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి): — 300 ఎకరాలు కలెక్టరు కేటాయించినట్లు చెబుతున్నారు. అది ఏచట్టం ప్రకారం కేటాయించటం జరిగింది ? హైదరాబాదు ఏరియాలో సర్ఫఖాస్ లాండ్స్ విషయములో ప్రభుత్వము జాగీరు ఎబాలిషను యాక్టు చేశారు ఆ యాక్టు క్రింద అనులు జరుపుతున్నారు. దానిప్రకారము ప్రభుత్వము అనేకమంది వ్యక్తులను కేవళులు చేసి ప్రభుత్వము రిజర్వేషనులోకి తీసుకొంటున్నది. లేదా, వారసులకు పట్టేదార్లకు అప్పగిస్తున్నది. ఇపుడు ఇది ఏచట్టప్రకారము ఇవ్వబడింది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి: — ఇది ఫర్మానాక్రింద ఇవ్వటము జరిగింది. ఈ ఫర్మానా క్రమమా, అక్రమమా అన్న విషయములో బోర్డ్ మెంబర్స్, కలెక్టర్ అందరు విచారణచేసి ఇంతవరకు ఇవ్వటం క్రమమనిచెప్పి, ఆ 300 ఎకరాలు ఇవ్వటం జరిగింది. వారు ఆ 300 ఎకరాలే కాదు. మిగతా 106 ఎకరాల 14 గుంటలుకూడ మాదేఅంటే — దానికి సీక్లెయిమ్ ఏరకంగా స్థిరపరచు కొంటారో ఆరకంగా మీరు ప్రయత్నం చేయమని చెప్పటం జరిగింది.

శ్రీ బి. నరసింహారెడ్డి: — ఆ ఫర్మానా, ప్రభుత్వముయొక్క చట్టములో ఒక సెక్షనా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి: — పూర్వకాలము అది చట్టం అంతబలంగానే పనిచేసినట్లు ఉంది.

శ్రీ బి. నరసింహారెడ్డి :— ఈప్రభుత్వంకూడా దానిని అంగీకరించిందా ?

(జవాబులేదు)

ఒక గౌరవ సభ్యుడు :—ఒక ఎక్స్ మినిస్టరుగారు ఇట్లాగే ఆక్రమించుకొన్నారు. వారు ఏ ఫర్మానాక్రింద ఆక్రమించుకొన్నారో చెబుతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి: —అవేరు; వివరాలతో ప్రశ్నవేస్తే వివరాలు మనవిచేస్తాను

శ్రీ ఎ. మాధవరావు :—ఈసర్వేలో 8 వేల ఎకరాలు ఉంటే, 1961 లో దానిని సర్వే చేశారు, ఈరోజువరకు ఆసర్వేరిపోర్టు, దాని డిటెయిల్సు పబ్లిషు చేయలేదు. దానికి కారణం ఏమిటి ? ఆ సర్వే చేసేటపుడు ఈయనకు 300 ఎకరాలు ఇచ్చినట్లు దాంట్లో కనబడిందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇంకా వివరాలతో ప్రశ్నవేస్తే పూర్తి వివరాలతో నేను మనవిచేస్తాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఫర్మానా ప్రకారం. ఆ ఫర్మానాను పరిశీలించిన తరువాత, అధికారుల సిఫార్సులపై పట్టాఇచ్చామన్నారు, అఫర్మానా ఏదో టేబులుమీద పెట్టిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి : —ఆఫర్మానా టేబుల్ మీద పెట్టవచ్చునో లేదో నాకు తెలియదు. పెట్టగలిగిన వివరాలు టేబుల్ మీది పెట్టించేదానికి ప్రయత్నము చేస్తాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : – ఫర్మానాకూడ ఒక రూలు, యాక్టు క్రింద వ్యవహరించ బడింది. దానినేచర్ ఆవిధంగా జరిగింది కాబట్టి అది టేబుల్ మీద పెట్టటానికి ఏ విధమైన అభ్యంతరం ఉండదు. అది టేబుల్ మీద పెట్టవచ్చును.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఏ ఏ వివరాలు సభ్యులముందర పెట్టటానికి వీలుంటుంది అని విచారణచేసి, అవన్నీ పెట్టటానికి నాకు అభ్యంతరంలేదు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి : —ఇందులో వీలులేనటువంటివికూడ కొన్ని ఉన్నాయా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—మంచిది.

మిస్టర్ స్పీకర్ :— మంచిది అంటే- పెడతామనా? పెట్టము అనా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఈ డాక్యుమెంట్ నేచర్— కొన్ని తెలియకుండాచేసే పనులు చేసి డాక్యుమెంట్స్ కోర్టు ముందరపెట్టి లేనిపోని అవస్థలు వస్తున్నవి. అందువల్ల ఏది శాసనసభముందు పెట్టేదానికి వీలుంటుంది, ఏదిలేదు అన్నది—I am not an authority on these things. I will have the advice and then report to the House.

Mr. Speaker ,—Firman is a public document. I do not think it is any controversial document. There cannot be any serious objection to lay it on the Table.

శ్రీ ఎ మాధవరావు :—ఆ ఫర్మానాతోబాటు 1961 లో చేసిన సర్వే రిపోర్టుకూడ టేబుల్‌మీద పెట్టటానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— గవర్నమెంట్ అంతా తెచ్చి ఇక్కడ పెట్టమంటారా?

శ్రీ జి. వెంకటరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారుచెబుతూ దానికి బేసిస్ ఆఫ్ ది క్లెయిమ్ ఫర్మానా అని చెబుతున్నారు. 400 ఎకరాలలో 100 ఎకరాలు ఇచ్చిన తక్కిన క్లయిమ్ డిస్ఎలౌ చేశామన్నారు. డిస్ఎలౌ చేయబోయేముందు లీగల్‌గా అవి ఎగ్జామిన్ చేయించారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అందుకనే చాలా దీర్ఘంగా యోచన చేయటం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —మంత్రిగారు తమకు యీ విషయం తెలియదు అన్నారు. కోహిర్ దర్గా అనేదానికి ముందే ఫర్మానా ఇచ్చారు. దర్గా అంటే సమాధి మాదిరి. అక్కడ సమాధి పెట్టి ఉన్నారు, మీరు ఆ స్థలం కాజేశారు. ఇపుడు కలెక్టర్, రెవిన్యూబోర్డు మెంబర్సు సన్నిహిత చేశారని మంత్రిగారు అంటున్నారు. ఇపుడు వారి దగ్గర ఉద్యోగంలో ఉన్న వారు వీరిద్దరే. ఆ రోజు ఏ కలెక్టరు అయితే, ఏ రెవిన్యూబోర్డు మెంబరైతే యీ కాగితాలు ఇవ్వవచ్చునని చెప్పారో వారు ఇవాళ ముఖరంజాగారిదగ్గర పర్సనల్ అసిస్టెంట్‌గా, సెక్రటరీగా ఉన్నారు. వారుఇచ్చారు కనుక మేము ఒప్పుకొన్నాము అని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— దీనికి సంబంధించిన బోర్డు మెంబరు శ్రీ. పి ఎల్. గ్విన్ —Is he in Government service?

Sri Vavilala Gopalakrishnayya: -He is in the service of Mokaram Zah. ఆ ప్రాపర్టీలో కొందరు ఇండ్లువేసుకొనిఉంటే, వారిని వెళ్ళగొట్టారు. ముఖరంజా ఇంగ్లండ్‌లో చదువుకొన్నప్పుడు-ఆయన పేర ఆ ఫర్మానా ఇచ్చారు. వారు400 ఎకరాలు తమదే అంటే, 300 ఎకరాలుఇచ్చామంటున్నారు అసలు వారు 3000 ఎకరాలను ఆక్రమించుకొని ఉంటే చూడకుండా- అంతా అయిపోయింది అంటే ఎట్లా? మంత్రిగారికి తెలియకపోతే మమ్మల్ని పిలవండి, మేము కాగితాలు ఇస్తాము. మంత్రిగారికి తెలుసు అంటారా? వారిని డిటెయిల్స్ ఇవ్వమనండి. అసలు యీ నైజాంనుండి తీసుకొన్నప్పుడు అతనికిఉన్న పర్సనల్ ప్రాపర్టీ ఎడ్మినిస్ట్రేటివ్ ప్రాపర్టీఅంతా లిస్టు ఇచ్చారు. ఈ ప్రాపర్టీ పర్సనల్ ప్రాపర్టీఅని లిస్ట్‌లో ఇచ్చారా? ఆ లిస్ట్‌లో ఇవ్వకపోతే అది అతడి ప్రాపర్టీ ఎట్లా అవుతుంది?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—గౌ. సభ్యులకు అన్ని వివరాలు తెలుసు. యీ గ్విన్‌గారు యీ దేశంలో ఉన్నారా? వారు నైజాం సర్వీసులో ఉన్నారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మంత్రిగారు ఆ పేర్లు అడుగుతున్నట్లు ఉన్నారు. సర్వశ్రీ జహీర్ అహమ్మద్, ఎం. ఎ. బేగ్, అయుంఖాన్ ఈ ముగ్గురు ఉన్నప్పుడు వ్రాసి ఇచ్చింది.

Sri P. Thimma Reddy :—I mentioned particularly the name of J. P. L. Gwynn as the Board Member who had gone into the case. గ్విన్ యీ దేశంలో లేనట్లు స్నేహితులు చెబుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇపుడు నేను చెప్పిన పేర్లుగలవారు గవర్నమెంట్ సర్వీసులో ఉన్నప్పుడు, వీరు ఐ.ఏ.ఎస్ ఉద్యోగం చేసినపుడు యీ ఫర్మానా ఇవ్వబడింది, ఫర్మానా తీసుకొన్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— జి. పి. ఎల్. గ్విన్ అనే ఆయన ఇక్కడఉన్నాడా? లేడా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— గ్విన్ దాంట్లో ఉన్నారా అన్నారు. గ్విన్ రెవిన్యూబోర్డు మెంబరు. ఇపుడు నేను చదివినవారు రెవెన్యూబోర్డు మెంబర్సుగా ఉన్నప్పుడు యీ కాగితాలు జరిగాయి. గ్విన్‌గారు ఎక్కడ ఉన్నారో నాకు తెలుసు.

శ్రీ బి. రత్నసభాపతి — అధ్యక్షా, హైదరాబాద్ నవాబుకు ఉన్నటువంటి ప్రాపర్టీ అంతా ఇన్‌వెంటరీ చీఫ్ సెక్రటరిదగ్గర ఉంది. గవర్నమెంట్ దగ్గర సబ్మిట్ చేయబడింది. అందులో గవర్నమెంట్ ప్రాపర్టీ ఏది అన్నది అంతా ఉన్నది. ఆ ఇన్‌వెంటరీ అంతా టేబుల్‌మీద పెట్టగలుగుతారా?

Mr. Speaker : -This particular land is about 400 or 500 acres in extent. At the time of the merger the Rulers were asked to furnish a list of personal property. Was this item shown as one of the personal properties at the time when the Ruler furnished the list. Has this aspect of the question been examined? All the private properties of the rulers - they were asked to furnish a list. You please get that examined.

Sri P. Thimma Reddy :—I will try to submit a concise note for the use of the House.

Sri K. Govinda Rao :—When will you furnish that note ?

Sri P. Thimma Reddy :—Before we disperse.

Mr. Speaker :—The Minister says, he would place an exhaustive note on the Table of the House. I do not think the State Government will be having a list of the property. The must have it from the Central Government.

Sri B. Ratnasabhapathi :—It is there with the State Government. We know it. The list of properties furnished by the Nizam at the time when power was taken by the democratic set-up was submitted to the State Government.

Sri P. Thimma Reddy :—I do not know. If all these huge details should be placed before the House, it would be a very big task.

Mr. Speaker :—It is just possible that the Ruler while submitting the list of his personal property might have included a certain property which actually did not belong to him. They want to verify from the list whether actually all these properties belonged to him or whether the Ruler included also certain properties over which he had no claim.

Sri P. Thimma Reddy :—Pertaining to this particular property or this particulars issue, I will categorically place before the House whether this particular item is in the list which the hon. Member is is mentioning or not.

Mr. Speaker :— They are not concerned with the personal property in his possession now. They want to know whether this item is shown in the list of properties which he furnished to the Central Government at the time of merger in 1947 or 1948.

Sri. B. Ratnasabhapathi :—The list does not exceed more than 6 or 7 pages. Why should we talk about an ignorance ?

Sri P. Thimma Reddy :—I shall assure the House, I will get it enquired whether this particular item forms part of his personal property. I will place the details before the House.

Mr. Speaker :— The question is whether you are prepared to comply with his request ? He is requesting for a copy of the list of properties furnished by the late Nizam.

Sri P. Thimma Reddy :— That may be too much and does not pertain to this question. I can categorically place before the House whether this item forms part his personal property.

Dr. T. V. S Chalapathi Rao (Vijayawada-East) : In the first place, is it in order, Sir, for an hon. Minister to put a counter-question to the member, and, second, whether it is firman or not firman, ఉచితంగా యిచ్చారా, ఏమైన కొద్దిగా నజరానా తీసుకొని యిచ్చారా. ఈ మూడు వందల ఎకరాలు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తెలుసుకొని చెప్తాను.

శ్రీ కె. రాజమల్లు :— ముఖరంజాగారి పొజిషన్ లో ఉన్నటువంటి భూమి వారి ఫర్మానా ఆధారం చేసుకొని వారికి యివ్వడం జరిగింది. అదే మాదిరిగా దేశంలో ఎంతోమంది పేద ప్రజానీకంయొక్క కబ్జాలో రెండు ఎకరాలు, మూడు ఎకరాలు వాళ్ళ పొజిషన్ లో ఉన్నది. వారికి పట్టా యివ్వడానికి మంత్రి తిమ్మారెడ్డిగారు ఏదైనా ఫర్మానా జారీచేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఫర్మానా జారీచేయలేనుగాని పరిశీలన చేయిస్తాను.

శ్రీ పి. సుబ్బయ్య :— నిజాంవారి సర్ఫ కాస్ గురించి వివరాలు అవసరం. Time and again వారి ఆస్తిని గురించి అసెంబ్లీలో క్వశ్చన్స్ వస్తూ ఉంటాయి. మీరు ఒకసారి మాకు యిచ్చినట్లయితే దానిలో ఏమి ఉన్నాయి, ఏమి లేవు అని తెలుసుకోడానికి ప్రశ్నలు వేయడానికి వీలుగా ఉంటుంది. ప్రభుత్వానికికూడ యాక్షన్ తీసుకోవడానికి వీలుగా ఉంటుంది. ఫర్మానా అంటే నిజామ్ ఆర్డర్.

సర్ఫస్ అంటే ప్రైవేట్ ప్రాపర్టీ. సర్ఫస్ కాస్ క్రింద చూపించారా అంటే దానికి సమాధానం లేదు. సర్ఫస్ క్రింద చూపించినప్పుడు ధర్మానాకు విలువ లేదు. కాబట్టి ఏసి ఎకరాలు లేకుండా మంత్రిగారు చెపితే ఎలా?

RENIGUNTA GRAM PANCHAYAT

4 -

*967 (6538-C)Q. --Sarvasri Agarala Easwara Reddy (Thirupathi) & Y. Venkat Rao (Vemur) .—Will the hon· Minister for Panchayati Raj be pleased to state :

(a) whether any oral enquiry was conducted by the hon. Minister for Panchayat Raj on 30 3 1955 at Hyderabad regarding the mal administration by Sarpanch, Renigunta Gram Panchayat, Chittoor district ; and

(b) if so, the decision given bytthe hon. Minister ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy): —(a) Yes Sir;

(b) The Government set aside the proceedings of the Collector, Chittoor superseding the Renigunta Gram Panchayat.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—ఇంత ద్రవ్యం అపహరిస్తే 30-3-68 వ తేదీన జరిగిన ఎంక్వయిరీ తరువాత డెసిషన్ తీసుకోడానికి ఆరు నెలలుపట్టింది. జాప్యానికి కారణం ఏమిటి ? వారికి పర్మిషన్ యిచ్చి హైకోర్టుకు వెళ్ళేదానికి అయినా అవకాశం యిస్తే బాగుంటుంది. దానికైనా పర్మిషన్ ఇస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—రేణిగుంట పంచాయితీ సూపర్ సిషన్ గురించి సర్పంచి, బి డి ఓ.ను పిలిచినాము వ్యతిరేకంగా ఉన్న సభ్యులకు అపర్ట్యూనిటీ ఇచ్చి విన్నాము. ఇందులో డబ్బు ఎవ్వరూ తిన్నట్లులేదు. కొంత డబ్బు తీసుకొన్నారు. ఏడు వేల రూపాయలు సిమెంటు కొన్నారు. ఆ సిమెంటు ఉన్నది, ఫిజికల్ వెరిఫికేషన్‌లో కూడ కనిపించింది. ఇరెగ్యులారిటీస్ ఉన్నాయి. అవి పంచాయితీకి సంబంధంలేదు. సర్పంచికిగాని, ఇ. ఒకుగాని సంబంధం. అందుచేత వాళ్ళమీద యాక్షన్ తీసుకోమని వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

శ్రీ వై. వెంకటరావు :—కలెక్టరుగారు అంతా విచారించి సమగ్రంగా ఫాక్ట్‌మీద ఫైండింగ్ ఇచ్చారు. మిస్ అప్రోప్రియేషన్ ఉన్నది. కొంత డబ్బు అపహరించారని. కొంత ఇరెగ్యులారిటీస్ ఉన్నాయి, దానిని సెట్‌అసైడ్ చేయడానికి కారణాలు ఏమిటి ?

శ్రీ టి. రామస్వామి :—కలెక్టరుగారు మిస్‌అప్రోప్రియేషన్ ఉన్నదని చెప్పలేదు. మిస్‌అప్రోప్రియేషన్ లేదు. కాని ఇరెగ్యులారిటీస్ కమిట్ చేసినారు. ఎక్జిక్యూటివ్ అథారిటీ అని వారు వ్రాసినారు ఆ ఎక్జిక్యూటివ్ అథారిటీమీద యాక్షన్ తీసుకోమని చెప్పినాము.

NEW PRIMARY HEALTH CENTRES

5—

* 74 (7508)Q :—Sri P. O. Satyanarayana Raja (Yemmiganur): Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether there are proposals to open new Primary Health Centres in our State during the year 968 69 ;

(b) if so, the number of the Primary Health Centres likely to be opened ; and

(c) the places selected ?

Sri T Ramaswamy :— (a) The proposals have been deferred.

(b) and (c) Does not arise.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— మా కాన్‌స్టిట్యుయన్సీలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఓపెన్ చేస్తాము డబ్బు కట్టమన్నారు గ్రామపంచాయతీనుండి. వారు డబ్బు కట్టారు, లాండ్ ఇచ్చారు. కాని ఓపెన్ చేయలేదు. డబ్బు రిటర్న్ చేయాలి లేకపోతే ఓపెన్ చేయాలి. ఏదీ లేకపోతే ఎలా ?

శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడు హెల్త్ డిపార్టుమెంటువారు దీనికి కావలసిన 81 వేల రూపాయలు పర్ యానమ్ ఇవ్వాలి. వారు మా దగ్గర డబ్బు లేదు. ఇవ్వలేము అని చెప్పారు. అందుచేత ఎవరైనా మా డబ్బు రిఫండ్ చేయమని అడిగితే తప్పకుండా రిఫండ్ చేస్తాము.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) :—అసలు ఉన్న వాటిలోనే సక్రమంగా జరగడంలేదని ప్రజలలో తీవ్రంగా అలజడి ఉన్నది. సక్రమంగా గ్రాంట్స్ ఉండడంలేదు. గ్రాంట్స్ ఉంటేకూడ సమితులలో సక్రమంగా వినియోగం కావడంలేదు. అందుచేత ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అన్నీ ఇండియన్ మెడిసిన్ కంట్రోల్‌లో పెట్టడంగాని లేక డైరెక్టుగా మెడికల్ డిపార్టుమెంటు కంట్రోల్‌లో పెట్టి అడిషనల్ గ్రాంట్స్ యిచ్చే ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదా ?

శ్రీ టి. రామస్వామి :—ఎవరి ఆధ్వర్యంక్రింద పెట్టినా 75 లక్షల రూపాయలు ఎక్కువ ఖర్చు కావాలి. ఆ 75 లక్షల రూపాయలు ప్రభుత్వం దగ్గర లేవు. పంచాయితీసమితుల దగ్గర లేవు. వారు మేనేజ్ చేయలేకపోతే జిల్లాపరిషత్‌లకు యిస్తాము. అది కొంచెం పెద్ద బాడి కాబట్టి మేనేజ్ చేస్తారు.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—ఉన్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లోనే సంవత్సరాలతరబడి మందులు లేకుండా పోతున్నాయి. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో డాక్టర్లు, బి. డి. ఓ.ల డ్యుయల్ కంట్రోల్‌తో సగం పని జరగడం లేదు. అలా లేకుండా డైరక్టుగా యీ డాక్టర్స్ డి. ఎమ్. ఓ. కంట్రోల్‌లో పెట్టి దానికి టాప్ ప్రయారిటీ యిచ్చి ఎక్కువ ఫండ్స్ ఉన్నటువంటి వాటికి మెడిసిన్స్ యిచ్చే ఏర్పాటులు చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—ప్రభుత్వం ఒక్కొక్క పి.హెచ్.సి.కి 7 వేల రూపాయల మందులు కొని పంపించారు. అందుచేత మందులు లేక పోవడం అనే క్వశ్చన్ లేదు.

శ్రీ కె. గోవిందరావు :—డాక్టర్లకు ప్రైవేట్ ప్రాక్టీస్ నిషేధించడానికి ఇప్పుడు ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు అవసరమైన డబ్బు యివ్వలేకపోవడానికి ఏమైన సంబంధం ఉన్నదేమో మంత్రిగారు పరిశీలన చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—దానికి దీనికి సంబంధంలేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి (నర్సాపూర్) :—ఉన్నవాటికి అసలు మందులు లేవు అనేది సమస్యగా ఉన్నది. కలరావంటి జబ్బులు వచ్చినప్పుడుకూడ వాళ్లదగ్గర మందులు లేవని డబ్బులు లేవని ఇట్లా తిరుగుతూ ఉండగానే కొంతమంది చని పోవడం అనేది జరుగుతూయున్నది. అందుకొరకు ఎమర్జన్సీక్రింద వాళ్ళు కొంత ఖరీదుచేయడానికి అయినా ఫండ్స్ ప్రొవైడ్ చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— అందుచేత క్రొత్త హాస్పిటల్స్ పెట్టడంలేదు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—క్రొత్త హాస్పటల్స్ పెట్టడం ప్రస్తుతం డిఫర్ చేశాము అన్నారు. అది పునరాలోచిస్తారా ? 7 వేల రూపాయలు ప్రైమరీ హెల్త్ సెంటరుకు యిస్తాము అంటున్నారు అక్కడ స్టాక్ ఎప్పుడైనా 7 వేల రూపాయలు మందులు కొన్నట్లు ఎకౌంట్స్ చూశారా ? 7 వేల రూపాయలు సాధారణంగా చాలనటుకు సిటీస్‌లో దుకాణాలలో ఉండిపోతున్నాయి. బుక్ మీద అడ్జస్ట్‌మెంటు జరుగుతున్న సంగతి వారికి గుర్తు ఉన్నదా ?

శ్రీ టి. రామస్వామి :—మన ఆర్థిక పరిస్థితులు బాగుపడితే ఎక్కువ డబ్బులు యివ్వడానికి ప్రయత్నంచేస్తాము. ఒక్కొక్క ప్రైమరీ హెల్త్ సెంటరుకు 30 31 వేల రూపాయలు యిస్తున్నారు ప్లాన్ ఉన్నదా లేదా అనే పరిస్థితి చూసి. అంతకన్న ఎక్కువ యివ్వడానికి ప్రభుత్వానికి ఆర్థికస్థోమతు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. వెంగయ్య (మార్కాపూర్) :—మొత్తం 321 సమితులలో ప్రైమరీ హెల్త్ సెంటర్ లేని పంచాయతీ సమితులు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి. నంద్యాలలో ఒక పంచాయితీ సమితిలోనే ఆరు ప్రైమరీ హెల్త్ సెంటరులు ఉన్నాయి. కొన్ని సమితులలో ఒక్కటికూడ లేనేలేదు అంటున్నారు. అది ఏదయినా అడ్జస్ట్ చేస్తారా ? క్రొత్తవి ఓపెన్‌చేయకపోయినప్పటికి ప్రతి పంచాయితీసమితికి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉండేటట్లు అడ్జస్ట్ చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—సభ్యులు చెప్పినది నిజమే. ఒక్క నంద్యాలలోనే ఆరు యిటువంటివి వున్నాయి, అవి వేరువేరు స్కీమ్సుక్రింద వచ్చాయి. వాటినిగూర్చికూడా ఆలోచిస్తాం, లేని పంచాయతీ సమితులకు తరలించడానికి ఆలోచిస్తాం.

COLLEGE OF AUDIT OF ACCOUNTS OF GOVERNMENT'S PHYSICAL EDUCATION

6—

* 575 (6411) Q.—Sri V. Palavelli (Chodavaram): - Will the hon. Minister for Education be pleased to state:

(a) whether the accounts for the year 1967-68 of the Office of the Principal, Government College of Physical Education Hyderabad were audited , and

(b) if so, what are the irregularities pointed out by the audit party and the action taken thereon ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao): - (a) The accounts of the Government College of Physical Education Hyderabad, were audited upto July 1967.

(b) The major irregularities pointed out are:

(i) Shortage in cash book:

(ii) Collection of Fees from students and non-remittance into the Bank ;

(iii) Collection of unauthorised fees from students and non-production of vouchers for payments ;

(iv) Non maintenance of cash book for certain periods ;

(v) Unauthorised deduction from the scholarships and stipends amounts to be paid to the students; and

(vi) Irregularities committed in the expenditure on Picnics.

The Principal was placed under suspension.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బహుశా స్కూల్ ప్రాక్టీసెస్‌కు సంబంధించి యింతకంటె పెద్ద లిస్టు తయారుచేయటం కష్టమనుకుంటాను. ఆయనకు డాక్టరేట్ యివ్వవచ్చు కరప్షన్‌లో, ఇన్నాళ్ళ నుంచి ఏమి చేస్తున్నారు? ఆయన చేసిన దురన్యాయాలవలన అనేక మంది స్టూడెంట్స్ డిబార్ అయినారు. టీచర్స్ విక్టిమైజ్ అయినారు. ఇప్పుడు ఎవరికైనా ప్రొటెక్షన్ యిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఎవరినీ విక్టిమైజ్ చేసినట్టుగా లేదు. వారిని సస్పెన్షన్‌లో వుంచి కూడా చాలా కాలం అయింది. డి. పి. ఐ గారిని విచారణకు నియమించాను. వారి విచారణ కూడా దాదాపు పూర్తి కావచ్చింది. కొద్ది రోజుల్లోనే వారి రిపోర్టు వస్తుంది. ఆ తరువాత ఆలోచించవచ్చును

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—స్టూడెంట్స్‌ను డిబార్ చేశాడు.

Sri P. V. Narasimha Rao :—If any student has been made to suffer on account of something connected with thi case, we shall look into it. Nothing has so far come to my notice.

ENHANCEMENT OF SUGARCANE PRICE

7—

* 977 (1523-I) Q.—Sarvasri R. Mahananda, K. Govind Rao & G. Sivaiah (Puttur) :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact the Sugarcane growers represented to the State Government to enhance the price of the sugarcane, in view of the rise in the price of the Sugar and if so, how much price they demanded :

(b) whether the Government worked out the price in view of their investment and Labour in growing one ton of sugarcane ;

(c) whether the Chief Minister of our State as a compromise price, fixed any if so, whether this price is binding on the factories ;

(d) whether all the sugar factories (Co-operative and Nizam sugar factory) accepted this price and how many refused to accept this ; and

(e) what is the action proposed by the State Government to implement this mediation price ?

The Minister for Agriculture (Sri K. Venkatratnam):—(a) Yes, Sir. They demanded a price of Rs. 125 per metric tonne.

(b) & (c) Due consideration was given to all factors including post of cultivation and labour and the sugar factories were advised to pay cane price at Rs. 100 per metric tonne for 1968-69 season. This price is not binding on the sugar factories unless there is a written agreement between sugar factories and cane growers but the sugar factories have been advised by this Government as well as the Government of India to pay this price.

(d) All the eight Co-operative Sugar Factories and the Nizam Sugar Factory agreed to pay at Rs. 100 per metric tonne.

(e) Does not arise.

(ఎ) నిజమే. వారు మెట్రిక్ టన్ను ఒకటికి రూ. 125 లు ధరకోరారు.

(బి) & (సి) అన్ని అంశాలనూ లెక్కలోకి తీసుకోవడం జరిగింది. 68-69 సీజన్‌లో మెట్రిక్ టన్నుకు వందరూపాయిల ధర చెల్లించవలసినదిగా ఫ్యాక్టరీ వారికి సలహా యివ్వడం జరిగింది. పంచదార ఫ్యాక్టరీలకు, చెరకు ఉత్పత్తిదారులకు మధ్య వ్రాత పూర్వకమైన ఒప్పందం వుంటే తప్ప యీ ధరకు పంచదార. ఫ్యాక్టరి కట్టుబడి వుండాలని....అయినప్పటికి, మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా పంచదార ఫ్యాక్టరీస్ వారు యీధర చెల్లించవలసినదిగా సలహా యిచ్చారు.

(డి) మొత్తం ఎనిమిది సహకార పంచదార ఫ్యాక్టరీలు, మరియు నిజాం పంచదార ఫ్యాక్టరి మెట్రిక్ టన్నుకు వందరూపాయిలు చెల్లించవలయునని అంగీకరించారు.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. గోవిందరావు :—గత సంవత్సరపు అనుభవాన్నిబట్టి చూస్తే మనకు తెలిసేదేమంటే—ప్రభుత్వం చెప్పేమాటలను, సలహాలను వారు ఏ మాత్రం కూడా పాటించడం లేదు. అమలు చేసినచోట కూడా పార్షియల్‌గా చెయ్యడం మాత్రమే మనం చూశాము. ముందు సంవత్సరంలో కూడా యీ ధర పడి పోయే ప్రమాదం కనిపిస్తున్నది. అందువలన, కేంద్రం నుంచి కొన్ని అధికారాలు తీసుకుని యీ ధర నిర్ణయించడానికి సంబంధించి ఒక చట్టం చేయడానికి ప్రభుత్వం ఆలోచించినదా ?

శ్రీ కె. వెంకటరత్నం :—మనకు వున్న అధికారాలను అనుసరించి, కేంద్ర ప్రభుత్వం వారు అక్కడ వున్న పరిస్థితులను కూడా ఆలోచించి దానిని పరిశీలించాలేగాని, యిప్పుడే ఏమీ చెప్పడానికి వీలులేదు.

శ్రీ యం. వీరరాఘవరావు (ప్రతిపాడు) :—గత సంవత్సరంలో యీ చెరకు ధర నిమిత్తమై ముఖ్యమంత్రిగారు రెండు మూడు దఫాలు యీ హౌస్‌లో ఎనౌన్స్ చేశారు. వందరూపాయిలు యివ్వడానికి ఫ్యాక్టరీ యజమానులను ఒప్పించామన్నారు. ముఖ్యమంత్రిగారి ఆదేశానికి ప్రతి రైతు ఒప్పుకుని ఫ్యాక్టరీలకు చెరకు తోలారు. ఆ విషయంలో ఫ్యాక్టరీవారు రైతుతో ఫలానా యింత రేటు యిస్తామని డైరెక్టుగా ఎంటర్ అయి వుంటేనే తప్ప లేక పోతే ముఖ్యమంత్రిగారు యీ హౌస్‌లో చేసిన ఎనౌన్స్‌మెంటుకు విలువ వుండదని వ్యవసాయశాఖా మంత్రిగారు చెబుతున్నారు. చెరకు తోలినప్పుడు ఆ రశీదులో టన్నుకు వందరూపాయిల చొప్పున అని వారు వ్రాశారు; ఫ్యాక్టరీవారు వందరూపాయిలు యిస్తామని ఒప్పుకున్నారు; ముఖ్యమంత్రిగారు వంద రూపాయిలు యిప్పిస్తామన్నారు. ఇప్పుడు వ్యవసాయశాఖా మంత్రిగారు మాత్రం ఫ్యాక్టరీతో డైరెక్టు అగ్రిమెంటులోకి ఎంటర్ అయివుంటేనే తప్ప యిదివరకు శాసనసభలో ముఖ్యమంత్రిగారు చేసిన ఎనౌన్స్‌మెంటుకు విలువ వుండదనే చెబుతున్నారు. వారు యిచ్చిన రశీదులలో వంద రూపాయిలు రేటు అని ఫిక్స్ చేసి వున్నది. ఇప్పుడు మంత్రిగారు ఎగ్రిమెంటు అంటున్నారు. అటువంటిదేమీ అభ్యంతరం లేకుండా వారికి తప్పకుండా అన్ని ఫ్యాక్టరీలలోనూ వంద రూపాయిల చొప్పున చెల్లించడానికిగాను ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారో ఆ ప్రకారంగానే యథాతథంగా అమలు జరుగుతుంది. ఇందులో ఎనిమిది సహకార పంచదార ఫ్యాక్టరీలు, నిజాం పంచదార ఫ్యాక్టరీ వంద రూపాయిల చొప్పున యిస్తామని స్పష్టంగా ప్రకటించారు. వారు ఆ విధంగా యిస్తున్నారు. ఇకపోతే ప్రైవేటు రంగములో పది ఫ్యాక్టరీలు వున్నాయి. సామర్లకోట, పిఠాపురం ఫ్యాక్టరీస్‌లో ఇస్తున్నారు. అదే విధంగా చెల్లపల్లి వడిపర్రు యీ ఫ్యాక్టరీస్‌లో వారు యిస్తామని చెప్పారు.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అన్ని ఫ్యాక్టరీస్ ఆ విధంగా యిస్తామని ముఖ్యమంత్రిగారు యీ హౌస్‌లో చెప్పారు. మేము అక్కడ ఫ్యాక్టరీస్‌లో

అన్ని విషయాలనూ చూస్తున్నాం, మాకు ఆ విషయాలు తెలుసు, కాని, అక్కడ జరుగుతున్నదేమిటంటే—

శ్రీ కె. వెంకటరత్నం :—నా సమాధానం పూర్తిగా విన్న తరువాత గౌరవ సభ్యులు మాట్లాడితే బాగుంటుంది. ధర తగ్గింది కాబట్టి యీ సారి అంత యివ్వ లేము అని అనడానికి వీలులేదు, ఒక సారి ఒప్పుకున్న తరువాత వారు ఆ విధంగా యివ్వవలసినదే. అట్లాగే చల్లపల్లి, పైడిపర్రు ఫ్యాక్టరీస్ విషయం కూడా— వారు కూడా నూరు రూపాయిలు యిస్తామన్నారు. మిగతా వారు కూడా ఆ విధంగా యిస్తారని మేము భావిస్తున్నాం.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—ప్రక్కన వుండే ఫ్యాక్టరీ వందరూపాయిలు యిస్తున్నప్పుడు యీ ఫ్యాక్టరీ యివ్వలేకపోవడానికి కారణమేమిటి ?

శ్రీ యం. వీరరాఘవరావు :—నా ప్రశ్నకు మంత్రిగారి నుండి సమాధానం రాలేదు.

శ్రీ కె. వెంకటరత్నం :—ఆ రశీదులలో వున్నట్లుగా తప్పనిసరిగా నూరు రూపాయిలూ యివ్వవలసిన బాధ్యత వారిపై వుంటుంది.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—కానీ, వారు యివ్వడం లేదు.

శ్రీ యం. వీరరాఘవరావు :—రశీదులపై వందరూపాయిలు వున్నప్పటికి వారు ఆ విధంగా యివ్వకపోతే దానిపై ప్రభుత్వమేమైనా చర్య తీసుకుంటుందా ?

శ్రీ కె. వెంకటరత్నం :—ఒక సారి స్పష్టంగా ప్రకటన చేసిన తరువాత, బిల్లుపై నూరు రూపాయిలు యిస్తామని వ్రాసిన తరువాత దానిపై వారు యిస్తారా, యివ్వరా అంటే యిప్పుడు దానిని గురించి చెప్పవలసిందేమీ లేదు, ఖచ్చితంగా వారు యివ్వవలసిందే.

శ్రీ యం. వీరరాఘవరావు :— ఇవ్వవలసిందే అంటున్నారు. ఇప్పించడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది ? ప్రభుత్వం పైన ఆ విధంగా యిపించవలసిన బాధ్యత వున్నది.

(జవాబు లేదు.)

శ్రీ సి. వి. కె. రావు :—ఒకసారి వంద రూపాయలు యిస్తామని వారు గవర్నమెంటుకు వాగ్దానం చేసిన తరువాత యిచ్చారా లేదా అనే విషయం గురించి అడగడానికికూడా వీలు లేనట్లుగా చెబుతున్నారు. ఇది విడ్డూరంగా వుంది. వారిని క్లారిఫై చేయమనండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—క్రిందటిసారి శాసన సభలో యీ విషయమై జరిగిన చర్చ మీకు తెలుసు. అప్పుడు ప్రభుత్వం ఖచ్చితంగా టన్నుకు 100 రూపాయలు యివ్వడానికి అవకాశం వుంది, యివ్వవలసింది అని అందరికీ చెప్పడం జరిగింది. మేము నిర్ణయం చేసిన ప్రకారం కో ఆపరేషన్ షుగర్

ఫ్యాక్టరీలు, నిజాం షుగర్ ఫ్యాక్టరీకూడా చేశాయి. రైతులకు ఆ మాదిరిగా టన్నుకు వందరూపాయల చొప్పున యిచ్చాయి. ప్రయివేటు రంగంలో 8-9 ఫాక్టరీలు వున్నాయి. అప్పుడు వారుకూడా—ఇండియా ఇండియా గవర్నమెంటుతో సంప్రదింపులు చేయడం, వారికి అనేకసార్లు ఉత్తరాలు వ్రాయడం కూడా జరిగింది. వారుకూడా రైతులకు తప్పకుండా టన్నుకు 100 రూపాయలు యివ్వవలసిందని ఆదేశం చేయడంకూడా జరిగింది. సహజంగా టన్నుకు వంద రూపాయలు వస్తాయనే ఉద్దేశంతోనే ప్రతి ఫ్యాక్టరీకి రైతులు సప్లయి చేయడం జరిగింది. ఇందులో కొన్ని ఫ్యాక్టరీల విషయం గౌరవనీయ మంత్రిగారు చెప్పి వున్నారు. కొన్ని ఫ్యాక్టరీలు 78-74 రూ. లు యిచ్చి మిగిలింది తరువాత యిస్తామని చెప్పినటువంటివికూడా వున్నాయి, మా యిప్పటికికూడా ఖచ్చితమైన అభిప్రాయం ఏమంటే-ఆనాడు ప్రభుత్వం ఏది చెప్పిందో. ఇండియా గవర్నమెంటు ఏమి ఆదేశించిందో ఆ ప్రకారం వంద రూపాయలు యివ్వవలసిన అవసరం ఏర్పడుతుందని మేము ఇప్పటికీ భావిస్తున్నాము. ఈ సందర్భంలో మాకు వున్న పరిమితమైన అధికారాలను ఉపయోగించడానికి సిద్ధంగానే వున్నాము. ఇండియా గవర్నమెంటుతోకూడా సంప్రదించవలసిన అవసరం వుంది. బహుశః యీరోజో రేపో వ్యవసాయమంత్రిగారు కేంద్ర వ్యవసాయ మంత్రిగారికి ఒక లేఖ కూడా వ్రాయవలసిన అవసరంకూడా ఏర్పడుతుందనుకుంటున్నాను. ఇందులో ద్వంద్వ అధికారం వున్నది. మాకు కొంత అధికారం వున్నది. ఎక్కువ భాగం కేంద్ర ప్రభుత్వానికి బాధ్యత వున్నది. మామాట ఎట్లా వున్నప్పటికీ మామాటలతోపాటు వారుకూడ మాట చెప్పారు కాబట్టి అది అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత వున్నది. పంచదార మిల్లుల తరఫున వారు చెప్పే వాదన ఏమంటే-అప్పుడు వంద రూపాయలకు ఒప్పుకున్నాము కాని యీ మధ్య ఎక్సయిజు డ్యూటి షుగరుకు పెరిగింది కాబట్టి దీనినికూడా ఆలోచించవలసిన అవసరం వున్నది. ఏమైనప్పటికీ మాకు సంబంధించినంత వరకు మా అధికారాలు మేము ఉపయోగించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వానికికూడా వారు నిర్ణయం చేసినది తప్పకుండా అమలు జరపవలసిందని మనవి చేస్తాము.

R. T. C. EMPLOYEES

*162 (2070) Q.—Sri T. S. Murthy :—Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether it is a fact that 38 employees of the Road Transport Department have retired after 30 years of service as temporary employees ;

(b) whether it is true that there are nearly 5000 employees who have put in more than 25 years service and are still categorised as temporary ; and

(c) if so, what steps do Government propose to take to put an immediate end to this unfair practice ?

The Minister for Transport (Dr. M. N. Lakshminarasiah) :— (a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

డాక్టర్ టి. ఎస్. మూర్తి:—ఈ ప్రశ్న వేసి అప్పుడే సంవత్సరం దాటింది. మధ్యలో ఏర్పాట్లు జరిగాయా లేకపోతే అంతకుముందునుంచే యిట్లా వున్నాయా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరస్రయ్య:—అంతకుముందే అయిపోయింది. ఈ మధ్యన జరిగింది కాదుయిది.

Mr. Speaker —-Answers to all other questions will be laid on the Table of the House except Nos. 11, 12, 13, 16, 23, 25.

శ్రీ పి. సుబ్బయ్య :—మనకు ఒక అండర్ స్టాండింగు వున్నది. ఏ గవర్న మెంటు సర్వెంటు అయినా—క్వాసీ గవర్నమెంటు అయినా మూడు సంవత్స రాల అన్ ఇంటరప్టెడ్ సర్వీసు వున్నట్లయితే రెగ్యులరయిజు చేయాలని వున్నది కదా. దానిని ఖాతరు చేస్తున్నారా?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరస్రయ్య :—ఖాతరు చేస్తూనే వున్నాము.

డాక్టర్ టి ఎస్. మూర్తి:—ఇప్పుడు వున్నఫిగరుకు నో అని ఉండవచ్చు. ఇది కాకపోతే వేరే ఏదైనా వున్నదా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరస్రయ్య :--ఎవ్వరూ లేరు. అందరూకూడా పర్మెంటుగానే రిటయిరు అయ్యారు.

RAMASATYANARAYANASWAMY TEMPLE, GUNTUR

11—

*959 (6533 J) Q.—Sri Pragada Kotaiah :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether Sri Ramasatyanarayanaswamy Temple in Ravindranagar, Guntur constructed by the Guntur Co-operative House Construction Ltd., Guntur is under the administrative control of the Commissioner, H. R. & C. E., if so, under what provisions of Law the temple constructed by a Co-operative Society was taken over by the Department of H. R. & C. E. ;

(b) who is managing the said temple at present and who are the trustees, if any, appointed for the purpose ;

(c) was the said temple, at any time, handed over to the Guntur Municipality or to the hereditary trustee of the Annavaram Veera Venkata Satyanarayanaswamy temple for management and why was it so handed over ;

(d) if so, was the Commissioner of H. R. & C. E. aware of the said entrustment of management to the Municipality or to he hereditary trustee of Annavaram Veera Venkata Satyanarayanaswamy Temple ; and

(e) if the temple was entrusted for management either to the Guntur Municipality or to the hereditary trustee of the Annavaram Veera Venkata Satyanarayanaswamy Temple, why was it taken back and by whom and under what provisions of Law ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju): (a) to (e) The answer is placed on the Table of the House.

సమాధానం సభా సమక్షములో పెట్టబడింది.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE ANSWER TO L. A. Q. No. 6533 - J (STARRED) (*11)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎవరి ఏట్ల ఘెరియాస్ ఏమిటో ఆ వివరాలు ఒక పుస్తకము మాదిరి తయారుచేయించి అందరికి ఇస్తే బాగుంటుంది.

Sri K. Brahmananda Reddy:—We will get it done during the course of the next few days.

WRITTEN ANSWERS TO QUESTIONS

PROPERTY TAX ON NIZAM'S PROPERTY

9—

* 715 (1476) Q. Smt. J. Eswari Bai:—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) the amount of property tax assessed on the Nizam s Properties for 1967–1968 and 1968–69;

(b) what is the amount the Nizam is paying now and what are claims of the Municipal Corporation; and

(c) whether it is a fact that the King Kothi Palace or Barkat Villa or both are exempted from payment of property tax?

A:—

(a) The properties of the Nizam were assessed to property tax for the first time from 1-4-1968.

(b) The Nizam has been paying an amount of Rs. 50,000 per annum as grant-in-aid to the Municipal Corporation of Hyderabad in lieu of the taxes. The Commissioner, Municipal Corporation of Hyderabad has assessed the properties of the Nizam to property tax of Rs. 2,08,307-34 per half year from 1-4-1968.

(c) King Kothi palace has been assessed to property tax of an amount of Rs 49,238-60 per annum and Barkat Villa has since been sold away by the Nizam and property tax has been assessed on it.

JOINT SECRETARY, BOARD OF REVENUE (C. T.)

10—

* 234 (1090) Q. Sarvasri P. Govardhan Reddy, K. Sudarshn Reddy, A. Mohan Reddy and K: V. Gangadhar:—Will the hon. Minister for Finance be pleased to state:

(a) what action has been taken against the Joint Secretary, Board of Revenue (Commercial Taxes Department) who is in one and the same seat for the last 12 years, in view of the stricutures passed by the High Court in W. P. No. 2935 of 1968 dated: 5-9-1968; and

(b) how the cost of Rs. 250 awarded against the Secretary is going to be recovered when the Government orders are flouted by the said officer and when the Government is not at all responsible?

A:—

(a) The judgment of the High Court referred to by the Honourable Members does not contain strictures against any particular officers of the Board of Revenue (Commercial Taxes).

(b) The question of recovery of costs from any of the officers does not arise. The costs allowed by the High Court were ordered to be paid out of the Government funds.

FIRE STATION AT CHILAKALURIPET

14—

* 172 (23 1) Q.—Sri K. Butchaiah :—Will the hon. Minister for Home be pleased to state :

(a) whether there is any proposal to establish a "Fire Station" at Chilakaluripet, Guntur district; and

(b) if so, when?

A :—

(a) No, Sir.

(b) Does not arise.

LOAN TO A COTTAGE INDUSTRY AT VIJAYANAGARAM

15—

* 314 (7556) Q.—Sri R. Satyanarayana Raju :—Will the hon. Minister for Handloom Co-operative Factories be pleased to state:

(a) the amount sanctioned by the Government to Vijaya Venkateswara Yarn Dyeing Kalamkari Cottage Industry at Vijayanagaram during 1966-67 and 1967-68;

(b) whether it is a fact that the President of the said industry has misappropriated those amounts; and

(c) if so, the action taken against him?

A :—

(a) 1966-67 = Rs. 8,200
1967-68 = Nil

(b) No, Sir.

(c) Does not arise.

APPRENTICE IN ANDHRA PRADESH ELECTRICAL CORPORATION. VISAKHAPATNAM

17—

* 756 (1795) Q :—Sri P. Sanyasi Rao :—Will the hon. Minister for Labour be pleased to state:

(a) the number of persons working as apprentices in the Andhra Pradesh Electrical Corporation (A.P.E.E.C.) in the Industrial Estate at Visakhapatnam ;

(b) the time from which they have been working and the stipend paid to them ;

(c) the number of persons working in the Corporation excluding the apprentices ;

(d) whether the Management have implemented the Central Apprentices Act, if not, the action taken by the State Government in this regard ; and

(e) whether the State Government will take steps to enforce the Apprentices Act atleast now ?

A :—

(a) Two.

(b) They are working since 7-11-1968 and they are to be paid a stipend of Rs. 70/- per month.

(c) 255.

(d) The Management is implementing the Central Apprentices Act partially.

(e) The management is being persuaded to engage the full quota of four apprentices as per allotment (2 Fitters and 2 Turners) in the month of February 1969 Session including the two apprentices already under training.

LEASE OF A FUEL COUPE

19 –

*573 (6118) Q :- - Sri R. Mahananda : -Will the hon. Minister for Forests be pleased to state :

(a) whether a fuel coupe of 100 acres in Kakinada Division was leased out on auction on 30-4-1963 to one contractor on a low rate of Rs. 306 per acre ;

(b) what is the fair price fixed per acre for this coupe ; when was the sale confirmed ;

(c) whether the contractor applied for extension of time and the same was complied with ; and

(d) if not, what is the action taken, whether any loss was occurred to the Government if so, who is responsible ?

A :—

(a) The fuel coupe consisting of 100 acres was sold in public auction on 30-4-1963 to the highest bidder at Rs. 306 - per acre.

(b) The fair price fixed by the Department was Rs. 420 per acre and the sale was confirmed on 21-11-1963.

(c) The contractor applied for extension of time but it was not complied with by the Department.

(d) The contractor was asked by the Department to pay the first instalment and Security Deposit and execute the agreement in the First instance according to the rules The contractor refused to do so and the coupe was resold which resulted in a loss of Rs. 10,000. Since there were no definite instructions at that time in regard to refixation of lease periods and kist dates, responsibility could not be fixed on any particular officer.

ISSUE OF PERMITS BY D. S. O. KRISHNA

21—

*748 (1688) Q: -Sri T. V. S. Chalapathi Rao:—Will the hon. Minister for Civil Supplies be pleased to state:

(a) how many permits were issued during the current year by the District Supply Officers, Krishna to the rice millers in Vijayawada, Krishna district to send rice to the border places of the State like Chittoor, Kuppam, Punganur etc.,

(b) what is the quantity of rice exported in pursuance of these permits;

(c) will the hon. Minister be pleased to place a statement on the table of the House giving:—

(i) the number of permits;

(ii) quantity relating to each permit;

(iii) the districts to which these permits were granted; and

(iv) the surcharge paid by the millers at the rate of Rs. 2.50 per quintal of rice & Rs. 0.75 P. per quintal on broken rice?

A:—

(a) 51.

(b) 9094.50 quintals.

(c) A statement is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[Vide ANSWER TO CLAUSE (c) OF THE L.A.Q. No. 1688 (STARRED) [* 21]

	Raw rice	Broken rice.
(i) No. of permits..	545 ..	524
(ii) Quantity relating to each permit.	330 permits at 220 quintals each.	220 quintals for each,

	50 permits at 100 32 permits at 90 10 permits at 80 120 Permits at 70 2 permits at 34 1 permit for 40 quintals.	220 Quintals for each. -do- do -do- -do-
(iii) the district to which the permits were granted.	1 Chittoor 2 Kurnool 3. Cuddapah 4. Visakhapatnam 5. Srikakulam 6. Hyderabad 7. Warangal 8. Karimnagar	1. Chittoor 2. Cuddapah 3. Anantapur 4. Kurnool 5. Visakapatnam 6. Srikakulam 7.
(iv) the surcharge paid by the millers at the rate of Rs. 2 50 per quintal of rice and surcharge of 0 75 np per quintal on broken rice.	Rs. 2,24,170 at Rs. 2.50 per quintal	Rs. 1,15,280 at Re. 1per quintal

DISTRIBUTION OF TRACTORS' BY AGRO INDUSTRIES CORPORATION

22---

* 731 (1647) Q :—Sri P. O Satyanarayana Raju : -Will the hon. Minister for Marketing be pleased to state : —

(a) whether it is a fact that the Agro Industries Corporation will be distributing 20,000 tractors on hire purchase system to the ryots in our State during this year ;

(b) if so. the cost at which each tractor is likely to be distribution cost ;

(c) the No. of instalments likely to be fixed for repayment ; and

(d) the criteria that is fixed in the matter of Districtwise allotment ?

A :—

(a) The Agro-Industries Corporation has made arrangements for import of 5,000 Tractors. The Government of India have allotted so far only 1570 Tractors for distribution in our State. The Tractors are sold on hire purchase or out right purchase to the lo nees of L.M.B. or any other scheduled Banks.

(b) The cost of the Tractors are as follows : —

	Rs. Ps.
U. 500 Rumanian Tractor of 50 H. P	.. 20,811.16
DT. 14 Russian Tractor of 14 H. P,	.. 9,190.30

Zetor Czechoslovakian Tractor of 20 H. P.	.	14,568.22
Rs. 09 East Germany Tractor of 20 H. P.	.	15,000 00 (approximately)

(c) 1/4th cost of the Tractor plus taxes as initial payment and the balance in 5 years spread over by 10 equal instalments.

(d) An advertisement was issued by the Corporation calling for applications for registration of allotment of Tractors. The applications are registered and a priority list is maintained district-wise. As and when Tractors are received distribution made equally to all the Districts and in case there are less number of registrants than the No. of tractors allotted for the District, the excess number will be redistributed to the other deserving districts.

AYACUT ROADS UNDER MUSI PROJECT

24—

*291 (72'3) Q :—Sri N. Raghava Reddy :—Will the hon. Minister for Medium Irrigation & Flood Control be pleased to state :

(a) whether it has been brought to the notice of the Government that ryots are being subject to immense hardships as the canal roads and ayacut roads under Musi Project, Nalgonda district which were laid at the time of the construction of the said project, have not been repaired subsequently;

(b) if so, whether the repairs of the said roads will be taken up; and

(c) if so, when ?

A :—

Clauses (a) to (c) :—The Government are aware of the need for repairing these roads. The canal service roads were laid for the limited purpose of movement of the vehicles of Inspection Officers of Public Works Department. The question of repairing these roads, and also the ayacut roads, depends on the availability of adequate funds.

SHOES & LEATHER GOODS INDUSTRY AT VIJAYAWADA

26—

* 458 (2078) Q :— Sri R. Mahananda :— Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

(a) whether there is any centrally sponsored Industrial unit fo manufacturi g leather shoes and leather goods at Vijayawada ; and

(b) what is the grant and loan given by the Central Government to this unit in 19.6 67 and 1967-68 and what is the recurring expenditure of this unit ;

c) whether there are profits for the above period ; and

(d) how many are working in this unit ?

A :—

(a) No Sir.

(b) (c) & (d) Do not arise.

RAJUCHERUVU IN PENDURTHI SAMITHI

27—

* 423 (1796) Q :- Sri P. Sanyasi Rao : Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether there is any rivulet to feed Rajucheruvu (Tank(at Vadlapudi village in Pendurthi Samithi, Visakhapatnam Dt.

(b) the time from which the public have been requesting the diversions of the surplus water of Goleelagedda ;

(c) whether estimates have been prepared for the same ; and

(d) if so, the reasons for not taking up the work so far ?

A :—

(a) There is no rivulet to feed the Rajucheruvu. But there is a small stream by name Goleelagedda flowing at about a distance of 6 furlongs north of the tank.

(b) In July 1967 the Member had suggested in a representation to the Collector that a diversion weir might be constructed across the stream to supply water to the Raju tank through a supply channel.

(c) Preliminary investigation showed that the rough cost of the scheme would be Rs. 30,000. As the scheme was found unremunerative detailed estimate for the scheme was not prepared.

(d) Does not arise.

FACILITIES TO UPPUGUDA CLASS IV EMPLOYEES COLONY.

28—

*947 (1491-F) Q:— Sri Vavilala Gopalakrishnayya : - Will the hon. Minister for Housing and Accommodation be pleased to state ;

(a) whether it is a fact that no sanitary, water and lighting arrangements were made to the P. W. D quarters given to Class IV employees in Uppuguda colony in Hyderabad though they were allotted one year back; and

(b) if so, when they will be provided ?

A :—

(a) & (b) There were 100 Barrack type quarters at Uppuguda constructed for Ex-Servicemen and they were taken over and allotted to the Class IV employees of the State Government. There are 40 common bath rooms and 40 dry type latrines, and 9 common water taps There is no house service connections. Due to acute shortage of accommodation, they were taken over in that condition and talloted. Now 14 street light points are provided. The usual

scavenging arrangements for dry latrines are made since the taking over. The water supply in the colony has improved after the 3" main line was laid and the colony is now getting water supply to the entire satisfaction of the residents.

MOLYBOCNITE MINERAL IN KARIMNAGAR DISTRICT

29—

*365 (1336) Q.— Sri B. Niranjana Rao :— Will the hon Minister for Commerce be pleased to state :

(a) whether it is a fact that a rare and costly mineral by name "Molybocnite" was found in Medak and Karimnagar districts,

(b) if so, the total quantity of the mineral that will be avai lable, and

(c) the steps taken by Government to exploit the same?

A .—

(a) Yes, Sir.

(a) The total quantities available in the different localities have not been estimated yet.

(c) Molybocnite occurs as disseminations or stringers in the pigmatites and porphyritic granites. As the rock is very hard, blasting has to be resorted to for excavating the mineral Some material has been excavated and is being examined by Defence Metallurgical Laboratories and the Trombay Unit of the Atomic Energy Department. The results of investigations are awaited·

ANNOUNCEMENT

re :- GOVERNOR'S ADDERSS

Mr. Speaker:-I have one announcement to make to this House• That is on the 14th August 1969 the Governor was pleased to address the Members of this House, a copy of which is already placed on the Table of the House. The amendments to the Motion of Thanks to the Governor's Address will be received by the Secretary upto 2 p.m. on the 18th August 1969.

CONDOLENCE MOTION

re :- DEMISE OF DR. ZAKIR HUSSAIN, PRESIDENT OF INDIA

Mr. Speaker : -I very much regret to inform this House the demise of Dr. Zakir Hussain, the President of India. I request the Leader of the House to move the Condolence Motion.

Sri K. Brahmananda Reddy :—Sir I beg to move the following Motion :

"This House places on record its deep sense of sorrow at the demise of Dr· Zakir Hussain, President of India and conveys its deep sense of sympathy to the Members of the berevaed family"

Mr Speaker - Motion moved.

Sri K. Brahmananda Reddy : Dr Zakir Hussain, third President of the Republic of India died in New Delhi on May 3, 1969. The end came suddenly at 11-20 A.M. following a severe heart attack. The Scholar Statesman rose from obscurity to become the first citizen of his country. He was in office for 10 days short of 2 years, and so has ended life of dedication and service to his country and to his people. Dr. Zakir Hussain was an educationist with eminence to whom there can be no more fitting monument than Jamia-Millia-Islamia in the out skirts of Delhi. Zakir Hussain was associated with this unique Institution founded in 1920 by Moulana Mohd. Ali at the height of the non-co-operation movement. Dr. Zakir Hussain who has just taken his Master's Degree in Economics from a college in Aligarh responded to the call given by Gandhiji, and Moulana Azed and gave up the offer of Deputy Collector job to join the National Movement. This was an epoch making decision in Hussain's life and the country. It marked a beginning of his evolution as an Educationist and his intimate association with Jamia-Millia which lasted for near three decades. Under Zakir Hussain, the Jamia-Millia became not only the Educational experiment but a vital part of the National Movement. In the words of Gandhiji "whenever I came to Jamia I feel I am in my home." It is in the fitness of things that the mortal remains of Dr Zakir Hussain will be buried in the grounds of Jamia Millia which he loved. He has spent his best part of his life serving the cause which is held dear to us. As President of the Hindusthani Talimi Sangh at Sevagram Dr. Zakir Hussain gave concrete shape to the Gandhiji's concept of basic education. Dr Zakir Hussain was a great lover of books and a voracious reader. As a student of Aligarh he enjoyed the reputation of being a walking encyclopaedia. He symbolised the great cultural ideals of India and presented its composite character as few men have shown. He was an embodiment of true culture which was synthesised in his character and personality. Education, in which he distinguished himself remarkably in his latter years was not only a theoritical set of ideals to him but was a way of life. Dr. Zakir Hussain who always shun publicity was virtually forced in to public life in 1952 when he was nominated as a Member of the Rajya Sabha. In recognition of the distinguished service in the fields of Science, Art social service., he was given a fresh nomination to the House in 1966. Only he was Vice-Chancellor of Aligarh University also for a number of years. On July 6th in the following years he was appointed Governor of Bihar and held his office until 1963, when he was elected Vice-President. For five years he functioned also as Chairman of the Rajya Sabha with great distinction and with independence and impartiality. On May 9th 1967 Dr. Zakir Hussain was elected President by a large majority in the most seriously contested election so far to the high office. Characteristically enough Dr. Zakir Hussian saw in his election what he called an unequivocal recognition by the people and the fact that the education is inescapably involved in the quality of the Nation's life; that it is indeed the prime instrument of the National purpose Dr. Zakir Hussains retained throughout his highest office with sence of humility and quiet dignity which were

his most outstanding qualities He loved nature and was a passionate lover of flowers. Whenever he left one House to live in another, he always left a garden behind. Nature he loved and next to nature art.

Dr. Zakir Hussain was born in Hyderabad, Sir, on February 8th 1897. I just wanted to read one or two things with your permission. His memorable speech Sir, which always we should remember is : " The whole of Bharat is my family. It shall be my earnest endeavour to seek to make this home beautiful, a worthy home of great people engaged in the fascinating task of building up a just and prosperous and useful life. I pledge my loyalty to the country irrespective of religion or language. I pledge myself to work for its strength and progress and for the welfare of its people, without distinction of caste, colour or creed". Sir, I am just reading from " TIMES OF INDIA ". ' Many do not know, few people know that Dr. Zakir Hussain was almost killed. During the 1947 riots when travelling through the Punajb he was saved by a sikh mob. This incident was referred to by Mahatma Gandhi in one of the prayer meetings which he used to address daily before his assasination. The report of his speech is recorded in D. G. so and so, the extract from it shows that in what great esteem Gandhiji held his friend Hussain. Gandhiji has gone to Zamia Millia in whose he had played a vital part. Dr. Zakir Hussain was his dear friend He was describing his experiences in sorrow but with bitterness. A short time ago he had to come to Zullundur. He would have been done to death by the angry sikhs for the timely aid of the sikh captain and a hindu railway employee. He gratefully related this experince.

As you all know after Zakir Hussain's death not only leaders in India paid glowing tributes but all the world over. He rightly observed and you also know Sir, that one of his passions was the collection of stones. Everywhere he went he collected hudred and thousands of stones To us Sir here in this State it was a personal loss Throughout his 2 years of office, he had been quite kind to us and whenever an invitation went from this State he gladly accepted it, fulfilled his obligations here and a man who gave us some inspiration from whom we drew some strength is to be suddenly snatched away. The Nation has mourned his loss in a fitting manner. We also on our part, Sir, this Assembly, not only show its great respect and esteem to our departed leader but only wish that India should produce such leaders.

Thank you.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానంపట్లను, వారు ప్రకటించిన భావాలతోను, సెంటిమెంట్సులోను, పూర్తిగా ఏకీభవిస్తున్నాము. జాకీర్ హుస్సేన్‌గారు అధ్యక్షులు అయిన తరువాతనే పర్సనల్‌గా వారిని సందర్శించే అవకాశంగాని, వారితో సంభాషించే సందర్భం గాని కలిగింది. అంతవరకు పత్రికలద్వారా వారియొక్క గొప్పతనం గురించి, వారి ఉన్నత భావాలు, ఆశయాలు గురించి వారు చాల simple గా మానవ సమాజంలో ప్రత్యేక పాత్ర నిర్వహించినట్లుగాను అనేక సందర్భాలలో చదువు

కొన్నాము. వారు ఒక సంస్థను తన మధురస్మృతితో నిర్వహించడమే కాకుండ తన జీవితావసర విషయాలలోకూడ తమ వ్యక్తిగతంగా సంపాదించిన జీతాలు కూడ విడిచిపెట్టుకొని ఆదర్శప్రాయంగా నిలిచిన కొద్దిమంది వ్యక్తులలో వారు ఒకరని అనేక సందర్భాలలో వారి జీవిత చరిత్ర చదువుతుంటే తెలుస్తుంది. ఒక సందర్భములో మేము ప్రదేశ్ కాంగ్రెస్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వారము ఒక మారు వారిని ఒక ఉత్సవమునకు రావలసినదని ప్రాస్తే వారు తప్పకుండ రమ్మనమని వ్రాసినప్పుడు మేము పది పదిహేను మందిమి వారిని దర్శించే అవకాశం కలిగింది. వారి సంభాషణ, వారి తీరు చూస్తే మమ్ములను ప్రతివారిని ఆప్యాయంగా పలకరించి కూర్చోబెట్టి, మేము చెప్పే విషయాలు పూర్ణంగా తెలుసుకొనుటకు ప్రయత్నం చేశారు. ప్రతివారు చెప్పే విషయం ఏమిటో తెలుసుకోడానికి ఆసక్తి ప్రత్యేకంగా చూపించేవారు. బాక్ వర్డ్ క్లాసెస్‌కు రాజ్యాంగ చట్టంలో యిచ్చిన హామీల జాబితాలో రదు కావడం, కేంద్రంలోకూడ వారికి తగిన రక్షణ లేకపోవడం వారికి చెబుతుంటే అది ఎట్లా జరిగింది ఏ విధంగా జరిగింది, ఎందుకు ఇంతవరకు ఉండిపోయింది, ఆశ్చర్యంగా ఉన్నది, తప్పకుండ తెలుసుకొంటానని ఎంతో ఆప్యాయంగా వారు మాట్లాడిన తీరు చూస్తే సామాన్య ప్రజల అవసరాలపట్ల, అభ్యున్నతిపట్ల, రక్షణపట్ల, ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులు కలిగినటువంటి కొద్దిమంది పెద్ద నాయకులలో వారొకరని చెప్పక తప్పదు. వారు రాష్ట్రపతిగా ఉండవలసిన కాల పరిమితి పూర్తికాకముందే మధ్యలో గతించి పోవడం, మన రాష్ట్రానికి, దేశానికి తీరనిలోటేకాక యీ నాడు దేశంలో ఒక ప్రమాదకరమైన సమస్య ఉత్పన్నం అవడానికి దారి తీసిన సందర్భం అది. వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి కలిగించాలని వారి కుటుంబానికి, సభానాయకులు ప్రవేశపెట్టిన సానుభూతి అందజేయడంలో మేముకూడ మాపార్టీ తరపున హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, కీర్తిశేషులైన డా.జాకిర్ హుస్సేన్ మన భారతదేశంలో అత్యంత ఉన్నత శ్రేణికి చెందిన నాయకులలో ఒకరుగా ఉండి, దేశానికి వారు తమ జీవితంలో సాధించిన గడించిన విద్యా విజ్ఞానాన్ని చాలా చక్కగా అందించిన మహానాయకులు, జామియా మిలియా స్థాపకులుగా ఉంటూ దేశంలో విద్యావిధానంలో చాలా గొప్ప సిద్ధాంతాలను అందించడంలో వారు చాలా చక్కని పాత్ర నిర్వహించారని చెప్పటానికి సందేహం లేదు. వారు ఏ హోదా అలంకరించ నప్పటికీ, భారతదేశంలో అత్యంత ఉన్నతమైన విద్యావేత్తగా పరిగణనలోకి రావటం గొప్ప విషయం. విద్యా విధానాలలో పరిపూర్ణ మానవతా సిద్ధాంతాన్ని మేళవింపచేసి, రాజకీయాలలో పరిపూర్ణ మానవతా సిద్ధాంతాన్ని మేళవింపచేసి, ప్రజా సేవను అనే పద్ధతులలో వివరించి రాజకీయాలు ఆ విధంగా సాగాలని సందేశాన్ని ఇచ్చిన నాయకులు వారు. అటువంటి ఉత్తమ శ్రేణికి చెందిన నాయకులు, తమ రాష్ట్రపతి టరమ్ పూర్తి కాకముందే చనిపోవటం ముఖ్యంగా జాతీయ సమైక్యతను నిర్మాణం చేసుకొంటున్న యీ సమయంలో భారతదేశానికి తీరని లోటని భావిస్తున్నాను.

వారు యీనాడు మనమధ్య లేకపోవడం—ముఖ్యమంత్రి, సభానాయకులు సెల విచ్చినట్లు దేశానికి తీరనిలోటు ముఖ్యమంత్రిగారు తెలియజేసిన అంశాలతో సంపూర్ణంగా ఏకీభవిస్తూ మాపార్టీ తరపున కీ. శే. డాక్టర్ జాకీర్ హుస్సేన్‌గారికి జోహార్లు అర్పిస్తున్నాను.

(శ్రీ) బి. నరసింహారెడ్డి.—ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. కీ.శే.డా. జాకీర్ హుస్సేన్‌గారి మరణంపట్ల మాపార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తున్నాను జాకీర్ హుస్సేన్ పెద్ద మేధావులు. నేటి పరిస్థితులలో భారతదేశంలో సెక్యులర్ విధానానికి, జాతీయ సమైక్యతకు ప్రతినిధులుగా, నిదర్శనముగా ఉండిన (శ్రీ) జాకీర్ హుస్సేన్‌గారి మరణము మన దేశానికి పెద్ద నష్టమనటంలో సందేహంలేదు. వారి మరణానికి మాపార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి మా గాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

(శ్రీ) ఎ. మాధవరావు:—ఈ రోజు సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరపున మేమందరము—ఎట్టి అరమరికలులేకుండా—బలపరుస్తున్నాము వీరి జీవితంలో మూడు విషయాలు మనం గమనించవలెను. వాటిని మనం అమలుజరపవలసివుంది. Unassuming. He has got human values of life. Pious and at the same time he held the office with dignity and decorum. ఇవన్నీకూడ ఒకచోట మూర్తీభవింపజేయుటం చాలా అరుదు. పదవితో గర్వం వస్తుంది. గర్వం లేకుండా, నిగర్విగా గడుపుతూ ఉండడంగొప్పది. అటువంటి వ్యక్తి చనిపోవటంవలన యీనాడు దేశం సంక్షోభం లో పడింది. వారి మరణానికి మా గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతికలుగచేయాలని కోరుతున్నాను.

(శ్రీ) సి.వి.కె. రావు :—అధ్యక్షా, కీర్తిశేషులైన డాక్టర్ జాకీర్ హుస్సేన్ గారి మరణానికి సంతాపం తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వారు మూడవ అధ్యక్షులు. భారత దేశంలో బహుల ఉత్తమ సాంప్రదాయాలు ఉచ్చదశను నిలబెట్టిన మహనీయులుగా మనం ఆయనను గుర్తించాలి. వారు ఈసాలుగవ జనరల్ ఎన్నికలకాలమంతా పూర్తిఅయ్యి మరొక జనరల్ ఎన్నికలు వచ్చేవరకు వారు జీవిస్తారని ఆశించాము. రాష్ట్రపతి ఎన్నికల సమయంలో ప్రతిపక్షం తరపున మేము వారిని వ్యతిరేకించి నప్పటికీ—ఆయన బహుల ఉత్తముడుగా బహు పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వ్యక్తిగా రాష్ట్రపతి బాధ్యతలను నిర్వహించినట్లు తెలుసుకొని నాబోంటి వారం గర్విస్తూ ఉన్నాము. మన రాష్ట్రం ఈనాడు క్లిష్ట పరిస్థితిలో ఉన్నది. వైష మ్యాలతో, వ్యక్తిగతభేధాలతో ఉన్న పరిస్థితిలో ఈ రాష్ట్రంయొక్క పుత్రుడుగా ఈ దేశముయొక్క పుత్రునిగా ఉండి ఉత్తమ లక్ష్యాలను తమ జీవితంలో ప్రసా దింపజేసిన డా జాకీర్ హుస్సేన్‌గారు చనిపోయిన తర్వాత, ప్రతిఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకోవలసిన సమయం వచ్చింది. ఒక ఉత్తముని కోల్పోవటంద్వారా మనం విచారసాగరంలో మునగటమేకాకుండా దేశ పరిస్థితులు చాలా క్లిష్టదశలో

పడినవని చెప్పటానికి చింతిస్తున్నాను. వారి ఉన్నత ఆశయములను, లక్ష్యాలను మనం ఆదర్శంగా తీసుకొని మనం [illegible] ఉండాలి. వారిని పొగడటంతో సరిపోదు. మనం వారి ఆదర్శాలను ఆధారం చేసుకొని ఆ ఉత్తమ ఆదర్శములను నిలబెట్టటానికి కృషిచేస్తే, వారి మరణం విషయంలో మనం చేసే సంతాప ప్రకటనలకు విలువ ఉంటుందని భావిస్తూ నివాళు అర్పించుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :—సభానాయకులు ప్రతిపాదించిన తీర్మానాన్ని పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీ తరఫున హృదయపూర్వకంగా బలపరుస్తూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ గారి మరణానికి సానుభూతి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మన దేశం మతపరమైన రాజ్యం కాకుండా లౌకిక రాజ్యంగా ఉన్నదని నిరూపించటానికి డాక్టర్ జాకీర్ హుస్సేన్ గారి రాష్ట్రపతిత్వం ఒక పెట్టనికోట కాగా, [illegible] ఆదర్శప్రాయంగా ఉంది. వారి జీవితంలో గాంధీగారికి సంబంధించిన రెండు విషయాలు ప్రధానంగా నిలచివున్నవి. ఒకటి—విద్యావిధానం, రెండు ఐచ్ఛిక దారిద్ర్యం. పెద్దజీతం వచ్చినప్పటికీ, అది వదలిపెట్టి ఆ ప్రాంతకు ఆ ప్రాంత జీతంతో సంస్థను, తనను నడుపుకోటానికి ప్రయత్నం చేసిన వ్యక్తులు మనదేశంలో ఒకరిద్దరికన్నా దొరకరు. అటువంటి మహనీయులలో వారు ఒకరు. విద్య చదువు, వృత్తితో సమన్వయం కావాలనే బేసిక్ ఎడ్యుకేషన్ సిద్ధాంతం గాంధీగారి మనసులో ఉంటే దానికి రూపకల్పన ఇచ్చి తీసుకువచ్చిన వ్యక్తి డా. జాకీర్ హుస్సేన్. ఇవాళ ఆ రూపం పోయింది. వారిపైన మనకు గౌరవం ఉంటే—వారు చేసిన విలువైన సూచనలను మనం అమలు జరపటానికి ప్రయత్నం చేయాలి. వృత్తి విద్యతో విద్యావిధానాన్ని సమన్వయం చేసినపుడే వారి ఆదర్శాన్ని మనం పాటించినట్లు అవుతుంది. బ్రహ్మానందరెడ్డిగారు వారినిగురించి ఒకమాట చదివారు. మన మందరం ఆ మాటమీద ప్రమాణంచేస్తే—అది మన జీవితానికే ఒక లక్ష్యంగా ఉంటుంది. వారి అంతిమయాత్ర రోజున నేను ఢిల్లీలో ఉండటం జరిగింది. అనేక లక్షల జనం వారి యెడల చూపించిన ఆదరణ, ఆప్యాయత, ప్రేమ చూస్తే మన దేశంలో సర్వశాగ్రేసరులైన మనుష్యులు పోతున్నందుకు దిగులు. వాళ్లు ఇచ్చిన ఆదేశం ఆనందం మనలను ముందుకు నడుపుతుందికదా అనే ఆశ ఏర్పడి యీ రెండింటి మధ్య ఊగులాడుతున్న సమయంలో వారు లేకపోవడం మరింత లోటుగా కన్పించకమానదు. వారికి ఉన్న ఉన్నతమైన భావాలు—లౌకిక రాజ్యం, ఐచ్ఛిక దారిద్ర్యం, విద్యను వృత్తిని సమన్వయించడం—వీటిని మనం అమలుజరిపితేనే వారికి నిజమైన స్మృతిని మనం తీసుకువచ్చినట్లు అవుతుంది. వారికి నా జోహార్లు అర్పిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) :—అధ్యక్షా, మన రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణానికి సభానాయకులు ప్రతిపాదించిన సంతాప తీర్మానంతో నేను హృదయపూర్వకంగా ఏకీభవిస్తున్నాను. సుశోభితమైన లౌకిక రాజ్యాంగాన్ని

ఏర్పాటు చేసుకొన్న మన భారతదేశానికి ప్రతినిధిగా ఉండి. సర్వమతాలవారి, కులాలవారి, వర్గాలవారి మన్ననలు పొంది ఒక జాతీయవాదిగా, విద్యావేత్తగా, పెద్ద స్కాలర్ గా ఉండి మన భారతదేశ ప్రజానీకానికి నిర్విరామంగా సేవ చేసిన మహాపురుషుడు డా. జాకీర్ హుస్సేన్ గారు. ఆయన మహాపురుషుడు అనటానికి ఒక దృష్టాంతం చెబుతాను. ఆయన భారత ఉపరాష్ట్రపతిగా ఉన్నప్పుడు సీనియర్ ఎల్ ఐ.సి ఆఫీసర్ ను పిల్చి, ఆయన సతీమణి పేర 10 వేల రూ.ల కు ఇన్సూరెన్సు పాలసీ తీసుకోదలచినట్లు చెప్పారు. ఆ సందర్భంలో ఆయన అన్న మాటలు ఆయన వ్యక్తిత్వాన్ని, ఆయన గొప్పతనాన్ని సూచిస్తున్నవి. తాను చనిపోతే తన సతీమణి కొడుకులమీద కూతుర్లమీద ఆధారపడకుండా స్వతంత్రంగా ఉండుటకోసం యీ పాలసీ తీసుకొంటున్నట్లు వారు తెలిపారు. ఆయన చనిపోక ముందు ఆ పాలసీ తీసుకొన్నప్పుడు ఎల్ ఐ సి సీనియర్ ఆఫీసర్ తో అన్నారట నేను రాష్ట్రపతిగా ఉన్నాను కాబట్టి నా కోసమని చెప్పి ఉన్నటువంటి రూల్సును రిలాక్స్ చేయకుండా, ఒక సామాన్యపౌరునికి ఇచ్చినటువంటి నిబంధనలు నాకు వర్తింపచేసి నా పాలసీ తీసుకోవాలని ఆ సీనియర్ ఎల్.ఐ.సి ఆఫీసర్ కు చెప్పిన పద్ధతి చూస్తే ఆయన చాలా ఉన్నతమైన భావాలుగల వ్యక్తి అని అర్థం అవుతుంది. వారు భారతదేశంలో గడించిన పేరు ప్రఖ్యాతలకు, మనకు చూపించిన ఆదర్శానికి, వారు చేసిన సేవకు భారతపౌరులందరు వారికి రుణపడి ఉంటారని అనుకొంటున్నాను. వారి మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తు, వారి కుటుంబానికి మా పార్టీ తరపున సానుభూతి తెలియ చేస్తున్నాను.

శ్రీ కె. రామనాథం :—అధ్యక్షా, డా. జకీర్ హుస్సేన్ గారు జాతీయ సమైక్యతకు, పొలిటికల్ స్టబిలిటీకి సింబల్ అనే విషయాన్ని ఆయన చనిపోయిన తరువాత నేడు దేశంలో ఉన్నటువంటి రాజకీయ సంక్షోభం చెప్పక చెపుతోంది. వారు లేని లోటును తీర్చలేము అనే విషయాన్ని ఈ రోజున ఉన్నటువంటి పరిస్థితులు కళ్లకు కట్టినట్లు నిరూపించుతూ ఉన్నాయి. ఈ తరుణంలో వారి అకాల మరణం మనకు తీరని లోటు. వారు లేని లోటును మనం తీర్చుకో లేము అనేది మరొకసారి గుర్తు చేస్తూ సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా జన కాంగ్రెస్ పార్టీ తరపున ఆమోదించుతూ వారి మృతికి మా సంతాపాన్ని తెలియపరుస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ నేను సభా నాయకులు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా, డా. జకీర్ హుసేన్ గారు రాష్ట్రపతిగా ఎన్నిక కావడం భారత ప్రజల యొక్క మతాతీత భావానికి ప్రథమ తార్కాణం. ఆయనను ఎన్నుకోవడంతో ప్రపంచంలో మన దేశ ప్రజల యొక్క అభిప్రాయానికి ఒక మెట్టు పెరిగిందని అభిప్రాయపడేవాళ్లలో నేను మొదటి వాడిని. మన యొక్క సెక్యులరిజంకు ఆయన ప్రధాన తార్కాణం అని నేను భావిస్తున్నాను. ఇందాక గౌరవ మంత్రి వాసుదేవరావుగారు చెప్పినట్లు ఈనాడు గాంధిగారి

సిద్ధాంతాలకు దూరం అవుతున్నాం [illegible] సిద్ధాంతాలను మనస్సులో పెట్టుకొని [illegible] మనమందరం భారతీయులము అనే [illegible] పెంపొందించుకొన్నప్పుడే ఆయన [illegible] భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన [illegible]

మిస్టర్ స్పీకర్ :— గౌరవసభ్యులు [illegible] పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన [illegible] ప్రతిపక్షనాయకులు యింకా ఇతర గౌరవసభ్యులు [illegible] అభిప్రాయము-లతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. [illegible] ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరంలేదు. [illegible] కొట్టినది అత్యుత్తమ పుత్రులలో వారు ఒకరని నేను భావిస్తున్నాను. [illegible] ఉండవలసిన సద్గుణాలన్నీ వారిలో [illegible] అనుకుంటున్నాను. దేశాన్ని ప్రజలను [illegible] అనుభవజ్ఞులు పరిపాలనా దక్షులు. సుప్రసిద్ధ [illegible], శాంత మూర్తి, విద్యావేత్త ఆకస్మిక మరణానికి గురికావడం [illegible] దేశం యొక్క దురదృష్టం అని నేను అనుకుంటున్నాను. చాల క్లిష్ట సమయంలో ఉన్నాము అనే విషయం మీ అందరికి తెలుసు. [illegible] ఈ సమస్యలను ఎదుర్కొని సహనంతో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ఈ సమస్యలను పరిష్కారం చేసుకోవాలేగాని ద్వేషంవల్లగాని క్రోధంవల్లగాని ఈ సమస్యలు పరిష్కారం కావు అని ప్రజలందరు తెలుసుకోవలసినవసరం [illegible]. 1968 ఫిబ్రవరిలో వారిని వారి స్వగృహంలో నేను కలుసుకొనడం తటస్థించింది. అప్పుడు వారు ఉపరాష్ట్రపతి పదవిలో ఉండేవారు. నేను యింకా యిద్దరు ముగ్గురు మిత్రులము కలిసి వెళ్ళినాము. ఎంతో ఆప్యాయతతో ప్రేమతో మమ్ములనందరినీ ఆహ్వానించి, అంత నిగర్వంగాను, నిరాడంబరంగాను మాతో ప్రవర్తించి చాల ఆదరించినారు. మరల పోయిన సంవత్సరం ఢిల్లీకి పోయినప్పుడు, ప్రిసైడింగు ఆఫీసర్స కాన్ఫరెన్స సందర్భంలో మా అందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో కూడ వారిని కలుసుకోవడం తటస్థించింది. వారు మరణించడం దేశానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని కోరుతూ వారి గౌరవార్థం ఒక నిముషం నిలుచోవలెనని కోరుతున్నాను.

The question is :

"This House places on record its deepsense of sorrow at the demise of Dr. Zakir Hussain, President of India and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted nem com all members standing and observing silence for two minutes.

శ్రీ జి. లచ్చన్న:— మన రాష్ట్రపతి పట్ల 18 రోజులు మన దేశం తన విచారాన్ని ప్రకటిస్తూ అధికారరీత్యా ఒక కార్యక్రమం జరిపినది. ఉన్నత స్థానానికి చెందినటువంటి వ్యక్తి పట్ల సానుభూతి చూపించడంలో వారియొక్క గౌరవార్థం కనీసం పూర్తిరోజు హౌస్ అడ్జర్న్ చేయడం చాల న్యాయం ధర్మం అని నా మనవి. అందరు మామూలుగా 5 నిముషాలు 10 నిమిషాలు అనేదానికంటె రాష్ట్రపతి పట్ల మన శాసన సభ చూపించవలసిన గౌరవం కొరకు ఒకరోజు అడ్జర్న్ చేస్తే న్యాయం అని నా మనవి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— తమ యిష్టం.

మిస్టర్ స్పీకర్:— ఇంకా 6 సంతాప తీర్మానాలు ఉన్నాయి. అవికూడ ఈరోజే పాస్ చేసి తరువాత కావలసియుంటే ఈరోజు అంతా అడ్జర్న్ చేయవచ్చు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అలాగే చేయండి.

శ్రీ కె. రామనాథం:— తమరికి ఒక మనవి. జకీర్ హుస్సేన్ గారి మరణమునకు సంతాపసూచకంగా వెంటనే అడ్జర్న్ అయితే బాగా ఉంటుంది. మిగతావారి మరణానికి సంతాపసూచకంగా వచ్చే సెషన్‌లో కొద్ది నిముషాలు పడుతుంది గాని ఎక్కువ పట్టదు.

Mr Speaker: -We shall have the other six condolence motions also passed and then adjourn for the whole day as a mark of respect to late Dr. Zakir Hussain.

POINT OF INFORMATION

re: BEATING OF SMT. SUMITRADEVI M. L. A. BY THE POLICE.

శ్రీ కె. రాజమల్లు:— నిన్నటి దినం మన హౌస్ మెంబరు సుమిత్రాదేవి గారు 15 ఆగస్టున జెండా వందనం అయిన తరువాత ఊరేగింపు వెంట వస్తూ ఉంటే పోలీసువారు ఆమెను నిర్దాక్షిణ్యంగా కొట్టడం జరిగింది. కొట్టడం అంటే చాల బ్రూటల్‌గా కొట్టినారు. ఆమె గుడ్డలన్నీ రక్తంతో తడిసిపోయినాయి. కేవలం ఊరేగింపు వెంట వస్తూఉండే పిల్లలను కొడుతూ ఉంటే పిల్లలను లోపలికి వెళ్ళిపోండి అని చెపుతూ వస్తూ ఉంటే ఆమెను కొట్టడం జరిగింది. ఆమె గుడ్డలన్నీ రక్తంలో మునిగిపోయినాయి. ఇది చాల షేమ్‌ఫుల్ యాక్టు. పోలీసువారు చేసినది మొత్తం హౌస్ ఖండించాలి. ఇటువంటిది జరుగుతూ ఉంటే శాసన సభ్యులను యింత మెర్సిలెస్‌గా, బ్రూటల్‌గా కొడుతూ ఉండడం యిది క్షమించరాని విషయం. దీనిని గురించి మీరు చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడ్చల్):— అధ్యక్షా! నన్ను ఏ తప్పుమీద వారు కొట్టారో తమరు పరిశీలించాలి. నేను చేసిన నేరం ఏమిటి? పోనీ, నన్ను నేరస్థురాలిగా నిరూపిస్తే నేను సంతోషిస్తాను. 37 ఏళ్లు నేను కాంగ్రెసుకు సేవ చేసి నా జీవితమంతా కాంగ్రెసుకు ధారపోసిన తరువాత యీ విధంగా పోలీసు వారు నన్ను యీనాడు కొట్టారు.

Some hon. Members:— Shame, Shame.

శ్రీమతి సుమిత్రాదేవి:— ఈ బట్టలపై రక్తం యున్నది. నేను చేసినా గుండాగిరి ఏమిటి? నన్నుఎందుకని కొట్టారో తమరు పరిశీలించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— తమరు దానిని గురించి ఒక నోటీసు యిస్తే బాగుంటుంది.

శ్రీ జి. లచ్చన్న:— తమరు ప్రొసీజర్ ప్రకారము నోటీసు యివ్వమని అడగడం సబబేగాని, ఒక శాసన సభ్యురాలిపై అఘాయిత్యం జరగడము, తోటి శాసన సభ్యుడు ఆ విషయాన్ని ప్రస్తావించడం, ఆ శాసన సభ్యురాలే అఘాయిత్యానికి గురిఅయిన శాసన సభ్యురాలే ఆ విషయాన్ని చెప్పిన తరువాత యింకా వ్రాతపూర్వకంగా నోటీసు యివ్వమని అడగడం అనవసరము. వ్రాతపూర్వకముగా యివ్వడము నేదానితో సంబంధం లేకుండానే హోమ్ మినిస్టర్ గారుగాని, చీఫ్ మినిస్టరుగారుగాని దానికి సంబంధించి చెప్పవలసివుంటుంది....

మిస్టర్ స్పీకర్:— జరిగిన సంఘటను గురించి వ్రాతపూర్వకంగా వారు పంపితే, దాన్ని గూర్చి ఏమి చెయ్యాలో నేను పరిశీలించడానికి వీలువుంటుంది.

శ్రీ జి. లచ్చన్న:— తమరు ఆ విధంగా యివ్వమని అడగడం తప్పు అనడం లేదు. నేను శాసన సభ ముందుకు యీ విషయం వచ్చింది, వ్రాతపూర్వకంగా యివ్వడం కంటే ఎక్కువగా రికార్డు అయింది....

మిస్టర్ స్పీకర్:— నేను చేయవలసిన దానికి సంబంధించి చెబుతున్నాను. వారు తమను అక్రమంగా, అన్యాయంగా, దౌర్జన్యంతో కొట్టారని చెబుతున్నారు. ఆ సంఘటన గూర్చి వ్రాసి యిస్తే....

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— తమ దృష్టికి యింత స్పష్టంగా యీ విషయం వచ్చిన తరువాత... తమరు డైరెక్టుగా హోం మినిస్టర్ ను ఆజ్ఞాపించి వెంటనే ఎంక్వయిరీ చేయించి ఆ నిందితునికి శిక్ష వేయించి, వేసిన విషయాన్ని మాకు తెలిపి, సంతృప్తి కలిగించాలని ప్రార్థిస్తున్నాను. ఇంతటి అఘాయిత్యం శాసన సభ చరిత్రలో మేము ఎన్నడూ వినలేదు.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, తమకు ఒక చిన్న సూచన చేయ దలచుకున్నాం. హోం మినిస్టర్ గారు వచ్చినవెంటనే ఆయన దీనిపై యిన్వెస్టిగేషన్ జరిపి, తదుపరి ఆయన తీసుకున్న చర్య ఏమిటో యీ హౌస్ లో ప్రకటించేట్లు తమరు సహాయపడాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. విమలాదేవి (చెన్నూరు):—అధ్యక్షా, ఈరోజున కాంగ్రెసు మహిళా సభ్యురాలిపై యింతటి అఘాయిత్యం జరిగింది. మీరు నోటీసు వ్రాసి యివ్వమంటున్నారు. ఇంతకుముందు యిటువంటివి ఏమి జరిగినప్పటికి మీరు తీసుకున్న చర్య ఏమీ లేదు. ఇంక యీ మంత్రులెందుకు అక్కడ ? ఆస్థానాలలో

మేము ఎందుకు వుండడం? ఒక మహిళా సభ్యురాలిపై యింతటి అన్యాయం జరిగింది, చావుదెబ్బలు కొట్టారు. చచ్చిపోతే సానుభూతి చూపించి, సంతాప తీర్మానాలు పాస్ చేస్తారు—అదేగదా మీరు చేసేది? విద్యార్థులను చంపుతూ వుంటే ఏమీ చర్య తీసుకోలేదు. ఆఖరికి ఎం.ఎల్.ఏ లనుకూడా చావగొట్టించుతూ వున్నారు. ఇది యీ ముఖ్యమంత్రికి, తెలంగాణా మంత్రులకు సిగ్గుచేటు. ఎందుకు వచ్చారు తెలంగాణా మంత్రులుగా?

మిస్టర్ స్పీకర్ :—హోం మినిస్టర్‌గారు సభలో లేరు. ఒక విషయాన్ని గౌరవసభ్యులు వినవలసినదిగా కోరుతున్నాను. జరిగిన విషయాన్ని గురించి—ఎవరు చేశారు? ఏమిటి? అనే సందర్భంలో........

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు వెంటనే కమిషనర్ ఆఫ్ పోలీస్‌ను పంపించి దర్యాప్తు చేయించి........

మిస్టర్ స్పీకర్ :—మీరు చెప్పే విషయంతో నేను పూర్తిగా ఒప్పుకున్నాను. కాని, నేను అనేదేమంటే—జరిగిన విషయాన్ని గురించి ఒక డిటెయిల్డ్ రిపోర్టు, ఒక కంప్లెయింట్ ఆమె వ్రాసియిస్తే నేను హోంమంత్రిగారిని ఎంక్వయిరీ చేయడానికి డైరెక్టు చేయడానికి వీలవుతుంది.

శ్రీమతి ఎన్. విమలాదేవి :—నిన్న వివేకవర్ధనివద్ద వున్న పోలీసువారెవరు? మినిస్టర్‌గారికి అక్కడ వున్నది ఎవరో, ఏమి జరిగినదో తెలియదా? నిన్న పదకొండు గంటలకు వివేకవర్ధనివద్ద యీ సంఘటన జరిగితే....

మిస్టర్ స్పీకర్ ;—నేను చెప్పేది ఏమిటంటే—జరిగిన సంఘటన గురించి, అక్కడ ఏమి జరిగిందో దానిని వ్రాసి యివ్వండి అని నేను చెబుతున్నాను.

శ్రీమతి ఎన్. విమలాదేవి :—ఇవాళ ఆమెపై దెబ్బలు పడ్డాయి కాబట్టి, వ్రాసి యివ్వమంటున్నారు. ఇదివరకు ఒకసారి నా విషయంలో, ఒక తహసిల్దారు అడ్డగోలుగా ఆయన మాట్లాడారు అంటే— మీరు చర్య తీసుకుంటాను అంటే, ముఖ్యమంత్రిగారు నేను చూస్తాను అన్నారు. తరువాత, ఆయనచెప్పినదే మీరు బలపరచారు. మన ప్రభుత్వమే అట్లా వున్నది. వ్రాసి యిస్తే ఏమి చర్య తీసుకుంటారు?

మిస్టర్ స్పీకర్ :—మీ గొడవ మీదేగాని, నేను చెప్పేది వినడంలేదు. దయచేసి నేను చెప్పేది అర్థం చేసుకోండి. దానిపై విచారణ జరగాలనే అభిప్రాయంతోనే నేనూ వున్నాను. అక్కడ ఏమి జరిగిందో దానిని గురించి నాకుగాని, హోంమినిస్టర్‌కుగాని లేదా ముఖ్యమంత్రిగారికిగాని, ఎవరైనాసరే మీరు వ్రాసియిస్తే....దానిపై వారు చర్య తీసుకోకపోతే, విచారణ జరపకపోతే ఆ తరువాత యీ హౌస్‌లో దాన్నిగురించి ఏమి చేయాలో నేను ఆలోచిస్తాను. విచారణ జరపవలయుననే నేనుకూడా అంటున్నాను.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ (సీతారాంబాగ్):—అధ్యక్షా, అది నా [illegible]. హౌస్‌లో ఆ విషయం వచ్చింది కాబట్టి, డిటెయిల్డ్‌గా ఆ మెంబరే యిక్కడ స్వయంగా చెప్పారు కాబట్టి, తమరు చీఫ్ మినిస్టర్‌నుగాని, హోం మినిస్టర్‌నుగాని పిలిపించి....

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పింది అదే. I am going to direct the Home Minister or the Chief Minister to conduct an enquiry into this matter.

శ్రీ బి. నరసింహారెడ్డి:—అధ్యక్షా, ఒక సబ్మిషన్. పోలీసు దౌర్జన్యానికి, వారియొక్క దుర్మార్గానికి యిది స్పష్టమైన నిదర్శనం. ఆ విషయం స్పష్టంగా హౌస్‌ముందుకు వచ్చిన తరువాత తమరు ఆ దౌర్జన్యానికి కారకులను వెంటనే శిక్షించాలని, ఆ కారకులెవరో తేల్చి ఫలానా [illegible] చెప్పాలని కనీసం ఆదేశమైనా యీ సందర్భంలో యివ్వవలసివుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పేదికూడా అదే. I want the persons who are responsible for this atrocity should be punished.

శ్రీ బి. రత్నసభాపతి :—తమరు చెప్పినది బాగానే వున్నది. కాని యిదివరకు మన అనుభవం ఏమిటంటే —ప్రభుత్వం ఏమి ఎంక్వయిరీ చేయించినప్పటికి, ఆ ఎంక్వయిరీలో తేలినదేమిటో బయటకు రావడంగాని, మనకు తెలియడంగాని జరగలేదు. ఇటువంటి సంఘటనలు చాలా జరిగాయి. Number of firings have taken place. Persons were man-handled. Let the Minister make a statement on 18th, especially on what Smt. Vimaladevi asked.

మిస్టర్ స్పీకర్ :—దయచేసి వినండి. ఈ అయిదారు మాసాలుగా జరిగిన సంఘటనలగురించి మీకు తెలుసు, నాకు తెలుసు; రోజూ జరుగుతూనే వున్నవి. అవి ఏవిధంగా జరుగుతున్నవి అనేదానికి సంబంధించి నా అభిప్రాయం మాత్రం నేను చెప్పదలచుకోలేదు. ఇవాళ ఈమెపై ఏదో చేశారు కాబట్టి అన్ని సంఘటనల గురించి విచారణ జరపాలన్నప్పుడు—అది జనరలైజేషన్ అవుతుంది....

శ్రీ బి. రత్నసభాపతి :—అది వేరే సంగతి. మన గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని గురించి హోం మినిస్టర్‌గారు రేపు 18 వ తేదీన ఒక స్టేట్‌మెంట్ చేయవచ్చునుగదా? ఎంక్వయిరీకి ముందు మాకు కావలసినది స్టేట్‌మెంట్.

మిస్టర్ స్పీకర్ :—స్టేట్‌మెంట్ వలన ఏమి సుఖం మీకు?

శ్రీ బి. రత్నసభాపతి :—మాకు తెలియాలిగదా?

శ్రీ జి. లచ్చన్న :—ఆ సంఘటన ఏవిధంగా జరిగిందో దానిపై మంత్రిగారు సభలో ముందుగా ఒక స్టేట్‌మెంట్ యివ్వడం న్యాయం.

మిస్టర్ స్పీకర్ :—మంచిదే. నేను చెప్పేదేమంటే—నాకు ఏదయినా ఒక నోటీసు యిస్తే—నేను మంత్రిగారిని స్టేట్ మెంట్ యివ్వవలసినదిగా అడగడానికి వీలవుతుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :—నా మనవి ఏమిటంటే—గౌరవ సభ్యురాలు సభా సమక్షములో యింత స్పష్టంగా చెప్పిన తరువాత, తమరు ఆజ్ఞాపించినట్లుగా హోం మినిస్టర్ గారుగాని, చీఫ్ మినిస్టర్ గారుగాని ఎంక్వయిరీ చేయాలని ఆజ్ఞాపించిన తరువాత యింకా వేరే పిటిషన్ అంటూ యివ్వవలసిన అవసరం లేదు. ఉన్నత పోలీసు అధికారులు వారితో మాట్లాడి, ప్రశ్నలు వేసి, సమాధానాలు తీసుకుని ఒక స్టేట్ మెంట్ తయారుచేస్తారుగదా; దానినిఆధారం చేసుకుని ఎంక్వయిరీ జరిపి, దానిని సభకు తెలియజేసి తద్వారా ముఖ్యమయిన ప్రశ్నగా దీనిని పరిష్కారం చేయవచ్చు.

Mr. Speaker :—We have got Rules. Suppose, I ask the concerned Home Minister or somebody to make a statement. He may ask me "What is the provision under which you are asking me to make a statement ?". Then, straight away, I have to quote the rule. There are rules under which I can act and I can call upon any Minister to make a statement. He cannot refuse and if he refuses, he knows the consequences. So, please give the rule under which I can call upon the Minister to make a Statement on 18th itself Let us not be at the mercy of anybody.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, నేనొక చిన్న మనవిచేస్తాను. ఇప్పుడు ఆమెగారు చెప్పినదానిని వాగ్మూలన్ఫుగా తీసుకుని రిపోర్టుయిస్తూ, తరువాత విచారణలో వివరాలలోనికి వెళ్ళ డానికి వీలు వుంటుంది. ఆమెగారు యిక్కడ పర్సనల్ గాయుండి చెప్పారు. We will take cognizence and she will give the details.

Mr. Speaker :—There are many rules under which I can call and ask the Minister to make a statement and conduct an enquiry.

శ్రీ బి. నరసింహారెడ్డి :—ఒక దారుణమైన సంఘటన జరిగింది. ఈ అఘాయిత్యం ఒక శాసనసభ్యురాలిపైన జరిగింది. అసలు దానికి సంబంధించి మంత్రిగారికి ఏమీ తెలియదా ? తెలిస్తే వారికి ఏమి తెలిసింది ?

శ్రీమతి ఎన్. విమలాదేవి :—అధ్యక్షా, అసలు మంత్రులకు తెలియదు. మా మంత్రులకు వారి పదవులు తప్ప ఎం. ఎల్. ఏస్ చచ్చారో, బ్రతికారో అదేమీ అక్కరలేదు. రాత్రి ఏడుగంటలకు ఆమె ఇంటికి వెళ్ళేవరకు తెలియదు. రాత్రి నేను బోయి డాక్టర్ని పంపించాను. మంత్రులకు వోటింగు సమయంలో మాత్రం ఎం. ఎల్. ఏస్ గుర్తుకు వస్తారు. అప్పుడుమాత్రం ఎం. ఎల్. ఏస్ కావాలి. అసలు మాకు రక్షణ ఏమైనా వుందా, లేదా ?

మిస్టర్ స్పీకర్ :—హౌస్‌లో గౌరవ సభ్యులకు సెక్యూరిటీ, సేఫ్టీ గురించిన బాధ్యత స్పీకరుది. I have got to make necessary arrangements for their safey and security and if any member brings it to my notice that his or her life is in danger, I will make necessary arrangements.సడన్‌గా ఏదో ఒకటి జరిగిపోయింది That is an accident. When we want the Minister to make a statement, we compel him to make a statement. Let us not be at the mercy of his statement.

శ్రీ టి. సైదయ్య (గజ్వేలు) :—అధ్యక్షా, అక్కడ జండా వందనం అని అందరం వెళ్ళాము, నేనుకూడా వెళ్ళాను. లేడీసుకూడా వచ్చారు. నిన్న పండుగవంటి రోజున ఆడమనిషిని ఒక సభ్యురాలిని కొట్టారు అంటే ఇది చాలా అన్యాయం. అక్కడ నేనుకూడా ఉన్నాను. ఆ కాంపౌండులోకి కూడా వచ్చి పోలీసువారు పై రింగు దెబ్బలు కొట్టారు. ఈ హోం మంత్రిగారు వచ్చినప్పటి నుంచీ చాలా అనేక మంచి విషయాలే జరుగుతున్నాయి. ఈ హోమ్ మంత్రి గారు రాజీనామా పెట్టుకుంటే మంచిదనిపిస్తోంది. గవర్నరు వచ్చినప్పటి నుంచి గొడవలుగా వుంది.

మిస్టర్ స్పీకర్ :—మీరూ నేనూ రాజీనామా పెట్టమన్నంత మాత్రాన వారు రాజీనామా పెట్టడానికి ఈ మంత్రి పదవులలోకివచ్చి కూర్చోలేదు. అదేమీ ఉపయోగంలేదు. అసలు విషయం చెప్పండి.

శ్రీ టి. సైదయ్య :—ప్రజలలో లేడీసును కొట్టారంటే ఎంత అన్యాయం?

మిస్టర్ స్పీకర్ :—దానిని గురించి మంత్రిగారు సోమవారంనాడు ఒక స్టేటుమెంటు చేయాలని చెబుతాను. దీనిపైన అవసరమైన విచారణకూడా చేయమని నేను వారికి ఆదేశం పంపిస్తాను.

ANNOUNCEMENT

re : PANEL OF CHAIRMEN

Mr. Speaker:—I am to announce that I nominate the following to be Members of the Panel of Chairman for the Third Session :

1. Sri G. Venkata Reddy ;
2. Smt. Ramakumari Devi ;
3. Sri K. Ramanadham ; and
4. Dr. T. S. Murthy.

CONDOLENCE MOTIONS

re : DEMISE OF SMT. M. KASTURI DEVI, M. L .A.

Sri P. V. Narasimha Rao :—Sir, I beg to move :

"This House places on record its deep sence of sorrow at the demise of Smt. M. Kasturi Devi, Member Andhra Pradesh Legislative

Assembly and conveys its deep sense of symapathy to the members of the bereaved family.''

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, శ్రీమతి కస్తూరిదేవిగారికి 40 ఏండ్ల ప్రాయములోనే ప్రసూతి అయి హఠాత్తుగా మరణం సంభవించింది; 10-6-69 న మనందరికీ తెలుసు ఆమె 67 జనరలు ఎన్నికలలో గుడివాడ నియోజకవర్గం నుంచి ఎన్నికై వచ్చారు ఆమె తన ప్రజలకోసం, తన నియోజకవర్గం కోసం ఎంతో సేవ చేస్తుండింది. ప్రతి విషయంలోను అభిరుచితో ఆదుర్దతో కష్టపడుతూ వచ్చింది. కాని, ఆమెకు ఇంత అకాల మరణం వస్తుందని ఎవరూ అనుకోలేదు. ఆమె దేశభక్తుల కుటుంబానికి చెందిన మహిళ. తండ్రి గారితోపాటు ఆమెకూడా ప్రజలకు సేవచేస్తూ వచ్చింది. ఆమె చనిపోవడం పట్ల సానుభూతిని యీ సభవారు తెలియపరచాలని, మన సంతాపాన్ని వారి బిరెవ్డ్ ఫామిలీకి తెలపాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, కస్తూరిదేవిగారు శాసనసభ్యురాలుగా ఎన్నికైన తరువాతనే నేను వారిని చూడడం ప్రథమం అయినప్పటికీ వారి తండ్రి గారైన సుబ్రహ్మణ్యంగారితో నాకు పరిచయంఉంది. వారు దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నవారు, వారు, వారి కుటుంబమూ త్యాగాలు చేసిన వారు. ఆదర్శవంతమైన జీవితం నడిపి, సేవలు, త్యాగాలు చేసినటువంటి సాధు సుబ్రహ్మణ్యంగారి కుమార్తె యీ కస్తూరిదేవిగారు రాజకీయాలలో ప్రవేశించి, శాసనసభ్యురాలుగా వచ్చినప్పటినుంచీ ప్రతి విషయమూ క్షుణ్ణంగా గ్రహించు కుంటూ, శక్తిసామర్థ్యాలు చూపించి అందరిచే శ్లాఘించదగిన శక్తి కలిగిన వ్యక్తిగా శాసనసభలో గుర్తింపబడ్డారు భావిలో మంచి భవిష్యత్తును సాధించు అవకాశం కలిగిన స్త్రీలలో ఒకరుగా అందరూ భావిస్తున్న తరుణంలో ఆమె అకస్మాత్తుగా మధ్య వయసులోనే గతించడంవల్ల నిజంగా యీ శాసనసభలో ఒక వెలితి ఏర్పడిందని చెప్పక తప్పదు. ఇప్పుడు శాసనసభా నాయకులపక్షంగా ప్రవేశ పెట్టబడిన సానుభూతి తీర్మానాన్ని మా స్వతంత్రపార్టీ పక్షంగా బలపరుస్తూ, వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి కలిగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, శ్రీమతి కస్తూరిదేవిగారి అకాలమరణం మనందరికీ చాలా దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. సభలో ఉత్సాహ పూరితంగా కార్యక్రమాలలో పాల్గొంటూవున్న వారికి ఇంత త్వరగా మృత్యువు వస్తుందని ఎవ్వరూ కలలోకూడా ఊహించివుండరు. వారు సభలో తక్కువ మాట్లాడినా, మాట్లాడిన సందర్భాలలో విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్థంచేసు కొని బాధ్యతగా మాట్లాడేవారు. యింత చిన్న వయస్సులో వారు అకాలమరణా నికి గురికావడంవల్ల సభకు చాలా నష్టం, మహిళా లోకానికి తీరని నష్టమని భావిస్తున్నాను. నా నియోజకవర్గంలోవున్న వేములవాడ దేవాలయానికి ట్రస్టీ

బోర్డులో వారిని ప్రభుత్వంవారు మెంబరుగా వేయుడం జరిగింది. దానివల్లవారు అనేక సందర్భాలలో వారు మా ప్రాంతానికి రావడంవల్ల అక్కడకూడా వారితో కలిసే అవకాశం మాకు దొరికింది. వారుసహృదయులు. మనస్ఫూర్తిగా వారు సంకల్పించిన కార్యక్రమాన్ని నిర్వహించే శక్తికలవారు. అటువంటి వారు ఆకస్మికంగా మరణించినందుకు యీ శాసనసభకు లోటని భావిస్తూ మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానంతో నేను నా పక్షంగా, మా పార్టీ తరఫున సంపూర్ణ ఏకీభావం తెలుపుతూ వారికి జోహారులర్పిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తూ యీ సభయొక్క విచారంలో నేనుకూడా పాలుపంచు కుంటున్నాము. శ్రీమతి కస్తూరిదేవిగారిని వారు ఈ అసెంబ్లీకి వచ్చిన తరువాత నేను చూడటం జరిగింది. వారిని చూచిన తరువాత ఆమెలో నిరాడంబరత మితభాషిత్వం, తాను నమ్మినదానిపై పట్టుదలగల స్వభావంవున్నట్లు తెలుసు కున్నాము. అన్నిటికంటె విచారకరమైన విషయమేమంటే కాలింత మరణం జరిగింది. వైద్య పరీక్షకు అందకుండా పోయిందా, సరైన సమయంలో వైద్య సదుపాయం జరగలేదా అనేదికూడా ఒకవిధమైన అనుమానంగా వుంది. ఏదిఏమైనా ఇప్పుడు ఆమె మరణించడం చాలా విచారించదగిన విషయం. వారి మరణానికి మా పార్టీ తరఫున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ విరమిస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی :—ایوان میں جو قرارداد پیش کیگئی ہے اورجتنی قراردادیں تعزیت کی پیش کیگئی ہیں میں اور میری پارٹی ان سب کی تائید کرتی ہے 'ور مرحومین کے پسماندوں سے ہمدردی کا اظہار کرتی ہے -

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా. మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును మా పార్టీ తరపున నేను బలపరుస్తున్నాను. శ్రీమతి కస్తూరిదేవి గారు అందరితోను కలిసిమెలసి, కలుపుగోలుతనముతోను వుండేవారు. చాల ఉత్తమురాలు. నిరాడంబరముగా వుండేవారు. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు హాస్పిటల్సు అవసరము వచ్చినప్పుడు ఉపయోగపడుతున్నవా లేదా అన్పిస్తున్నది. శాసనసభ్యురాలు అని ముందు హాస్పిటల్‌లో చెప్పివుంటే సక్రమముగా ట్రీట్ మెంటు దొరికివుండేదేమో అనిపిస్తున్నది. డెలివరీ కేసుల సందర్భములో సక్రమ ముగా చూడవలసిన అవసరము వున్నది. కస్తూరిదేవిగారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగ చేయాలి అని కోరుతూ వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన కస్తూరిదేవి మరణ సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. వారు ఈ శాసనసభకు వచ్చినతరువాత వారి కుంటుంబ చరిత్ర, వారి గుణగణాలను తెలుసుకోనడము జరిగింది, నిండు చూలాలిగా గత సమావేశమునకు వచ్చినప్పుడు

ఎందుకమ్మా, రెస్టు తీసుకోకూడదా అని నేను అడిగినప్పుడు కాదు కొంతదూరము నడవడము మంచిది, ఒకచోటనే కూర్చోకూడదు అని డాక్టరు సలహా చెప్పినట్లు ఆమె చెప్పివున్నారు. కొంచెము ఆలస్యము అయినాసరే ప్రతిరోజూ సమావేశానికి వస్తూవుండేవారు వారు తమ పాత్రను నిర్వహిస్తూ వచ్చారు. ఆరోగ్యవంతురాలుగా వున్న ఈమెకు అకాల మరణము ఎట్లా సంభవించినది అని మమ్ములను కలవర పెట్టినది. విధి వ్రాతకు ఎవ్వరమూ అడ్డు పడలేము. ఆమెకు అకాల మరణము వస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. శ్రీమతి కస్తూరిదేవి గారి ఆత్మకు శాంతిని కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేయాలని మనవిచేస్తూ ఈ తీర్మానమును బలపరుస్తున్నాను.

శ్రీ బి. వి. రమణయ్య :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. శ్రీమతి కస్తూరిదేవి గారు చిన్నవయస్సులోనే అకాలమరణము చెందడము చాల దిగ్భ్రాంతిని కలుగచేసినది. ఆమెకు వున్న ఫరమ్ కన్విక్షన్సును ఫాలో అవుతూ వచ్చారు. ప్రొహిబిషను రద్దు చేయాలని శాసనసభ్యులు 165 మంది సంతకాలు పెట్టి, అనుసరించాలని కోరినప్పటికీ ఈ విధానాన్ని ప్రతిఘటించి ఆమె కన్విక్షన్సును ఫాలో అవుతూ వచ్చారు. శాసనసభలో నిండుతనాన్ని ప్రదర్శించిన వ్యక్తి. అటువంటి ఆమెను కోల్పోవడము చాలా విచారముగా వున్నది. ఆమె ఆత్మకు శాంతిని కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, శ్రీమతి కస్తూరిదేవి పసిపిల్లగా వున్నప్పటినుంచి నాకు తెలుసు. 1930 దండి సత్యాగ్రహము నాటినుంచి ఆమె తండ్రి సుబ్రహ్మణ్యముగారితో నాకు సన్నిహిత సంబంధము వున్నది. ఆమె ఉత్సాహము, ఆవేశము చెప్పనలవికాదు. మొదటనుంచి ఆమె అంత ఉత్సాహము చూపించేది కాదు. తరువాత రోజులలో ఉత్సాహము చూపిస్తూ ప్రతి కార్యక్రమములో పాల్గొనేది ఆమె చనిపోయిన సంగతి నాకు తెలియలేదు. నేను ఆ టైములో ఢిల్లీలో వుంటిని. శ్రీ కె. యల్. రావుగారి భార్య కస్తూరిదేవి ఎట్లా వున్నదో, ఆమె నీళ్లాడే రోజులు, బాగా వుంటుందో లేదో అనే అనుమానము వుంది అని ఆమె అన్నారు నేను ఇక్కడకు వచ్చినతరువాత కస్తూరిదేవి గారు ఎట్లా వున్నదని విచారిస్తే చనిపోయిందని చెప్పారు. చాల విషాదకరమైన విషయము. జాతస్య మరణం ధ్రువం. మన అందరి ముందు వున్న చిరంజీవి చనిపోవడము చాల బాధగా వున్నది. ఆమె మాదిరిగా మహిళలు సేవ చేయలేక పోయినా, ప్రజలకు సేవ చేయడానికి ఉత్సాహవంతులై ముందుకురావాలని కోరుతూ, ఆమె ఆత్మకు శాంతిని కలుగచేయాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

శ్రీమతి టి. అనసూయమ్మ (తంబళ్లపల్లె) :— అధ్యక్షా, కస్తూరిదేవిగారు తన సీటులో లేకపోవడము మహిళా సభ్యులకు ఎంతో తీరని లోటు, వెలితి కన్పిస్తున్నది. విచారమును కల్గిస్తున్నది. ఇంత చిన్న వయస్సులోనే 4 పసి బిడ్డలను వదిలి వెళ్లి పోయినది అంటే చాల బాధగావున్నది. 1948 లో క్విట్ ఇండియా

ఉద్యమ సందర్భములో వారి కుటుంబమంతా నెల్లూరు జైలులో వున్నప్పుడు వారి కుటుంబముతో నాకు స్నేహము ఏర్పడినది. ఆనాటి నుంచి ఈ నాటి వరకు గాంధీగారి అడుగుజాడలలో నడుస్తూ, కాంగ్రెసులో వున్న కొద్ది కుటుంబములలో వారి కుటుంబము ఒకటి. ఆమె ఇక్కడవున్న రెండున్నర సంవత్సరాలు సభ్యులందరితోను కలుపుకోలుతనముగానే వుంటూవచ్చినది. ఆ పసి బిడ్డలను భగవంతుడు చల్లగా చూడాలని, ఆమె ఆత్మకు శాంతిని కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆమె తండ్రికి, భర్తకు మా సానుభూతిని తెలియచేసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, శాసనసభ్యురాలు కస్తూరిదేవిగారు అకాలమరణానికి ప్రభుత్వము తెచ్చిన సంతాప తీర్మానముతో నేను ఏకీభవిస్తున్నాను. నా విచారమును ప్రకటిస్తూవున్నాను. దేశస్వాతంత్ర్యముకొరకు త్యాగము చేసిన కుటుంబములలో వీరిది ప్రసిద్ధిచెందిన కుటుంబమని చెప్పవచ్చును. ఈమె సుబ్రహ్మణ్యంగారి కుమార్తె అని తెలిసినమీదట ఈమె రాజకీయ విధానములు ఎట్లా వుంటాయిని పరిశీలించినమీదట బహుళ ఉత్తమ లక్షణాలు కలిగిన సుపుత్రిక అని అన్పించినది. సౌమ్యము, శాంతమును ప్రదర్శించినది. అతి నమ్రత కలిగిన శాసనసభ్యురాలు. అటువంటి సుపుత్రికను చూసి గర్వించేవారిలో నేను ఒకణ్ణి. ఆమె ఇంత చిన్న వయస్సులోనే మరణించడము చాల విచారకరమైన విషయము. అటువంటి స్త్రీ రత్నములు చాల అరుదుగా వుంటారని భావిస్తున్నాను. రాజకీయాలలో చిరకాలమునుంచి వుండి, పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆమె తండ్రిని ఈ మధ్య నేను చూసినప్పుడు నా హృదయము కరగిపోయినది. ఆమె కుటుంబము దేశానికి త్యాగముకొరకు పుట్టిన కుటుంబము. హాస్పిటల్‌లో ఆమెకు అవసరమైన రక్తము ఎక్కించివున్నట్లయతే మరణించి వుండేది కాదేమో. ఇటువంటి విషయాలలో ప్రభుత్వము కొంచెము ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసివుంటుందని నేను భావిస్తున్నాను. ఈమె మరణానికి నా హృదయపూర్వకమైన సంతాపాన్ని ప్రకటిస్తున్నాను.

శ్రీమతి ఇందిరాదేవి (తెనాలి) :— అధ్యక్షా, శ్రీమతి కస్తూరి జీవితాన్ని గురించి ఇచ్చట చెప్పవలసిన అవసరంలేదని భావిస్తున్నాను. ఆమె నిర్మలత్వానికి, నిరాడంబరానికి ప్రతిరూపము. ఎటువంటి కష్టాలయినా సహించేశక్తి ఆమెకుంది. శాంతం సహనం ఆమెకు పుట్టుకనుంచి వచ్చిన ఆభరణాలు. ఒక వయిపు ఎంత శాంత మూర్తో మరొకవయిపు తన నియోజక వర్గానికిగాని, ప్రజలకుకాని అన్యాయం జరిగితే ఆ అన్యాయం తీర్చడానికి కార్యదీక్షతో పనిచేసేది. ఆమెతో మాకు పరిచయము రెండున్నర సంవత్సరాలే అయినా ఆమెకు మాయందు గల ప్రేమ, అనురాగం మరువలేము. ఆమె బిడ్డలు తల్లిలేని వారయినారు. ఆమె కుటుంబానికి సానుభూతి చూపిస్తూ ఆమె ఆత్మకు శాంతికలుగ చేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

Mrs. M. Godfrey (Nominated Anglo-Indian) :—Mr. Speaker, Sir, it is with sorrowful heart today we have to speak of beloved friend and sister, Shrimathi Kasturi Devi. She was so closed to-dae that we feel her loss so great and it is difficult to say about it. I unity myself with the speakers and add to it that in amidst us, she was a source of consolation and comfort with her cheerful smile and pleasing calm manners. My community and I, would like to record and send to the bereaved family our heart felt condolences and we will always pray that she will enjoy enternal bliss in her.

Thanking you.

శ్రీ వి. పాలవెల్లి :—అధ్యక్షా, కస్తూరిదేవి మరణం నాకు చాల విచారాన్ని కలుగచేసింది. ఆమె అసంబ్లీలో పరిచయం ఏర్పడినప్పటినుంచి నిరంతరం కలకల్లాడే ఆమె ముఖం, శాంతం నడత సౌమ్యం వినమ్రత ఆమెకు పెట్టిన ఆభరణాలు. ఏ విషయమయినా ఆమె నమ్మిన విషయాలు బాగా వాదించి సాధించే వరకూ వదిలేవారుకాదు. ఏదయినా సహాయం కావలసివచ్చినా అది దీక్షతో పట్టుదలతో చేసేవారు వారు ముఖ్యంగా హోమియో కాలేజి గురించి చేసిన కృషి అత్యంత ప్రశంసనీయం. ఈ సందర్భంలో నేను ఒకటి రెండు సారులు వారిని కలియడం జరిగింది. మా ప్రాంతంనుంచి కొంతమంది అభ్యర్థులను పంపిస్తే ప్రిన్సిపాల్ గారికి వారు పాలవెల్లిగారి కేండిడేటు మీరు వారికి సీటివ్వాలని చెప్పి మళ్ళీ మీ అబ్బాయికి సీటువచ్చింది చేరినారా అని అడిగేవారు, అటువంటి పరోపకారి. వారు స్వాతంత్ర్యసమరంలో పోరాడిన ఉన్నత కుటుంబానికి చెందిన వ్యక్తి. వారి తండ్రిగారితో నాకు పదిసంవత్సరముల పరిచయము. వారు హిందీలో పట్టభద్రులు, హిందీ చక్కగా మాట్లాడగలరు. ఇంత పిన్న వయస్సులో ఆమె మరణం తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా కస్తూరిదేవిగారి మరణం చాల విచారం కలిగించింది. వారిది దేశభక్త కుటుంబం. ఆమెలో మూర్తీభవించిన లక్షణాలు దానికి ప్రతీకం ముఖ్యంగా గాంధీజీ దండి సత్యాగ్రహంలో పాల్గొన్న ముఖ్యులలో వారి తండ్రిగారు ముఖ్యులు. గాంధిగారి సిద్ధాంతాలు వారి ఆశయాలు వారి కుటుంబం క్రమక్రమంగా అభ్యసిస్తూ వచ్చింది. సుబ్రహ్మణ్యంగారు తెరచిన ఆశ్రమంలో పెరిగి పెద్దదయి గాంధీజీ ఆశించిన ఆశయాలు క్రమంగా అమలులోపడి అన్ని ఉద్యమాలలోను వారి కుటుంబం త్యాగం చేసింది. స్వాతంత్ర్యోద్యమంలోకూడ పాటుపడుతూ ఉండేవారు. అనేక సభలలో వారితో కలిసి నాకు మాట్లాడడం సంభవించింది. ఆమె శాంతంగా ఉండేది. అవసరమయితే పట్టుదలగా ఉండేది. ఆమె జాతీయభాష అభ్యసించినా, హరిజనసేవ చేసినా కుటీర పరిశ్రమలపట్ల అభిమానమున్నా ఇవన్నీ గాంధీజీలో ప్రతీకంగా నిలచిన సూత్రాలు. మన శాసనసభలో మద్యపాన నిషేధం చర్చకువచ్చినప్పుడు ఆమె ప్రకటించిన భావాలు మరువరానివి. మహిళలలో కార్యకర్తలు చాల తక్కువగా ఉన్న సమయంలో పనిచేసే మహిళ నడివయస్సులో ఆకస్మికంగా మరణించడం విచారించదగ్గ విషయం. వారి ఆత్మకు శాంతి కలుగాలని ప్రార్థిస్తున్నాను.

ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియ జేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశ పెట్టిన యీ సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. శ్రీమతి కస్తూరిదేవిగారిని గురించి చెప్పాలంటే, అది చర్విత చరణంగా ఉంటుంది. ఆమె ముఖ్యంగా గాంధీయవాదిని, దేశభక్తురాలు, నిరాడంబర వ్యక్తి. ఆమె గత 21/2 సంవత్సరాలలో మాత్రమే కాకుండా, అంతకు 21/2 సంవత్సరాల క్రితమే నాకు పరిచయం జరిగి నప్పటినుంచి ఆమె చేసేటటువంటి సంఘసేవ. సమాజసేవ చాలా ప్రశంసనీయమైనటువంటిదని చెప్పడానికి సందేహంలేదు శాసనసభ్యురాలుగా ఆమె ఎప్పుడు మాట్లాడినా, తన నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలనుగురించి మాట్లాడుతు ఉండడంమాత్రం నేను విన్నాను. ముఖ్యంగా మద్యపాన నిషేధం గురించి సంతకాల సేకరణ సందర్భంలో ఆమె వెలిబుచ్చినటువంటిదానికి, నమ్మినటువంటి దానికి కట్టుబడి ఉండడంలో ఆమెకు ఆమె సాటి అని చెప్పడానికి సందేహం లేదు. అట్లాంటి దేశభక్తురాలు, సంఘసేవాపరాయిణి మనకు దూరంగా అయినందుకు మిగుల విచారిస్తూ, వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియ జేస్తూ పవిత్రమైనటువంటి ఆమె ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని కోరుతున్నాను. ఇక్కడ కొంతమంది సభ్యులు ఆమె చికిత్స విషయంలో అనుమానాలు వెలిబుచ్చారు. నిన్నగాక మొన్న పార్టీ మీటింగులో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఆమె చికిత్స విషయంలో ఏలాంటి లోటుపాట్లు జరగలేదని, రక్తం పోతూవున్నకొలదీ రక్తము ఇవ్వడం జరిగిందని, హాస్పిటల్‌లో ఎలాంటి లోటు జరగలేదని వారు చెప్పారు. కాబట్టి ఆమె చికిత్స విషయంలో ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేదని మనవిచేస్తూ, ముఖ్యంగా బాలింత జబ్బుల విషయంలో, ఈ జబ్బులు భవిష్యత్తులో ఎవరికీ కలుగకుండా కావలసినటువంటి అధునాతన చికిత్సలేమైనా ఉంటే అవి కనిపెట్టి ఏర్పాటుచేయాలని. ఇందుకుతగిన చర్యలు తీసుకొని పరిశీలన చేయవలెనని ప్రభుత్వానికి మనవిచేస్తూ పవిత్రమైన ఆమె ఆత్మకు శాంతి పరమాత్ముడు ఒసంగుగాకయని ప్రార్థిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

Mr. Deputy Speaker :—I associate myself with the feelings expressed by the Members of the House on demise of Srimati Kasturi Devi. We have nothing but to express our deep concern over her sad and sudden demise.

The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Smt. M. Kasturi Devi, Member, Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the Members of the breaved family."

The motion was adopted NEM CON, all members standing in silence for two minutes.

re ; DEMISE OF SRI N. SREENIVASA RAO, FORMER M. L. A.

Sri P. V. Narasimha Rao : -Sir, I beg to move :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Namburi Srinivasa Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, నంబూరి శ్రీనివాసరావు సుప్రసిద్ధులైన దేశభక్తుడు, కార్యకర్త, కళాకారుడు, మనలో చాలామందికి స్నేహితుడు, హితుడు. 1981 ఉప్పు సత్యాగ్రహంతో ప్రారంభించి ఆయన పాల్గొనినటువంటి అనేక ఉద్యమాలు ఉన్నాయి. కొంతకాలము కమ్యూనిస్టుపార్టీలో కూడా ఆయన ఉంటూవుండేవాడు. ముఖ్యంగా సాహిత్యరంగంలో కవితారంగములో చాలా అభిరుచి గలిగి అభినివేశాన్ని కనపరచినటువంటి వ్యక్తి. ఆయన శ్రీకథ అంటూ చెప్పిన కథలు చాలామంది విన్నారు. చాలామంది ప్రశంసించారు. అంతేగాక ఎంతో సంస్కారం గలిగిన వ్యక్తి. మరి ఆయన చాలా పుస్తకాలుకూడా వ్రాసినాడు. అలలు, శ్రీనివాస పద్యమంజరి, జగుభేరి, జయపతాక మొదలైనటువంటి ఖండకావ్యాలన్నీ రచించి చాలా పేరెన్నికగన్నటువంటి వ్యక్తి. అతను హఠాత్తుగా ఇటీవలనే మరణించడం సంభవించింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో ఆయన ఒక Organising Secretary గా కూడా పని చేసినాడు. ఆయన చనిపోతాడని అనుకోలేదు. ఇటీవల జరిగిన Andhra Pradesh Sangeetha Academy re-constitutionలో ఆయనను ఒక సభ్యుడుగా వేయవలెనని అనుకొన్నటువంటి సందర్భంలో అగస్మాత్తుగా ఆయన మరణించడం జరిగింది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని నేను యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. దీనిని అందరు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ వి. పాలవెల్లి :—అధ్యక్షా, మాజీ శాసనసభ్యులు శ్రీ నంబూరి శ్రీనివాసరావుగారి అకాల మరణం గురించి నరసింహారావుగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. స్వాతంత్ర్య సమరయోధుడుగా, కార్యకర్తగా, రచయితగా, అంతేగాక చక్కగా మధురమైన కంఠముతో పాటలుపాడి దేశాన్ని ఉత్తేజపరచిన వాగ్గేయకారునిగా అతనిని మనం మరచిపోలేము. అనేక రంగాలలో కృషిచేసి, సేవచేసి, బాగా ప్రజల మన్ననలను పొందినటువంటివారు. వారియొక్క మరణానికి సంపూర్ణంగా నా తరపున, మా పార్టీతరపునకూడ సానుభూతి తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో శ్రీనివాసరావుగురించి మిత్రులు చెప్పినట్లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం, లోగడ కమ్యూనిస్టుపార్టీతోకూడ సంబంధాలు కలిగియుండటం అందరికీ తెలుసు. శ్రీనివాసరావు కవిగా, ఇక్కడ శాసనసభ్యునిగా తన కళను ఇతరులకు వినిపిస్తూ మంచి వక్తగాకూడ ఆయన రాణించాడు. వారు ఇంకా కొంతకాలం మన దేశానికి అవసరమైన వ్యక్తి. వారు అకాలంగా మరణించడం మనకు లోటుగా భావించవచ్చును. ఈ సందర్భంలో మంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మా

నాన్ని బలపరుస్తూ వారి కుటుంబ సభ్యులకు నా తరఫున మా పార్టీ తరఫున హృదయపూర్వక గాఢ సంతాపాన్ని అందజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాపతీర్మానంతో మా పార్టీ తరపున ఏకీభవిస్తూ శ్రీనివాసరావుగారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నంబూరి శ్రీనివాసరావుది మా జిల్లా. ఆయన ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజానీకాన్ని సిరికథలు చెప్పడం ద్వారా ఉత్తేజపరచిన వ్యక్తి. ఆయన మరణం చాల బాధ కలిగించింది. ఈ తీర్మానంతో ఏకీభవిస్తూ నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, నంబూరి శ్రీనివాసరావు తోటి దాదాపుగా 30 సంవత్సరాల సన్నిహిత సంబంధం ఉన్నది. అతను కాంగ్రెసు ఉద్యమంలో ఉన్నాడు; కమ్యూనిస్టుపార్టీ ఉద్యమంలో ఉన్నాడు; తరువాత కాంగ్రెసు ఉద్యమంలో ఉన్నాడు. అందరూ హరికథలు చెబుతుంటే, ఇతను సిరి-కథలు చెబుతానని చెప్పేవాడు. వారు 'హరి' కావాలని చెప్పుకొంటున్నారు, నేను బీదవాడిని గనుక 'సిరి' కావాలని సిరి-కథ చెబుతున్నానని చెప్పేవాడు. వేలకొలది జనాన్ని ఉర్రూతలూగించి, మంచి కవిత్వ ధోరణిలో చెప్పడం, పాడటం, ఆడటం, నాట్యం చేయడం చేసేవాడు; బుర్ర కథలు చెప్పేవాడు. మిమిక్రీ చేయడంలో మొనగాడు. మిత్రులందరికి జ్ఞాపకం ఉండియుండవచ్చు. చీఫ్ మినిస్టరు బ్రహ్మానందరెడ్డిగారి జన్మదినోత్సవంనాడు అందరం వచ్చాము. బ్రహ్మానందరెడ్డిగారికి ఒక habit ఉన్నది. అసెంబ్లీలో ప్రశ్న అడిగితే ఆయన జవాబు చెప్పలేకపోతే అటూయిటూ తలకాయ తిప్పి యివాళ కాకపోతే రేపు అడగమని చెబుతారని అదంతా action చేసి చూపించేటప్పటికి బ్రహ్మానందరెడ్డిగారే అది చూచి నవ్వు ఆపుకోలేక వెళ్ళిపోయారు! ఆ విధంగా శ్రీనివాసరావు జనాన్ని రంజింపచేయడంలో ఆవేశ పూరితులను చేయడంలో, కార్యక్రమాలు నేర్పుగా నడపడంలో, మాటలతో వీరావేశం ఎత్తించడంలో ఆయనలాంటి మనిషి దొరకడం కష్టం అనిపిస్తుంది. బీద కుటుంబంలో పుట్టాడు; బీదలకోసం, కృషి చేశాడు. శాసన సభ్యుడయినాడు. మనతో బాటున్నాడు. అతను మరణించాడని తెలిసినప్పుడు చాల బాధ కలిగించింది. నేను వ్యక్తిగతంగా కూడా బాధపడుతూ నా సానుభూతిని ఆయన కుటుంబానికి తెలియజేస్తున్నాను.

శ్రీ బి. వి. రమణయ్య :— అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రతిపాదించిన యీ సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరపున బలపరుస్తున్నాను. శ్రీనివాసరావుగారు చాల నికృష్టమైన జీవితం అనుభవించి సమాజంలో వెనుకబడిన ప్రజల కోసం నిర్విరామంగా గత మూడు దశాబ్దాలుగా సేవ చేశారు. గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లు ఆయన ఉన్నత భావాలతో సాంఘిక ఆర్థిక రంగాలలో తీసుకురాగలిగిన మార్పుకోసం సిరి కథలద్వారా చెప్పి ప్రజలను అనేక శక్తులతో

రంజింపజేసి కార్యోన్ముఖులను చేయడంలో చాల కృతకృత్యులయినారు. రాజకీయ, సాంఘిక సేవ కార్యకర్తగా ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని చెప్పి సమాజంలోని అట్టడుగు వర్గాలకోసం నిర్విరామంగా కృషి చేసిన వ్యక్తిని మనం కోల్పోవడం మాజీ సాసన సభ్యునిగా ఈ సభలో, ఆంధ్రదేశంలో సమాజ సంక్షేమ కార్యక్రమాలలో సాంఘిక సేవా కార్యకర్తగా పని చేసిన ఆయనకు ఋణపడి యున్నామని నేను హృదయపూర్వకంగా భావిస్తూ, వారు ప్రతిపాదించిన యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగాను, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేయవలసినదిగాను మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, శ్రీ నంబూరి శ్రీనివాసరావుగారు తూర్పు గోదావరి జిల్లాకు చెందినటువంటి కార్మికవర్గ కుటుంబంలో పుట్టిన ఉత్తమ ప్రజా సేవకుడు. ఆయనను మొదట కలవడం—నేను ఇంగ్లండునుంచి వచ్చి శ్రామిక వర్గంమధ్య పనిచేసిన రోజులలో నాకు సహచరుడుగా ఉండే భాగ్యం నాకు కలిగింది. సాహిత్యంలోను, సేవా రంగంలోను కార్మికవర్గ అభ్యున్నతి యడలను, వీరు చాల ఉత్తమ భావాలు కలిగిన వ్యక్తి. అయితే వీరు ఉపన్యాసం యిచ్చేటప్పుడు ప్రజలను రంజింపచేయగలరు, వారిలో రౌద్రాన్నికూడ లేవనెత్తగలడు. 1939 సం॥ లో సమ్మె రోజులలో ఉపన్యాసం యివ్వమని చెప్పినప్పుడు, కొద్ది నిమిషాలలో police firing తప్పిపోయింది. Police firing రావడానికి తన ఉపాన్యాసాన్ని ఉపయోగించాడు, Police firing ఆపటానికికూడ అదే ఉపయోగపడింది. కనుక ప్రజల సేవలో ప్రజల మనోభావాలను అవగాహన చేసుకొనుటలో చాల చిన్న వయస్సులోనే పేరు సంపాదించాడు. దురదృష్టవశాత్తు 1955 వచ్చేటప్పటికి కాంగ్రెసు యీయనను పాడుచేసింది. కాంగ్రెసు యీయనను తనలోకి యిముడ్చుకొన్నది. అంతటితో యీయనయొక్క కార్మిక ఉద్యమ లక్షణాలు పోయాయని నేను భావిస్తున్నాను. పోతే ఆయన M L A అయినాడని ఒక విధంగా గర్వించవచ్చును. అయితే కాంగ్రెసు ఆయన అవసరాన్ని అంతటినీ తీసుకొని తదుపరి విడిచిపెట్టింది; ఆయన రక్తాన్ని, మాంసాన్ని అంతటిని పీల్చిసి విడిచిపెట్టింది. తదుపరి ఆయన జీవితయాత్ర చాలించివేశారు. ఈయన జీవితం ఒక విధంగా రాజకీయ గుణపాఠం నేర్పే విధంగా ఉన్నది. అయినప్పటికీ యిటువంటి మిత్రుడిని కోల్పోవడం మన మందరం విచారిస్తాము. ప్రభుత్వం పెట్టిన యీ సంతాప తీర్మానంలో నేను హృదయపూర్వక విచారాన్ని ప్రకటిస్తున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ నంబూరి శ్రీనివాసరావు గురించి కొన్ని మాటలు చెప్పవలసియున్నది. శ్రీనివాసరావు నాకు బాల్యంనుంచి తెలిసినవాడు. ఇద్దరం కలసి ఒకే ఎలిమెంటరీ స్కూలులో చదువుకొన్నాము. రాజకీయ రంగంలోకి వచ్చిన తరువాత కొంత కాలం ఆయన కమ్యూనిస్టు పార్టీలో పని చేశాడు. తరువాత జ్ఞానోదయం కలిగి కాంగ్రెసులోకి వచ్చాడు. సి. వి. కె. రావుగారు చెప్పినట్లు ఆయనను కాంగ్రెసు మాత్రం పాడు చేయలేదు.

పాడుచేసింది కమ్యూనిస్టు పార్టీయే అని చెబుతున్నాను. ఆయన కమ్యూనిస్టు పార్టీలో ఉన్నప్పుడు ఎంత బాధపడ్డారో, ఎంత కష్టపడ్డారో అందరికీ తెలుసు. తిండి తిప్పలు లేకుండా, గ్రామాలలో తిరిగి, కమ్యూనిస్టులకు ప్రచారంచేసి తను, తన కుటుంబం బాధపడిన విషయం తెలుసు. జ్ఞానోదయము కలిగిన తర్వాత వారు కాంగ్రెసులోకి రావటం జరిగింది. ఎం. ఎల్. ఏ. కావటం జరిగింది. నంబూరు శ్రీనివాసరావుగారు కవి, గాయకుడు. నుంచున్న వాడు నుంచున్నట్లుగా పద్యం చెప్పమంటే చెప్పగలిగిన శక్తి కలిగినవారు. నాట్య రంగంలో వీరి కుటుంబానికి చాలా ప్రావీణ్యత ఉన్నది. వారు హరికథలు చెప్పేటప్పుడు ఒకేసారి సంతోషము, ఒక నిమిషంలోని విచారం మార్పుచేసి చూపించే శక్తి కలవారు. కాంగ్రెసు ఆర్గనైజేషనులో పని చేసినటువంటి గొప్ప వ్యక్తి. కాంగ్రెస్ ఆర్గనైజేషను ఏ ఎలక్షన్ జరిగినా, ఎక్కడ కష్టం ఉన్నా, ప్రజలకు ఇది కావాలి నీవు వెళ్లి పని చేయాలంటే, ఆ పిలుపు అందుకొని ఆ క్షణంలోనే బయలుదేరివచ్చి అక్కడ పనిచేసినటువంటి వ్యక్తి. శ్రీనివాస రావుగారు హరిజనులలో పుట్టి హరిజనులకు చాలా సేవ చేసినవారు. అటువంటి వారు పోవటంవల్ల హరిజన జాతికే తీరని నష్టం కలిగిందని చెప్పటంలో అతిశయోక్తి లేదు. వారి మరణానికి నా సంతాపాన్ని తెలియచేస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు :—అధ్యక్షా, కీర్తిశేషులైన నంబూరి శ్రీనివాస రావుతో నాకు చాలా కాలంగా పరిచయం ఉంది. ఆయన పుట్టుక జన్మ స్థానం కృష్ణా జిల్లా బండారుగూడెం అనే గ్రామం. తరువాత ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో సెటిల్ అయినప్పటికీ, ఆంధ్రదేశంలో ఎక్కడ పర్యటన చేసినా, మొట్ట మొదట తన జన్మ స్థానాన్ని గుర్తు చేసుకొనే వారు ప్రతి ఉపన్యాసంలో కూడ. ఆయన చాలా చక్కగా మాట్లాడే వారు. వేలాది ప్రజలు కూడిన సమూహాన్ని తమ ఉపన్యాసంతో ఆకర్షించే వారు. అన్నిరకాల రుచులు కలిగిన వారిని ఆకర్షించేవారు, వారు చక్కని ఉపన్యాసకులు. కొన్ని ప్రత్యేకతలు వారిలో ఉన్నవి. మనిషి ఎంత పొట్టో భావాలు అంత ఉన్నతంగా ఉండేవి. ఎక్కడయినా అస్పృశ్యత పాటించబడుతున్నట్లు వారి దృష్టికి వచ్చినపుడు చాలా నిశితంగా సభలో దానిని ఖండించేవారు. ఎంతో చైతన్యం సమాజంలో తీసుకు వచ్చేవారు. అటువంటి కార్యకర్తలు, క్రమక్రమేణా తగ్గుతున్నారనుకొనే రోజుల్లో వారు ఆకస్మికంగా మరణించటం చాలా దురదృష్టకరమైన విషయము. ఆయన ఒకవేళ పార్టీ మారినప్పటికీ తన ఆవేశాన్ని కోల్పోలేదు. ఆయన తన సిద్ధాంతాన్ని కోల్పోలేదు. చైతన్యరహితమైన స్థితిని చైతన్యవంతం చేయగలిగిన పరిస్థితులను ఆయన ఏనాడు మర్చిపోలేదు. సి. వి. కె. రావు గారు కాంగ్రెసులోకి వచ్చిన తర్వాత వారి కార్మికోద్యమ స్వభావం పోయిందేమోనని అనటం భాగా లేదు, బహుశా సి. వి. కె. రావుగారు వారిని అధికంగా ప్రేమించటం వారు అట్లాంటి భావం వ్యక్తం చేశారేమో గాని, శ్రీనివాసరావు

గారు కాంగ్రెసులో ఉండికూడ కార్మికోద్యమం పట్ల తమ శక్తిని విజృంభింప చేశారు. వారు కాంగ్రెస్ వాదిగా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పర్యటన చేసి నపుడు ప్రతి సభలో తమ శక్తిని భావాలను కార్మిక ఉద్యమాన్ని, కార్మికశక్తిని పెంపొందింపజేయటానికి, సంఘటితపర్చటానికి ఉపయోగపడేటట్లు చేసేవారు. ఇది నేను వారితో నాకు వున్న సహచర్యంబట్టి-అనేక సభలలో నేను వారితో కలిసి మాట్లాడిన స్వానుభవంబట్టి చెబుతున్నాను. అట్టి ఉత్సాహవంతులు, చైతన్య దీప్తికలవారు, సంఘంలో యింకా హెచ్చుకాలం పనిచేసి సేవచేయగలిగినవారు ఆక స్మికంగా మరణించటంవల్ల నా సంతాపాన్ని వెల్లడిస్తున్నాను. వారు చివరకు పేదవాడుగానే మరణించారు. వారు మరణించిన రోజున ఆయన దగ్గర పైస లేకపోతే ఆ రోజున చీఫ్ మినిస్టరుగారు విజయవాడ వచ్చినపుడు వారిని చూడ టానికి వెళ్ళినపుడు వారు ఇచ్చిన కొద్ది పరిహారమే వారి భౌతిక దేహాన్ని తీసుకు పోవటానికి ఉపయోగపడింది. శ్రీనివాసరావుగారి ఆత్మకు శాంతి కలుగ జేయా లని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను.

శ్రీ వి. కూర్మయ్య :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. శ్రీనివాసరావును నేను చిన్నప్పటి నుండి ఎరుగుదును. నాకు దగ్గర బంధువుకూడ. ఆయన పుట్టిన గ్రామం నూజి వీడు తాలూకా బండారుగూడెం గ్రామం. మొట్టమొదట ఆయన కాంగ్రెస్ వాదియే. కళావెంకటరావు రామలింగరాజుగార్ల ఆధ్వర్యంక్రింద తూర్పు గోదా వరి జిల్లా రాజోలు తాలూకాలో కృషిచేసిన తరువాత, కాకినాడలో కార్మిక ఉద్యమాన్ని బలపర్చటానికి ఎక్కువగా కృషిచేశారు. ఆదే సందర్భంలో మన సి. వి. కె. రావుగారికి వారికి పరిచయం ఏర్పడింది. ఆయన కాంగ్రెస్ వాదిగా, కమ్యూనిస్టుగా ఆరు సంవత్సరాలు జైలులో ఉన్నారు. అంతవరకు ఆయన నాలుగవఫారం వరకు చదవగా, జైలుకు వెళ్లినతర్వాత అక్కడ ఇంగ్లీషు భాషను చాలా అభివృద్ధి చేసుకొని దాంట్లో మాట్లాడటం నేర్చుకొన్నారు. వారి కుటుంబము మొట్టమొదటినుండి కూచిపూడి కుటుంబాలతో పోటీచేసినకుటుంబము. కూచిపూడి నాటకాలలో వారు అభినయం, నాట్యం రౌద్రం కలుగజేసిన రోజుల్లో శ్రీనివాసరావుగారి తాతలు తండ్రులు కూచిపూడివారికున్నంత పేరుతో ఆంధ్ర రాష్ట్రంలో హరిజనులలో అటువంటి రౌద్రాన్ని దుఃఖాన్ని కలుగజేసి కూచిపూడి వారికి తాము ఏమీ తగ్గిపోమనే భావంతో అంత ధైర్యంతో నాటకాలు ఆడారు. ఇప్పటికీ వారి కుటుంబంలో నాటకకారులు ఉన్నారు; కవులు ఉన్నారు. అందరు హరికథలు చెబుతుంటే, శ్రీనివాసరావుగారు హరికథలకు వ్యతిరేకంగా హరి జనుల కష్టాలు బాపటంకోసం, కార్మికుల కష్టాలు బాపటంకోసం సిరికథలను తయారుచేసి ఒక చరిత్రనే సృష్టించారు. ఆయన కవి, గాయకుడు, గ్రంథకర్త, వైద్యుడు. ఈ వృత్తులతో ఉంటూ ఆయన ప్రజలకు ఎంతో సేవచేశారు. హరి జనులలో అంటువంటి వ్యక్తి దొరకటం చాలా కష్టం. హరిజనులలో నేకాకుండా, కాంగ్రెస్ కార్యకర్తలలో కూడ అటువంటి వ్యక్తి సిన్సియర్ వ్యక్తి ఎట్టి -

భయంలేకుండా కృషి చేసేవారు ఎవరూ లేరు. బ్రహ్మానంద రెడ్డిగారుగాని, సంజీవ రెడ్డిగారుగాని తప్పులు చేసినపుడు వారికి స్పష్టంగా చెప్పటం, వ్రాయటం చేసిన సందర్భాలు ఉన్నవి. శ్రీనివాసరావుగారు ప్రధానమంత్రి దగ్గరదాకా వెళ్లి హరిజనులకు జరుగుతున్న కష్టాలను, నష్టాలను విపులంగా చెప్పి — వారిద్వారా కాంగ్రెస్‌కు ఆదేశాలు ఇప్పిస్తూ ఉండేవారు. అట్టి శ్రీనివాసరావుగారి అకాల మరణానికి ప్రభుత్వం పెట్టిన సంతాప తీర్మానంతో నేను ఏకీభవిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలుగజేయవలెనని భగవంతుని ప్రార్థిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :— అధ్యక్షా, శ్రీ నంబూరి శ్రీనివాసరావు కృష్ణా జిల్లా బండారుగూడెంలో జన్మించారు. కాని మా ఏలూరు పట్టణంలో ఆయన జీవితం చాలాభాగం గడిచింది. చివరికి అసువులు బాసిందికూడ అక్కడే. అందుచేత నాకు సన్నిహిత సహచరుడుగా అనుచరుడుగా కలిసి మెలిసి సోదరులుగా రాజకీయాలలో మెలిగాము. అతనిదగ్గర ఎన్నో నేను నేర్చుకోవడం కూడ జరిగింది. ఆయన కేవలం కాంగ్రెస్ కార్యకర్త మాత్రమే కాదు. గొప్ప ఉపన్యాసకుడు. సిరికథలు అని క్రొత్తగా కని పెట్టినవాడు. చాలమంది రాజకీయ విద్యాలయాలు నడిపినటువంటి రోజులలో ఆయన రాజకీయ విద్యాలయంమాత్రమే కాకుండా డిక్కీ కథలు, సిరికథలు హరికథలు మొదలైన వాటిని అనేకం ఏలూరులోను, యితర జిల్లాలలోను పెట్టి మొత్తం ఆంధ్ర రాష్ట్రం చిత్తూరునుంచి శ్రీకాకుళంవరకు పర్యటన చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా యిటీవల ఆయన చాల బాగా ఆర్గనైజ్ చేసినటువంటి మంచి దిట్టమైనటువంటి, కరుకైనటువంటి కాంగ్రెస్ కార్యకర్త. మొట్టమొదట 1931 సంవత్సరంలో ఉప్పుసత్యాగ్రహములో పాల్గొని కారాగార క్లేశాలను అనుభవించినారు. మితవాద భావాలకు గురై కమ్యూనిస్టు పార్టీలో చేరి కమ్యూనిస్టు పార్టీ పాలసీలు నచ్చక మళ్లీ కాంగ్రెస్‌లో ప్రవేశించి కాంగ్రెస్‌కోసం దానియొక్క అభివృద్ధికోసం కృషిచేసి, సామ్యవాద సమాజాన్ని తీసుకురావాలి, అభ్యుదయ పథానికి తీసుకువెళ్ళాలి అని ఆశించినవాళ్లలో అతను అగ్రగణ్యుడు. కాంగ్రెసు కార్యకర్తలలో చాల కరుకైనవాడు. తన మాదిరిగా అనేకమందిని ఉఱ్ఱూతలూగించే ఉపన్యాసకులుగా తయారు చేసినటువంటివాడు. ఎట్లాంటి సభ అయితప్పటికీ ఆ సభలో పండితులు ఉండనివ్వండి, పామరులు ఉండనివ్వండి, ఎట్లాంటివారు ఉన్నప్పటికి కూడ సభను ఆకట్టుకొనేటటువంటి శక్తి కలిగినటువంటివాడు. చిన్న చిన్న సమావేశాల లగాయతు పెద్ద మహా సభల వరకు అతను ఆర్గనైజ్ చేయడమే కాకుండా గొప్పగా ఉపన్యసించి ప్రజలను ఆకట్టుకొని తనవైపుకు త్రిప్పుకొనేటటువంటి ఒక మంచి కాంగ్రెసు కార్యకర్త. ఇట్లాంటి కాంగ్రెసు కార్యకర్త పోవడం హరిజనులకు మాత్రమే లోటు. కొంతమంది అన్నారుగాని కేవలం హరిజనులకు మాత్రమే కాదు హరిజనులు, గిరిజనులు అన్ని వర్ణాలు కలిగినటువంటి కాంగ్రెసుకు చాల తీరని నష్టం. వారియొక్క మరణానికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, దుఃఖసాగరంలో వున్న వారికుటుంబానికి నాయొక్క గాఢమైనటువంటి సానుభూతి తెలుపుతున్నాను. అటువంటి కాంగ్రెసు కార్యకర్తలు అనేకమంది, మిత్రులు భాస్కర

రావుగారు చెప్పినట్లు, చనిపోయేనాటికి అస్థిపాస్థులు బహుకొద్దిగా ఉంటున్నాయి. వీరికిపొలం ఏదో ఉన్నప్పటికి, రాజకీయబాధితుడుగా కొల్లేటిలో ఈ రోజులలో మునిగి పోయి, వేసవికాలంలో నీళ్ళు దొరకనటువంటిది యిచ్చారు. అది ఎందుకు కొర గానటువంటిది. ఉండడానికిమాత్రం పేరుకుఉన్నది. రాజకీయబాధితులవిషయంలో సానుభూతితో పరిశీలన చేస్తామని హామి యిచ్చిన రెవెన్యూ శాఖామాత్యులు శ్రీనివాసరావుగారి కుటుంబాన్ని గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశీలించి రాజకీయ బాధితుడైన అతని కుటుంబానికి మంచి భూమినిచ్చి కావలసిన సహాయం చేస్తారని ఆ పసిబిడ్డలకు ఏదో ఒక రకమైన ఉపాధి కల్పిస్తారని నేను ఆశిస్తూ వారి యొక్క ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఇ. పాడపల్లి (తాళ్లరేవు) :—అధ్యక్షా, నంబూరి శ్రీనివాసరావు గారిని గురించి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఆయన గురించి రెండు విషయాలు చెప్పాలి అనుకుంటున్నాను. ఆయన కృష్ణా జిల్లాలో బండారులంకలో పుట్టినప్పటికీ అక్కడ ఎనిమిదవ తరగతి వరకు రాజమండ్రిలో న్యాపతి సుబ్బా రావు పంతులుగారి దయతో చదువుకొన్నారు. జయభేరి పత్రికలో చేరి ఆయన కొంతకాలం పని చేశారు. రాత్రి పాఠశాలలో చదువు అభివృద్ధి చేసుకొని లేబర్ ఉద్యమంలో తిరుగుతూ నా దగ్గర అధికంగా చదువుకోడానికి రామచంద్రాపురం వచ్చారు. అక్కడే తబ్బిళ్ల పద్దయ్యగారు అనే ఆయన ఆయనకు సహాయంచేసి రామచంద్రాపురంలో పెండ్లి చేశారు. మొట్టమొదట కళా వెంకటరావుగారి దయవల్ల కాంగ్రెసులో ప్రవేశించారు. కాంగ్రెసునుంచి కమ్యూనిష్టు పార్టీలోకి వెళ్ళడం, సి. వి. కె. రావుగారి, కొల్లిపాటి పట్టాభిరామయ్యగారి ప్రోద్బలం వల్ల ఉద్యమం పెద్దదిగా చేయడం, తిరిగి కాంగ్రెసులోకి రావడం, వేముల కూర్మయ్య గారి దయవల్ల నైపుణ్యత సంపాదించి నిమ్న జాతులకు ఎక్కువ పని చేయడం జరిగింది. ఆయన ఆది ఆంధ్రలో వైష్ణవ కులస్థులు. ఆయన చదువుకొన్న తరువాత అన్ని కళలలో ప్రవేశం సంపాదించి బుఱ్ఱకథలు, సిరికథలు, హరికథలు చెప్పడంలో నాయంతవాడు లేడనిపించేటంత నైపుణ్యత నిమ్న జాతులలో సంపా దించాడు. అగ్రజాతులలో కూడ ఆయన మీద పోటీ చాల తక్కువగా ఉండేది. అలాటి వారు చనిపోవడం చాల విచారకరం. ఇదివరకు ఓల్డ్ ఏజ్ పెన్షన్ యిచ్చారు. ఆయన చాల వెనుకబడిన తరగతికి చెందినవారు. ఆర్థికంగా ఆయన కుటుంబానికి ప్రభుత్వంవారు సహాయం చేయవలసిన బాధ్యత ఉన్నది. అలా చేస్తారని నేను ఆశిస్తున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతి తెలియ జేస్తున్నాను.

Mr. Deputy Speaker :— I fully associate myself with the motion moved. I request the hon. Members to stand for a minute in silence.

Mr. Deputy Speaker :— The question is:

" This House places on record its deep sense of sorrow at the demise of Sri Namburi Srinivasa Rao, former member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Deputy Speaker :— I fully associate myself with the sentiments behind the Motion and also the observations of the members.

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri C. V. Suryanarayana Raju, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted Nem Con, all members standing in silence for two minutes.

re : DEMISE OF SRI P. N. APPA RAO FORMER M. L. A.

Sri P. V. Narasimha Rao : Sir, I beg to move :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri P. N. Appa Rao, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr Deputy Speaker :—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, శ్రీ నరసింహప్పారావుగారి మరణము వలన మనలో చాలా మందిమి ఒక సన్నిహితుడైన మిత్రుని కోల్పోయినామని చెప్పడానికి నేనెంతో విచారిస్తున్నాను. ఆయన చీపురుపల్లి తాలూకాలో 1919 వ సంవత్సరంలో జన్మించారు. తరువాత వారి కుటుంబమువారు పాలకొండకు వచ్చి అక్కడ సెటిల్ అయినారు. చాలా చిన్న వయస్సులోనే ఆయన కాంగ్రెసు ఉద్యమములో పాల్గొన్నారు. ఆ తరువాత, తాలూకా బోర్డు, జిల్లాబోర్డు మెంబరుగా రెండు మూడు టరమ్స్ వరకు కూడా ఆయన ప్రజలకు సేవ చేశారు. 1942 ఉద్యమములో ఆయన దాదాపు రెండు సంవత్సరాలవరకు జైలులో కూడా వున్నారు. 55 లో ఆయన మన ఆంధ్రప్రదేశ శాసనసభకు ఎన్నిక అయి, ఏడు సంవత్సరాల వరకు మెంబరుగా యిక్కడ వున్నారు. తదుపరి టి. టి. డి. బోర్డు అధ్యక్షులుగా కూడా ఎన్నిక అయ్యారు. ఆ పదవిలోనే ఆయన తిరుపతిలోనే మరణించడం జరిగింది. వ్యక్తిగతంగా చాలా సౌమ్యుడు, మంచి వారు. సద్గుణమూర్తి. ధీరుడు, అంతేగాక, భగవద్భక్తిలో చాలా పేరెన్నికగన్న భక్తుడు—అందులో సందేహమేమీలేదు. ఇప్పటికీ ఆయన మూర్తి మన కళ్ల ఎదుట తాండవిస్తూ వుంటుంది. ఎంతో భక్తిభావంతో జీవితాన్ని గడిపినటువంటి వ్యక్తిని కోల్పోవడం, నిజంగా, మనకు తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి కలుగవలయునని, వారి కుటుంబానికి మన సానుభూతిని తెలిపే యీ తీర్మానాన్ని అంగీకరించవలసినదిగా సభవారిని కోరుతున్నాను.

శ్రీ వి. పాలవెల్లి:—అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సంతాప తీర్మానముతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మంత్రిగారు చెప్పినట్లుగా, శ్రీ అప్పారావుగారు రాజకీయంగా అనేక పదవులలో ప్రజా సేవ చేసినటువంటివారు. ఆధ్యాత్మికంగా తమ ఆత్మోన్నత్యము కొరకు కృషి చేసినటువంటి వారు అని చెప్పకతప్పదు.

(Mr. Speaker in the Chair.)

శ్రీ అప్పారావుగారి మరణమునకు ప్రగాఢ సంతాపాన్ని నా తరఫున, మా పార్టీ తరఫున తెలుపుతున్నాను

శ్రీ యస్. వేమయ్య:— అధ్యక్షా! మంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మిత్రుడు అప్పారావుగారు చాలా సహృదయంతో, అందరితో ఎంతో కలిసికట్టుగా వుంటూ వుండేవారు. సభ్యుడిగా అనేక కమిటీలలో, నాతో సహచరుడుగా, నిండు మనస్సుతో కలిసి పనిచేయడానికి ముందుకు వచ్చిన మనిషి వారి అకాల మరణం మన రాష్ట్రానికి కొంత లోటు అని చెప్పక తప్పదు. వారు అకాలంగా మరణించినందుకు నా తరఫున, మా పార్టీ తరఫున వారి కుటుంబానికి, బంధువులకు గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారికి మా జోహార్లు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:— గౌరవ సభ్యులారా, మీ అందరి అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అప్పారావుగారు నాకు స్వయంగా తెలుసు. 1955 నుండి 62 వరకు నేనూ వారూ ఒకే పార్టీలో వుండడం జరిగినది. వారికి తోచినది నిర్మొగమాటంగా చెప్పేవారు. వారి అభిప్రాయాలను మొగమాటం లేకుండా వ్యక్తపరచేవారు రెండవది— వారు తిరుపతి దేవస్థానం కమిటీ చైర్మన్‌గా వున్నప్పుడు స్వయంగా నా మాటపైన మా ప్రాంతములో ఒక దేవాలయానికి సంబంధించి లక్షాయాభై వేల రూపాయలు శాంక్షన్ చేశారు. ఆ విధంగా వారికి కూడా నేను కృతజ్ఞత తెలుపుకోవలసివుంటుంది. నిజంగా వారు పోవడం మన రాష్ట్రానికి పెద్ద లోటు అని నేను భావిస్తున్నాను. ఒక నిముషం సభ్యులందరినీ లేచి నిలబడి మౌనం పాటించవలసినదిగా కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

" This House places on record its deep sense of sorrow at the demise of Sri P. N. Appa Rao, former member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted Nem Con, all the members standing in silence for two minutes.

re : DEMISE OF SRI G. JOSEPH, FORMER M. L. A.

Sri P. V. Narasimha Rao :— I beg to move :

" This House places on record its deep sense of sorrow at the demise of Sri G. Joseph, former member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family "

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. వి నరసింహారావు:— అధ్యక్షా, గరికపూడి జోసెఫ్‌గారు ఇటీవల గుంటూరు జనరలు హాస్పిటలులో మరణించారు వారు వేమూరు నియోజక

వర్గం నుంచి లెజిస్లేటివ్ అసెంబ్లీకి కమ్యూనిస్టుపార్టీ టికెట్ పై ఎన్నుకోబడ్డారు. వారు అసెంబ్లీలో రెండు సంవత్సరాలు మాత్రమే వున్నట్లున్నారు. ఆ తరువాత ఆంధ్ర అసెంబ్లీ డిజాల్వ్ అయింది. వారు మనకు మాజీ సభ్యులు. కనుక వారి అకాల మరణంపట్ల సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపే యీ తీర్మానాన్ని సభవారు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. పాలవెల్లి:— అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రవేశ పెట్టిన యీ సంతాప తీర్మానంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారికి అకాల మరణం సంభవించింది. వారి ఆత్మకు శాంతి ప్రసాదించవలనని పరమేశ్వరునికి ప్రార్థించి ఘటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య:— అధ్యక్షా, మిత్రుడు జోసఫ్ గారు శాసన సభ్యుడుగా వుండడమే కాకుండా, కమ్యూనిస్టు కార్యకర్తగాను, అట్టడుగునవున్న వారి, ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల కార్యకర్తగాను చాలా కాలం నుంచి పనిచేస్తూ వచ్చారు. వారు లేనటువంటి లోటు కొట్టవచ్చినట్లుగా కనుపిస్తోంది. ఆయన హాస్పిటలులో వున్నప్పుడు గత మాసం నేను గుంటూరు వెళ్ళాను. అక్కడ డాక్టరులతోను, మిత్రుడు జోసఫ్ గారితోను మాట్లాడినాను. వారు కొంచెం బలహీనంగా వున్నారు. కాని అప్పుడే చనిపోతాడని నేను అనుకోలేదు. పత్రికలు వగైరా చదువుకుంటున్నాడు, నేను ప్రయాణమై వచ్చేటప్పుడు నన్ను సాగనంపడానికి బెడ్ దిగి హాస్పిటలు గేటువరకూ వచ్చారు. ఇది గత నెల 20 వ తేదీన ఉదయం 11-00 గంటలకు జరిగింది. నేను ఆరోగ్యం ఆయన కోలుకుంటారని ఆశించి గుంటూరు వదలి వెళ్ళాను. కాని ఆ దేరోజు రాత్రి వారికి అకాల మరణం సంభవించడం వల్ల నాకు బాధ కలిగింది. వారికి చిన్న బిడ్డలు వున్నారు. వారి కుటుంబ సభ్యులకు మన శాసన సభ తరఫున మన గాఢ సంతాపాన్ని తెలియచేసే ఈ తీర్మానాన్ని మా పార్టీ తరఫున, ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల తరఫున ఆమోదిస్తూ, వారికి జోహారులర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, గరికపూడి జోసఫ్ గారు చనిపోయారంటే బాధ వస్తోంది. హరిజనులలో, కార్మిక వర్గములో పుట్టి కార్మికవర్గంలో మెదిలి వారి కష్టసుఖాలలో భాగస్వామియై చివరకు తినడానికి తిండిలేని స్థితిలో చనిపోవడం జరిగింది. వారు చనిపోయిననాటి క్రితం రోజున నేను గుంటూరులోనే వున్నాను. కాని వారక్కడ వున్నారన్న సంగతి నాకు తెలియలేదు. 1952 లో మొట్టమొదటి అసెంబ్లీలో మదరాసురాష్ట్ర శాసనసభలో ఆయన సభ్యులు. ఆ తరువాత ఆంధ్రరాష్ట్రం వచ్చారు. వారు వ్యవసాయకూలీ సంఘానికి అధ్యక్షులు. పల్లెలలోను, హరిజనులలోనూ అతనంటే ఆప్యాయత, ప్రేమ వుండేవి. కొల్లూరు బ్రాహ్మలకు అగ్రస్థానం వహించిన గ్రామం. ఆ చుట్టుప్రక్కల పల్లెలలో కూడా అగ్రవర్ణాలు బాగా వుండేవి. అటువంటిచోట ఇతను అందరికీ తలలో నాలికగా వుండేవాడు. యువకుడుగా చనిపోయాడు. వారి కుటుంబానికి సానుభూతి చెబుతూ విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— జోసెఫ్ గారిని గురించి గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారి గౌరవార్థము అందరూ ఒక నిమిషంసేపు నిలబడాలని చెబుతున్నాను.

Mr. Speaker :—The question is :

" This House places on record its deep sense of sorrow at the demise of Sri G. Joseph, former member of the Andhra Pradesh Legislative Assemble, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted Nem Con, all the members standing in silence for two minutes.

re : DEMISE OF SRI M. BAPINEEDU, FORMER MEMBER OF THE MADRAS LEGISLATIVE ASSEMBLY.

Sri P. V. Narasimha Rao :—Sir, I beg to move :

" This House places on record its deep sense of sorrow at the demise of Sri M. Bapineedu, former member of the Madras Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker : – Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు:— అధ్యక్షా, చాలా సమున్నతమైన, ఉత్కృష్టమైన వ్యక్తిత్వం కలిగిన మరొక మిత్రులు. పెద్దలు. బాపినీడుగారు ఆంధ్రదేశం యొక్క పబ్లిక్ లైఫ్‌లో ప్రత్యేకమైన ఒక స్థానం సంపాదించుకున్నవారు. వారు ఇటీవలనే పరమపదించారు. చాల విచారకరమైన విషయం. వారు మదరాసు శాసన సభలో రెండు టరములు కూడా సభ్యులుగా వున్నారు. పార్లమెంటరీ సెక్రటరీగా వున్నారు. చీఫ్‌విప్‌గా కూడా వున్నారు. వారు ఇటువంటి ముఖ్యమైన పదవులను అలంకరించడమేగాక భారత సేవక్ సమాజ్, హరిజన సేవక్ సమాజ్ వంటి ప్రజాహిత సంస్థలలో గొప్పగా పనిచేసి చాలా పాపులర్ వర్కర్‌గా, లీడరుగా పేరెన్నిక గాంచినటువంటివారు. అన్నిటికంటె వారు చేసిన ముఖ్యమైన సేవ ఏమంటే — ఆయన తెలుగు భాషా సమితి ఫౌండరు మెంబర్సులో ఒకరు. తెలుగు భాషా సమితివారు తీసుకువచ్చిన ఆంధ్రవిజ్ఞాన సర్వస్వం అనే పుస్తకాలను గవర్నమెంటువారు కొనవలెనని చెప్పడానికి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారితో పాటు వీరుకూడా ఒకసారి రిప్రజెంటు చేయడం జరిగింది. నేను వెంటనే దానికి అంగీకరించి మన గ్రంథాలయాలలో తెలుగు భాషా సమితి అమూల్యమైన గ్రంథాలను కొనవలసిందని ఆదేశాలు యివ్వడం జరిగింది. 80 సం.ల వయస్సు పైబడ్డవారి ఆరోగ్యం ఇటీవల అంత బాగుండకపోయినా వారు తెలుగు భాషా సమితి పట్ల భక్తి, పట్టుదలలతో ఆ పుస్తకాలను ప్రజోపయోగం కోసం పుస్తక భాండాగారాలలో హైస్కూల్సులోను, కాలేజీలలోను వుండాలని ప్రత్యేక అభిమానంతో స్వయంగా వచ్చి రిప్రజెంటేషను చేశారు. సాహిత్య విషయంలో ఆయనకు అంత పట్టుదల వుండేది.

ఎంతో రుణపడి ఉన్నారు. వారు చేసిన సేవకు మేము ఎట్లా కృతజ్ఞత చెప్పాలో తెలియడంలేదు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను. స్వర్గీయ మాగంటి బాపినీడుగారు పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు పట్టణంకు దగ్గరగా ఉన్న పెదవద్రుగ్రామంలో జన్మించారు. 50 సంవత్సరాల నుంచి కాంగ్రెసులో ఉంటూ ఆయనే కాంగ్రెసు, కాంగ్రెసే ఆయన అనే పేరు సంపాదించుకున్నారు. జాతీయోద్యమంలో పని చేశారు. వారిని అన్నపూర్ణమ్మగారి భర్త అని చిన్నపిల్లలు చెప్పుకునేవారు. అన్నపూర్ణమ్మగారు చనిపోయినప్పుడు గాంధీగారు కంటనీరు పెట్టినారనేది చరిత్రలో తెలిసిన సత్యం. గాంధీగారు ఆంధ్రదేశ పర్యటన చేసినప్పుడు విలువైన వస్తువులను వెండి బంగారు వస్తువులను త్యాగం చేసినారు. గాంధీగారు అన్నపూర్ణమ్మగారిని తమ పెంపుడు కూతురు అన్నారని చరిత్రప్రసిద్ధమైన విషయం. మాగంటి బాపినీడుగారు పశ్చిమగోదావరి జిల్లాకు అనన్యసామాన్య సేవచేశారు. 10 సంవత్సరాలు శాసనసభ్యులుగా మదరాసు రాష్ట్రంలో ఉన్నారు. ఆయను చీఫ్ విప్‌గా ఉన్నారు. పార్లమెంటరీ కార్యదర్శిగా పని చేశారు. ఆ పనిచేసిన కాలములో అనేక ఘనకార్యాలు సాధించారు. దానికి చిహ్నముగా ఏలూరు పట్టణములోని ఆసుపత్రి నిర్మాణము చెప్పబడుతున్నది. అటువంటి ప్రజాసేవకుడు, సంఘసేవకుడు వర్ణాంతర వివాహాలు చేయించిన వ్యక్తి పోయినందుకు నా విచారమును వెలిబుచ్చుతూ వారి ఆత్మకు శాంతిని కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. కూర్మయ్య :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానమును బలపరుస్తున్నాను. నాకు బాపినీడుగారితో 1932 నుంచి పరిచయము వున్నది. 1932లో మహాత్మాగాంధీగారు హరిజనోద్ధరణకు ఆల్ ఇండియా హరిజన సేవా సంఘము స్థాపించారు. ఆంధ్రలో బెజవాడలో నాగేశ్వరరావు పంతులుగారి అధ్యక్షత క్రింద, బాపినీడుగారు కార్యదర్శిగాను ఆంధ్ర హరిజన సేవా సంఘమును స్థాపించారు. అప్పటినుంచి అస్పృశ్యత నివారణకు, హరిజన విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ వచ్చారు. 1932 లో మహాత్మాగాంధీగారి నాయకత్వము క్రింద ఆంధ్రలో 36 ఫ్రీ బోర్డింగ్ హౌసెస్ స్థాపించబడినవి. 1937, 1946 ఎన్నికలలో ఆయన మద్రాసు అసెంబ్లీకి మెంబరుగా వున్నారు. తిరువాన్నూరులో దేవాలయ ప్రవేశము మహాత్మాజీగారు హరిజనులకు కలుగచేశారు. ఇక్కడి హరిజన సేవా సంఘము తరపున ముఖ్యులు అందరిని తిరువాన్నూరు తీసుకొనివెళ్ళి దేవాలయ ప్రవేశం చేయించి తీసుకొని వచ్చారు. ఇక్కడ మద్రాసులో రాజగోపాలాచారిగారు ముఖ్యమంత్రి. ఈ విషయాన్ని ఆయనతో చెప్పారు. పెర్మిజివ్ ఆక్టు మాత్రమే వున్నది. తమిళనాడు బ్రాంచికి వైద్యనాథ అయ్యంగారు కార్యదర్శిగా వుండేవారు. వారు మధురలో దేవాలయ ప్రవేశము చేయించారు. ఆ చట్టప్రకారముగా దేవాలయాలలోకి

వెడితే 5 నెలలో, 6 సంవత్సరాలో శిక్ష వుండేది. అప్పుడు రాజగోపాలాచారి గారు, వైద్యనాధ అయ్యంగారు, బాపినీడుగారు ఆలోచించి ఆక్టు ఆఫ్ ఇన్‌డెమినిటీ పాస్ చేసి, దేవాలయాలలోకి వెళ్ళినప్పటికి ఏవిధమైన నేరములేదని ఆక్టును పాస్ చేయడము జరిగింది. ఆయనభార్య అన్నపూర్ణగారు ఆమె నగలన్నీ గాంధీగారికి ఇచ్చి, విదేశీ వస్త్రాలను తగులబెట్టుటచే ఆమె గాంధీజీ ఎడాప్టెడ్ కూతురు అయినారు. 1930 లోనే అన్నపూర్ణమ్మగారు చాటప్రోలుకు చెందిన ఒక హరిజన పిల్లను ఎడాప్ట్ చేసుకొన్నారు. ఆంధ్రలో కమ్మవారికి అంటులేదు. అయినప్పటికీ, చాటప్రోలు అడ్వాన్సు విలేజి అయినప్పటికీ, హరిజనపిల్లను ఎడాప్ట్ చేసుకొన్నారనే భావముతో పసుపుకుంకుమ ఇవ్వడానికి వచ్చినప్పుడు గుమ్మము మీద పెట్టి వెళ్ళిపోతూ వుండేవారు. గాంధీ స్మారక నిధి కమిటీలో వుండి పని చేశారు. హరిజన వాడలలోకి వెళ్ళి వీధులు తుడిపించడము, హరిజనపిల్లలకు తలలు అంటిపోయడము వంటి పనులు చేయించారు. వారి ఆత్మకు శాంతిని భగవంతుడు ప్రసాదించాలని కోరుతున్నాను.

శ్రీ పి.సి. కేశవరావు:—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును బలపరుస్తున్నాను. బాపినీడుగారు 35 సంవత్సరాలుగా నాకు తెలుసు. వారు మేము చదువుకొన్న హాస్టల్సును చూసి హరిజన విద్యార్థులకు అనేక విధాలుగా అభివృద్ధిచేయడానికి ప్రయత్నము చేశారు. హరిజనులు వేరే మతములోకి పోయే సమయములో గాంధీగారు మన రాష్ట్రానికి వచ్చి హరిజన వసతిగృహాలను స్థాపించి హరిజనులకు విద్యాదానము చేశారు. ఆ సమయములో బాపినీడుగారు మన రాష్ట్రములో ముందుకు వచ్చి ఈ మతాంతరీకరణ జరగ కుండా హరిజనులను రక్షించాలనే ఉద్దేశ్యముతో రాష్ట్రమంతా తిరిగి హరిజన వసతి గృహాలను స్థాపించి హరిజన విద్యార్థులను ప్రోగుచేసి వారికి విద్యాభ్యాసం చేయించారు. వారు హరిజన బాంధవుడు అని చెప్పడలో ఏమీ సందేహము లేదు. హరిజన ఉద్యమము అంటే చాల అభిమానముతో, చాల గౌరవముతో పని చేస్తూ వచ్చారు. హరిజన సేవా సంఘ కార్యదర్శిగా పనిచేసినవారితో ముఖ్యులు. కాంగ్రెసులో ఆరితేరిన వ్యక్తి. వారికంటె వారి సతీమణి ఎక్కువ సేవచేశారు. వారు హరిజన లోకాన్ని దుఃఖసాగరములో ముంచి పోయారని అన్పిస్తున్నది. హరిజనులకోసము పనిచేసిన వ్యక్తి. మహాత్మా గాంధిగారి తరువాత ఒక్క బాపినీడుగారే అని చెప్పడములో అతిశయోక్తి లేదనుకొంటాను. వారు చనిపోయినందుకు నా విచారమును తెల్పుతూ వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెల్పుతున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు:—అధ్యక్షా, ఆపాదమస్తకం దవళవస్త్రాలతో నెత్తిన గాంధిటోపి, ఉన్నతంగా కన్పించే వ్యక్తి బాపినీడుగారు, వారు భావాలు చాల ఉన్నతమైనవి. వారి వివాహము మతాంతర వివాహము. సంఘములో చైతన్యము తేవడానికి చాల కృషి చేశారు. విజ్ఞానరంగములో

తెలుగుభాషా సమితి ప్రకటించిన ఆంధ్ర విజ్ఞాన సర్వస్వానికి పూర్వము ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము ఒకటి వారి పేరుతో ప్రకటించడము జరిగింది. శ్రీ గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లు ఈ గ్రంథము నేటి తెలుగు విజ్ఞాన సమితి ప్రకటించిన విజ్ఞాన సర్వస్వానికి ప్రాతిపదిక గ్రంథము అనాలి. ఈ గ్రంథము ద్వారా అనేక మంది యువకులకు ప్రాథమిక విజ్ఞానము లభ్యమైనది అనడములో సందేహము లేదు. యువజన ఉద్యమము కాని, రైతు ఉద్యమము కాని, సాంఘిక ఉద్యమముకాని వీటి అన్నింటిపేరుతో ఆర్టికల్సు దానిలో స్పష్టముగా వివరించ బడింది. దానిప్రకారము అనేకమంది విజ్ఞానవంతులు కావడానికి అవకాశము ఏర్పడినది, విజ్ఞానవేత్త. యూత్ క్లబ్బులను పెట్టాలని, మహిళా సంస్థలను పెట్టాలని, విజ్ఞాభివృద్ధిని చేయండని, కనబడినచోట బుజానతట్టి, యువకులకు ప్రోత్సాహము ఇస్తూ వుండేవారు. గాంధీ సెంటనరీ సెమినారు ఈ మధ్య ఇక్కడ జరిగినప్పుడు వారు ఇక్కడకు రావడము తటస్థించినది. ఆయనకు ఓపికలేకపోయినా వచ్చి, అక్కడకు వచ్చినవారందరిని విజ్ఞాన సర్వస్వమును కొనవలసినదిగాను, వారి గ్రంథాలను హెచ్చుగా ప్రచారము చేయవలసినదిగాను చెప్పడము జరిగింది. వారు పోవడము చాల విచారకరము. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, నాకు మాగంటి బాపినీడుగారితో పరిచయం 1952 లో జరిగింది. ఆ రోజులలో వారు కమ్యూనిటీ ప్రాజక్టు ఆఫీసరుగా సామర్లకోటలో ఉండేవారు. ఆయన పూర్వకాలం కాంగ్రెసువారు. ఆ రోజులలో కాంగ్రెసువారికి జైలు బాధలు తప్ప పదవులు లేవు. ఆ కాలపువారి అమాయకత్వం, నిష్కాపట్యం వారికుండేవి. అటువంటి ఉత్తముడు ప్రాజక్టు ఆఫీసరుగా ఉండడం నాకు గర్వకారణంగా ఉండేది. ఆయన చాల దీక్షతో పని చేసేవారు. ఆయనను కోల్పోవడం చాలా బాధగలిగిస్తోంది. ఆయనకు కాలుకు దెబ్బతగిలి మరణించడం నాకు చాల విచారము కలిగిస్తూంది. ప్రభుత్వంవారు తెచ్చిన సంతాప తీర్మానంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

మిస్టర్, స్పీకర్ :—బాపినీడుగారితో నాకు 30 సంవత్సరములనుంచి పరిచయం. అప్పటినుంచి చాలా అన్యోన్యంగా ఉండేవారము. వారి మరణం తెలుసుకుని చాల విచారించినాను. వారి తోటిమణి దేశభక్తులు, జాతీయ పోరాటంలో ఎంతో కృషిచేసిన సంగతి అందరకూ తెలును. వారు సంఘంలో కూడ కొన్ని మార్పులు తెచ్చినారు. బహుశః వారు కమ్మవారి కుటుంబానికి చెందిన వారనుకుంటాను. మా కుమార్తెకు వివాహం కాలేదు. మీరెడ్లలో ఎవరయినా ఉన్నారా అని నన్ను అడిగినారు. సంఘంలో ఆ విధంగా సాంఘిక మార్పులు తేవడానికి కృషిచేశారు. వారి మరణం దేశానికి చాల నష్టం. ఒక నిముషం సేపు మౌనంగా నిలవడమని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

" This House places on record its deep sense of sorrow at the demise of Sri M. Bapineedu, former member of the Madras Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted Nem con, all the members standing.

re : VICTIMS OF AGITATION IN THE STATE.

Sri J. V. Narsinga Rao :—Sir, I beg to move :

" This House expresses its sorrow and sympathy for all those who lost their lives and properties during the agitation in the State during the last seven monnhs."

Mr. Speaker : Motion moved I think it will be passed unanimously.

(pause)

Mrr Speaker :—The question is :

" This House expresses its sorrow and sympathy for all those who lost their lives and properties during the agitation in the State during the last seven months."

The motion was adopted Nem con. all members standing in silence for two minutes.

Mr. Speaker :— The House is adjourned till 8-30 a. m. on Monday the 18th August 1969, as a mark of respect to the leaders and other persons in respect of whom condolence motions have been passed.

The House adjourned till Half-past Eight of the Clock on Monday, the 18th August, 1969.